మాయింట్ గత వారంలో మొత్తం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 346 పేజీలు: 12 వెల: 6.50

తన 'శాంతి'ని ట్రంప్‌కు ఇచ్చిన మచాడో

జస్టిస్ వర్మకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

5లో




# యువతకు నైపుణ్య శిక్షణ



## వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా పరిశోధనలు

## ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ రీసెర్చ్‌కి సిఎం పచ్చజెండా

## ఎపి ఫస్ట్ పేరుతో తిరుపతిలో అతిపెద్ద పరిశోధనా కేంద్రం

### అమరావతిలో ఏరో స్పేస్ డిఫెన్స్ సలహాదారుల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 16, ప్రభాతవార్తప్రతినిధి:**యువతరం భవిష్య త్తు ను తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆ దిశగా వారికి అన్ని విధాలా సహకరించేలా రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు...ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏరో స్పేస్ డిఫెన్స్, ఐటీడిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సలహాదారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపా దనలను ముఖ్యమంత్రి అంగీకరించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నో వేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీపేరుతో తిరుపతిలో రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. ఎయిరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐసైబర్ సెక్యూర్టీ, సెమీ కండక్టర్ల డివైసెస్‌సెన్సార్లు, క్వాంటం టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోంది. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోంది. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయబోతున్నాం. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు, వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉంది. ఇలా వచ్చే కంపెనీలకు పరిశ్రమలకు నైపుణ్యమున్న యవతను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా...స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఓ అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరం. తిరుపతిలో ఏర్పాటు చేయబోతున్న ఏపీఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలి. తిరుపతిలోని ఐఐటీఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీఫస్ట్ ఏర్పాటు కాబోతోంది. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలి. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు >>2



# 'ప్రభల' హోరు

## జగ్గన్నతోటలో కొలువుదీరిన ఏకాదశ రుద్రులు

### రాష్ట్ర పండుగగా గుర్తింపు రావడంతో అధికార లాంఛనాలు, పోటెత్తిన భక్తులు

## కోనసీమ వ్యాప్తంగా 170 గ్రామాల్లో ప్రభల మహోత్సవం

**అమలాపురం/అంబాజీపేట,జనవరి 16,ప్రభాతవార్త:** పచ్చటి తివాసి పరిచినట్లు వరిచేలు, ఒంపులు తిరిగి గలగలా పారే కౌశికనదీ పాయతో పాటు పిల్ల కాలువలు, వేపుగా పెరిగిన కొబ్బరి చెట్లు నడుమ ఎటు చూసినా జన సందోహం. ఏ రహదారి చూసిన తీర్థం వైపే పయనం. ఏకాదశ రుద్రులు ఒకే చోట కొలువైన ప్రదేశాన్ని భక్తి పూర్వకంగా తిలకించేందుకు ఆరాటం. గల గల పారే కౌశిక నదీ పాయలో పీకల్లోతు నీటిలో తేలియాడుతూ గంగలకుర్రు అగ్రహారం రుద్ర ప్రభలను మోసుకొస్తున్న దృశ్యాలను చూడాలనే ఆత్రుత. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో జరిగే ప్రభల మహోత్సవం, తీర్థమును వీక్షించడం అదృష్టంగా భావిస్తారు. భగవద్గానుగ్రహం లేకపోతే ఒకే చోట కొలువై ఉండే ఏకాదశరుద్రులను >>2

# పోర్టుల అభివృద్ధికి కీలక చర్యలు

**మారిటైం రంగంలో రూ.15,601కోట్ల పెట్టుబడులు**

**ప్రభుత్వంతో ప్రముఖ సంస్థల ఒప్పందం**

**విజయవాడ,జనవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్ర తీరప్రాంత పోర్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీ ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.రాష్ట్రంలో షిప్ బిల్డింగ్, మరమ్మతుల కేంద్రాల ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పోర్టుల్లో అమలులో ఉన్న విధానాలను రాష్ట్ర అధికారులు పరిశీలించారు. అక్కడి అత్యుత్తమ విధానాలను ఇక్కడ అమలు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకోనుండటం విశేషం. ప్రధానంగా నౌకల మరమ్మతు సదుపాయాలు, విడిభాగాల తయారీ, సరఫరాదారులు, వాటిని పరీక్షించే సదుపాయాలు ఒకేచోట ఉండే విధంగా క్లస్టర్లను అభివృద్ధి చేస్తారు. నౌకా నిర్మాణంలో వచ్చే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పోర్టుల ఆటోమేషన్‌పై శిక్షణ, అంతర్జాతీయ ప్రమాణాల మేరకు మరమ్మ తులు తదితర అంశాలకు ఇందులో ప్రాధాన్యతను ఇవ్వనున్నారు. పోర్టుల అభివృద్ధి క్రమంలో రూ.15,601 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు దిగ్గజ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పం దాన్ని కుదుర్చుకున్నాయి. ఇందుకుగాను గోవా షిప్‌యార్డు లిమిటెడ్ మచిలీపట్నం పోర్టు పరిధిలో నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.రాష్ట్రానికి ఉన్న 1,054 కిలోమీటర్ల తీర ప్రాంతం ఆధా రంగా మారిటైం రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలన్నది ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఈ రంగంలోని వివిధ సంస్థలతో ప్రభుత్వం ఇప్పటికే సంప్రదింపులను జరుపుతోంది. అంతేకాకుండా ఎంఓయూలను సైతం కుదుర్చుకుంటోంది.

**మచిలీపట్నం పోర్టు పరిధిలో నౌక:** గోవా షిప్ యార్డు లిమిటెడ్ దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడితో మచిలీపట్నం పోర్టు పరిధిలో నౌక నిర్మాణం, మరమ్మతుల సదుపాయాలను కల్పించేందుకు ముందుకువచ్చి ప్రతిపాదనలను సమర్పించింది. అయితే సంస్థ అభ్యర్థన మేరకు ఇక్కడ 200 ఎకరాలను కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఆ సంస్థకు నామినేషన్ పద్ధతిలో ప్రాజెక్టును కేటాయించాలా? ఆర్ఎఫ్‌పీ ద్వారా అనుమతించాలా అన్న విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. యునైటెడ్ పెట్రో గ్రూప్ రూ.7,600 కోట్లతో షిప్ బిల్డింగ్, మరమ్మతుల కేంద్రాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేసేందుకు గాను ఆర్ఎఫ్‌పీ దాఖలు చేసింది. ప్రాజెక్టు అమలుకు మొత్తం 1,185 ఎకరాలను కేటాయించాలని కోరింది. అయితే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**మూలపేటలో నావల్ షిప్ బిల్డింగ్:** సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీకాకుళంలోని మూలపేట పోర్టులో రెండు దశల్లో నావల్ షిప్ బిల్డింగ్, మరమ్మతుల కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదించింది. దీనికి గాను రూ.501 కోట్ల పెట్టుబడులను పెట్టనుంది. మొదటి దశ ప్రాజెక్టుకు 50 ఎకరాలను, రెండో దశకు గాను 150 ఎక రాలను కేటాయించేందుకు ప్రభుత్వం అను మతించింది. మత్స్యశాఖ భూ ములను ఏపీ మారిటైం బోర్డుకు బదిలీ చేయాలని ఆదేశించింది.

**దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ పరిశ్రమ:** హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ దుగరాజ పట్నం/మూలపేటలో షిప్‌బిల్డింగ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రతిపాదించింది. ఇందుకు >>2



## ముంబై కార్పొరేషన్‌లో బిజెపి కూటమి హవా

### అధిక స్థానాలు 'మహాయుతి'కే

**ముంబయి, జనవరి 16:**మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోయింది. ముఖ్యంగా ఆసియాలోనే అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై గత 25 ఏళ్లుగా ఉన్న ఠాక్రేల పట్టును బిజెపిషిండే సేన కూటమి బద్దలు కొట్టింది. బీఎంసీ పరిధిలో మొత్తం 227 స్థానాలు ఉండగా మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి 114 స్థానాలు అవసరం కాగా మహాయుతి కూటమి స్పష్టమైన >>2

## మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో మంత్రి లోకేష్ సందడి

2లో



## విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు

# అందుబాటులోకి

### కాజా నుంచి పెదఅవుటుపల్లి వరకు నిర్మించిన రహదారిపై వాహనాలకు అనుమతి

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ వెస్ట్ బైపాస్‌ను అధికారులు ప్రజలకు సంక్రాంతి కానుకగా అందుబాటులోకి తీసుకొచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజా నుంచి కృష్ణా జిల్లా పెదఅవుటుపల్లి వరకు నిర్మించిన రహదారిని అధికారులు ఒకవైపు అందుబాటులోకి తెచ్చి వాహనాలను అనుమతించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దీన్ని ప్రారంభించారు. తొలుత ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల వాహనాలు, ఆ తర్వాత ఇతర వాహనాలను పంపించారు. మార్చిలోపు మరో వైపు రహదారిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు. చెన్నై, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కాజా టోల్‌గేట్ దాటిన తర్వాత >>2





తల్లిదండ్రుల సమాధి వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తదితరులు



గ్రామదేవతకు పూజలు నిర్వహిస్తున్న సిఎం సతీమణి భువనేశ్వరి తదితరులు

# 'సంక్రాంతికి సొంతూరు'తో ఆత్మ విశ్వాసం సమృద్ధి

### సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ మన బాధ్యత

### సిఎం చంద్రబాబు నాయుడు

**చంద్రగిరి (నారావారిపల్లె), జనవరి 16 ప్రభాతవార్త:** సంక్రాంతికి సొంతూరు రావడం ద్వారా మనలోని ఆత్మ విశ్వాసం సమృద్ధి సాధించగలదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, శేషాపురం పంచాయతీ, నారావారిపల్లెలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో పాటు బంధువులతో కలసి నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగలకు సొంతూరు రావడమనే వారసత్వ సంప్రదాయాన్ని విస్మరించవద్దని అన్నారు. 16 ఏళ్ళ క్రితం సంక్రాంతికి సొంతూరుకు రావడమనే సంప్రదాయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతించిన మన పెద్దలకు, పూర్వీకులకు సంక్రాంతి రోజున తర్పణలు విడిచిపెట్టడం అతిప్రాచీన సంప్రదాయమన్నారు. అదేవిధంగా మన ఇలవేల్పులకు ప్రత్యేక పూజలు జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నట్లు తెలిపారు. కనుమ పండుగ అంటే మనిషి ప్రకృతితో మమేకం కావడమని అన్నారు. ఇందులో భాగంగా ఆ రోజున కాటమరాజుకు పూజలు చేస్తామన్నారు. పశువుల పండుగ అంటే ఈ ప్రాంతంలో జల్లికట్టు, కోడిపందేలు జరుపుకునే వారమని గుర్తు చేసుకున్నారు. సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంతాల రోడ్లను పూర్తి స్థాయి అభివృద్ధి చేయడంతో పాటు రంగంపేటను జాతీయ రహదారులకు అనుసంధానించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల తన పర్యటనలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి సంక్రాంతి పండుగలు జరుపుకోవడం గొప్ప అనుబూతిని మిగిల్చిందన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులందరితో ఫోటోలు దిగారు.

**గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు**

సంక్రాంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం చంద్రబాబు, భువనేశ్వరీ, లోకేష్, బ్రాహ్మిణీ, దేవాన్ ్ష, నారా రోహిత్ దంపతులు, ఇందిరమ్మ, కుటుంబ సభ్యులతో కలసి గ్రామదేవతలు దొడ్డి గంగమ్మ, నాగాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తల్లి దండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూర నాయుడు, రామ్మూర్తి నాయుడు సమాధులను వివిధ సుగంధభరిత పుష్పాలతో విశేష అలంకరణలు గావించి, కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించారు. ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# 'ప్రభల' హోరు

>> దర్శించుకోవడం అసాధ్యమని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పురాతన చరిత్రతో పాటు ఇటీవల జాతీయస్థాయి గుర్తింపు రావడం, రాష్ట్ర ప్రభుత్వం 'రాష్ట్ర పండుగ్గ'గా గుర్తించడంతో జగ్గన్నతోట ఏకాదశరుద్రులు ప్రభల మహోత్సవం,తీర్థంను ప్రత్యక్షంగా తిలకించేందుకు సుమారు 5 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. సంక్రాంతి పర్వదినాలను పురష్కరించుకుని కనుమనాడు నిర్వహించిన జగ్గన్నతోట,సాకుర్రు గున్నేపల్లి సెంటర్, చిరతపూడి డాము సెంటర్లో శుక్రవారం జరిగిన ప్రభల తీర్థాలు అత్యంత వైభవంగా జరిగాయి. అంబాజీపేట మండలంలోని మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో నిర్వహించిన ప్రభల తీర్థ మహోత్సవం అత్యంతప్రాధాన్యతను సంతరించుకుంది. న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో మూడేళ్ల క్రితం ప్రదర్శించిన ఏపీ రాష్ట్ర సకటాలలో ఏకాదశ రుద్రుల ప్రభను ప్రదర్శించడంతో జాతీయ గుర్తింపు లభించింది. ప్రపంచంలో నలుమూలలలో ఉన్న స్థానిక తెలుగువారు సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని కనుమనాడు ఒకే చోట కొలువయ్యే ఏకాదశ రుద్రులను ప్రత్యక్షంగా దర్శించుకునేందుకు తరలివచ్చారు. కోనసీమ వ్యాప్తంగా 170 గ్రామాల్లో వందలాది రుద్ర ప్రభలు కొలువు తీరగా తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఏకాదశ రుద్రులను దర్శించుకున్న వారిలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, రాష్ట్ర సృజనాత్మక,సాంస్కృతిక విభాగం కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి, రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారుడు పెన్నమరెడ్డి నాగబాబు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు శిరిగినీడి వెంకటేశ్వరరావు,మట్టపర్తి బాలభారతి,బొంతు పెదబాబు, ఎంపీటీసీ నూకపేయి సత్యనారాయణ,నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, దంతులూరి శీనురాజు, గూడాల ఫణి,అరిగెల సూరిబాబు,దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ కొర్లపాటి గోపి,జల్లి బాలరాజు, సుంకర గణపతిరావు, అక్కిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**జగ్గన్నతోటలో కొలువుదీరిన ఏకాదశరుద్రులు వీరే:** మొసలపల్లి మధుమాసంత భోగేశ్వర స్వామి, ఇరుసుమండఆనంద రామేశ్వరస్వామి, ముక్కామలరాఘవేశ్వరస్వామి,వక్కలంకకాశీ విశ్వేశ్వర స్వామి, వ్యాఘ్రేశ్వరంవ్యాఘ్రేశ్వర స్వామి,పుల్లేటికుర్రుఅభినవ వ్యాఘ్రేశ్వరస్వామి, కె. పెదపూడిమేనకేశ్వరస్వామి, గంగలకుర్రుచెన్న మల్లేశ్వరస్వామి,గంగలకుర్రు అగ్రహారంవీరేశ్వరస్వామి, పాలగుమ్మిచెన్నమల్లేశ్వరస్వామి, నేదునూరుచెన్నమల్లేశ్వర స్వామి వార్లు కొలువుదీరారు.

**జిల్లాలోని అత్యంత ఎత్తు, బరువైన ప్రభలు :** ప్రభల తీర్థ మహోత్సవాల్లో ముఖ్యంగా తొండవరం శ్రీ ఉమాతొండేశ్వర స్వామి (56 అడుగులు ఎత్తు),వాకలగరువు శ్రీ ఉమా పార్వతీ సోమేశ్వర స్వామి (54 అడుగులు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే అత్యంత ఎత్తైన,బరువైన ప్రభలుగా గుర్తింపబడ్డాయి.

# అందుబాటులోకి

>> వెస్ట్ బైపాస్‌లోకి వచ్చి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు వెళ్లి, అక్కడ ఏలూరువైపు హైవేలోకి చేరుకొని వెళ్లిపోవచ్చు. ఇప్పటికే గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. నేటి నుంచి కాజా వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఏలూరువైపు వెళ్లొచ్చు. అలాగే గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్‌లో గొల్లపూడి వద్ద విజయవాడ హైదరాబాద్ హైవేలోకి చేరుకొని హైదరాబాద్ వైపు వెళ్లిపోవచ్చు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల్లో ఏలూరు, హైదరాబాద్ వెళ్లే వాహనాలేవీ విజయవాడ నగరంలోకి రావాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ వెస్ట్ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. మధ్యలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఆ వాహనాలు ప్రస్తుతం అనుమతి ఉన్నట్లే గొల్లపూడి వైపు నుంచి వచ్చేటప్పుడు కృష్ణా నదిపై వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత మంగళగిరిమండడం రోడ్డులోకి చేరుకొని సచివాలయం, హైకోర్టు వైపు వెళ్లచ్చని పేర్కొన్నారు. పూర్తిస్థాయి రహదారి అందుబాటులోకి వచ్చిన తర్వాతే వెంకటపాలెం వద్ద టోల్‌ఫీజు వసూలు చేస్తామని అధికారులు వెల్లడించారు.

## పోర్టుల అభివృద్ధికి కీలక చర్యలు

>> రూ.3,000 కోట్ల పెట్టుబడులను పెట్టనున్నట్లు పేర్కొంది. దీనికోసం ఫీజిబిలిటీ స్టడీని ఇప్పటికే చేపట్టింది. ఇక్కడ ప్రధానంగా జెఎం బాక్సీ రూ.3,000 కోట్లతో నౌకా నిర్మాణం, మారిటైం ఇండస్ట్రియల్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించింది. దుగరాజపట్నంలో పోర్టు, షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌లో ఒక యాంకర్ షిప్ యార్డు (ఏడాదికి 0.5 మిలియన్ టన్నుల స్థూల రవాణా) ప్రారంభించినప్పటి నుంచి పదేళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలి. రైట్స్ సంస్థ టెక్నో ఎకనమిక్ ఫీజుబిలిటీ రిపోర్టు ఆధారంగా పోర్టు ఏర్పాటుకు నిర్ణయించింది. ఏపీ మారిటైం బోర్డు, విశాఖ పోర్టు ట్రస్టు సమన్వయంతో ప్రాజెక్టు అమలవుతుంది. ఈ ప్రాజెక్టు దేశ షిప్‌బిల్డింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో దోహదపడుతుంది. మారిటైం ఇండియా విజన్ 2030, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు కానుండటం గమనార్హం. దుగరాజపట్నంలో రెండు దశల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు మొత్తం 500 ఎకరాలను కేటాయించాలని ఆ సంస్థ ప్రభుత్వాన్ని కోరింది. ప్రాజెక్టు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేసేందుకు సంస్థ ప్రతినిధుల బృందం ఈ నెలలో పరిశీలించేందుకు రానుంది.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో మంత్రి లోకేష్ సందడి

**విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త:** బోగి ఎస్టేట్స్ లో క్రికెట్ మ్యాచ్ ను వీక్షి ంచిన మంత్రి :మంగళగిరి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్4 క్రికెట్ పోటీల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందడి చేశారు. అనంతరం ఎంపీఎల్4లో భాగంగా 27వ రోజు, మూడో రౌండ్ ఆఖరి మ్యాచ్ లో వల్ల భనేని వెంకట్రావ్ యూత్, విక్కీ 11 జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ టాస్ వేశారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను మంత్రి ఉత్సాహపరిచారు. వల్లభనేని వెంకట్రావ్ యూత్ జట్టు టాస్ నెగ్గి బ్యాటింగ్ ను ఎం చుకుంది. అనంతరం ఇరు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ను మంత్రి లోకేష్ వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎం ఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిపోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదుర్రులో అల్లుడికి 1574 రకాల వంటకాలతో విందు

**మామిడికుదురు,జనవరి16, ప్రభాతవార్త:**కొత్త అల్లుడికి 1574 రకాలవంటలతో పసందైన విందును ఏర్పాటు చేసి ఔరా అనిపించారు. డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఆదుర్రు గ్రామానికి చెందిన విజ్జపు వెంకటరత్నం, సుశీల దంపతులు తమ అల్లుడు ముంగండ గ్రామానికి చెందిన బొడ్డు సాయిశరత్,కీర్తిశ్రీ దంపతుల కోసం పసందైన విందు ఏర్పాటు చేశారు. వివాహం జరిగి 12 నెలలు కావడంతో 12 రకాల కానుకలు అల్లుడికి ఇచ్చారు.

## నీటి వివాదాలపై 30న తొలి సమావేశం

**విజయవాడ.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నీటి వివాదాలపై సెంట్రల్ వాటర్ కమిషన్ ఛైర్మన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉమ్మడి కమిటీ ఈనెల 30వ తేదీన సమావేశం కానుంది. దీనికి సంబంధించి ఎజెండా నోటీసులను ఆయా రాష్ట్రాల కమిటీ సభ్యులకు సిడబ్ల్యుసి చీఫ్ ఇంజనీర్ రాకేష్‌కుమార్ పంపించారు. అలాగే కృష్ణానదీ యాజమాన్యబోర్డు గోదావరినదీ యాజమాన్య బోర్డులు కీలక అంశాలను కమిటీ ముందుప్రతిపాదించాలని సూచించారు. న్యూఢిల్లీలోని సేవాభవన్లో ఉన్న సిడబ్ల్యుసి కార్యాలయంలో 30వ తేదీ సాయంత్రం మూడుగంటలకు జరిగే ఈ సమావేశానికి సభ్యులందరూ ఖచ్చితంగా హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణ

>> చెప్పారు.

**వర్సిటీలు, కంపెనీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హాబ్‌తో అనుసంధానం:** రాష్ట్రప్రభుత్వ ఆలోచన నిరంతరం ఏపీని అభివృద్ధి చేయ డంతోపాటు యువతకు చక్కటి ఉపాధి కల్పించడంపైనే ఉంటుంది. సంక్షేమానికిఅభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏ స్థాయిలో ఆలోచన చేస్తుందో యువతకు మెరుగైన అవకాశాలు అందించే విషయం లోనూ అదే స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంట్లో భాగం గానే ఏపీ ఫస్ట్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. యూనివర్శిటీలు, వివిధ రంగాల్లో ప్రముఖ స్థానంలో ఉన్న కంపెనీలతో ఏపీ ఫస్ట్ సమన్వయం చేసుకోవాలి. ఇప్పటికే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్శిటీల్లో విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు. వాటిని అందిపుచ్చుకోవాలి. దీంతో యువతలో వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచేందుకు పరిశ్రమలు, కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలి. దీంతో పాటు అందుబాటులోకి వస్తోన్న టెక్నాలజీలు ఏంటీ? ఏయే రంగాల్లో అభివృద్ధి జరుగుతోందనే విషయాలను గుర్తించి వాటిని కరిక్యులమ్‌లో చేర్చేలా విద్యా సంస్థలతో సంప్రదింపులు జరపాలి. ఈ మేరకు ఆయా విద్యా సంస్థలకు కరిక్యులమ్ ప్రిపేర్ చేసేలా ఏపీ ఫస్ట్ పని చేయాల్సిన అవసరం ఉంటుంది. ఐటీని ప్రమోట్ చేయడం వల్ల ఇప్పుడు తెలుగువాళ్లు ఐటీలో మేటిగా ఉన్నారు. అలాగే ఫార్మా రంగంలో భవిష్యత్ ఉంటుందని గుర్తించడం వల్లే తెలుగు రాష్ట్రాలు ఫార్మాలో అగ్రభాగాన ఉన్నాయి. ఇదే తరహాలో భవిష్యత్ రంగాలను నేటి యువత అందిపుచ్చుకోవాలి. దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. యువత భవిత కోసం స్టార్టప్ కంపెనీలకు మరింత చేయూతనివ్వడం కోసం ఏపీ ఫస్ట్ వ్యవస్థ కృషి చేయాలి. వచ్చేమూడేళ్లల్లో కీలక పురోగతి కనబరిచేలా ఏపీ ఫస్ట్ పనిచేయాలి అని ముఖ్యమంత్రి సూచించారు.

**డ్రోన్లతో సేవలందించవచ్చని నిరూపిద్దాం:** డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భాల్లో డ్రోన్లను వినియోగించి బాధితులకు సేవలు అందించాం. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో డ్రోన్లను వినియోగించుకుని ప్రజలకు సేవలు అందించేలా చూడాలి. వ్యవసాయం, మెడికల్ ఎమర్జెన్సీ వంటి వాటిల్లో డ్రోన్ల వినియోగం పెరగాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ ఫ్యూచర్ టెక్నాలజీలు.. కానీ వీటికి మనం ఇప్పటి నుంచే సంసిద్ధత కావాల్సి ఉంది. వివిధ దేశాల్లో డ్రోన్ల ద్వారా ఎలాంటి సేవలు అందుతున్నాయోననే అంశాన్ని పరిశీలించాలి, అధ్యయనం చేయాలి. టెక్నాలజీ విషయంలో ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉండాలి. టెక్నాలజీని అందరూ అందిపుచ్చుకున్నాక మనం అప్పుడు మేల్కొనే కంటే ముందుగానే టెక్నాలజీని అందిపుచ్చుకునేలా మన వ్యవస్థలను సిద్ధం చేయాలి. డ్రోన్ కార్పొరేషన్ నిపుణులతో కూడిన సలహా బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఇంటర్నేషనల్ డ్రోన్ డే నాటికి డ్రోన్ల ద్వారా సేవలు ఏ విధంగా అందించవచ్చోననే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలకు కళ్లకు కట్టేలా చూపాలి. డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్ వంటి అంశాల్లో లోతుగా అధ్యయనం చేయండి.

కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థ తరహాలో డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చే మోననేది పరిశీలించండి అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏరో స్పేస్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, ఐటీడిజిటల్ ట్రాన్స ఫర్మేషన్ సలహాదారు అమిత్ దుగర్, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ, ప్రొఫెసర్ సెంథిల్ కుమార్, డీఎంటీఐ డైరెక్టర్ కల్నల్ పీఎస్ రెడ్డి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.13 వేల కోట్లతో గ్రీన్ అమోనియా ప్లాంట్

### నేడు కాకినాడలో శంకుస్థాపన చేయనున్న సిఎం,డిసిఎం

### 495 ఎకరాల్లో ఏర్పాటు, 2,600 మందికి ఉద్యోగాలు

**విజయవాడ జనవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్లీన్ ఎనర్జీ రంగంలో సరికొత్త చరిత్రను సృష్టించబోతోంది. గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత గ్రీన్ అమోనియా పరిశ్రమ ఏర్పాటుతో దేశంలోనే అతిపెద్ద పర్యావరణహిత పరిశ్రమలలో ఒకటిగా నిలిచి చారిత్రాత్మక అడుగు వేయనుంది. గత ఏడాది గ్రీన్‌కో గ్రూప్‌కు చెందిన ఏఎమ్ గ్రీన్ సంస్థకు ఏడాదికి 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఏడాదిలోనే ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం గమనార్హం. ఈ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం కాకినాడలో శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి అమరావతి నుంచి కాకినాడకు వెళ్తారు. 11.20 గంటలకు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. గ్రీన్ హైడ్రోజన్‌ను ఉపయోగించి పూర్తిగా పునరుత్పాదక శక్తితో తయారయ్యే కార్బన్ ఉద్గారాలు లేకుండా గ్రీన్ అమోనియాను ఏఎమ్ గ్రీన్ సంస్థ ఉత్పత్తి చేయనుంది. బొగ్గు, చమురు, సహజ వాయువులతో తయారయ్యే గ్రే, బ్లూ అమోనియాకు భిన్నంగా ఈ ఉత్పత్తి జరుగుతుంది.పర్యావరణానికి ఏమాత్రం హానికరం కాదు. ప్రపంచం మొత్తం డీకార్బనైజేషన్, నెట్‌జీరో ఎమిషన్స్ లక్ష్యాల వైపు అడుగులు వేస్తున్న తరుణంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా భవిష్యత్ ఇంధనాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్ట్ దేశానికే గర్వకారణంగా నిలవనుంది. నాగార్జున ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ పాత గ్రే అమోనియా ప్లాంట్‌ను గ్రీన్ ప్లాంట్‌గా అభివృద్ధి చేస్తున్నారు. 495 ఎకరాల్లో రూ.13 వేల కోట్ల పెట్టుబడితో ఏఎమ్ గ్రీన్ సంస్థ ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. 2027 చివరినాటికి ఉత్పత్తి లక్ష ్యంగా పెట్టుకున్నారు.

**ఎగుమతులకు అద్భుత అవకాశం:** ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడ పోర్ట్‌కు కేవలం 1 కిలోమీటర్ దూరంలో ఉంటుంది. గ్రీన్ అమోనియాను అవసరమైన ప్రపంచ దేశాలకు ఎగుమతులకు అద్భుత అవకాశం ఉండనుంది. ఏఎమ్ గ్రీన్ సంస్థ ఇప్పటికే జర్మనీకి చెందిన యూనిపర్ ఎస్ఈతో ఒప్పందం కుదుర్చుకుంది. 2028 నుంచి ఏడాదికి 125 కేటీపీఏ గ్రీన్ అమోనియాను ఆ దేశానికి ఎగుమతి చేయనుంది. అలాగే మలేషియాకు చెందిన పెట్రోనాస్, సింగపూర్‌కు చెందిన జీపీసీ, యూఏఈకి చెందిన ఏడీఏఐ వంటి సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్రాజెక్ట్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందనుంది. ఈ ప్రాజెక్టుతో పాటే కాకినాడలోనే రూ.2,000కోట్ల వ్యయంతో 2 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ యూనిట్‌ను కూడా ఏఎమ్ గ్రీన్ ఏర్పాటు చేస్తోంది.

# చోరీ ఆస్తి విలువ రూ.5వేలు తక్కువగా ఉంటే అది నాన్ కాగ్నిజబుల్ నేరమే: హైకోర్టు

**విజయవాడ,జనవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** చోరీ ఆస్తి విలువ రూ.5వేలు, అంతకంటే తక్కువగా ఉంటే పోలీసులు నేరుగా కేసు నమోదు చేయడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అది నాన్ కాగ్నిజబుల్ నేరం కిందకు వస్తుందని, కాబట్టి మేజిస్ట్రేట్ నుంచి ముందుగా అనుమతి తీసుకోవడం తప్పనిసరి తెలిపింది. ఇలాంటి కేసుల్లో పోలీసులు యాంత్రికంగా కేసు నమోదు చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పోలీసులు నేరుగా కేసు నమోదు చేస్తే అది చట్ట దుర్వినియోగం అవుతుందని పేర్కొంది. గనులు, ఖనిజాల చట్టం కింద నమోదైన నేరాల్లో ప్రభుత్వం నియమించిన అధికారి రాతపూర్వక ఫిర్యాదు మేరకు మాత్రమే కేసును సంబంధిత కోర్టు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. పోలీసుల చార్జిషీట్ ఆధారంగా కేసును కాగ్నిజబుల్ కింద తీసుకునేందుకు చట్టంలో అనుమతి లేదని వెల్లడించింది. రషీదుల్లా అనే వ్యక్తిపై కర్నూలు జిల్లాలోని సి.బెళగల్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేస్తూ కర్నూలు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ఇటీవల తీర్పు చెప్పారు. ప్రభుత్వం నియమించిన అధికారి రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ముందుకు వెళ్లేందుకు ఈ తీర్పు అడ్డం కాదన్నారు. ఎమ్మిగనూరుకు చెందిన రషీదుల్లా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తూ పట్టుబడితే, సి. బెళగల్ పోలీసులు రషీదుల్లా మరికొందరిపై కేసు నమోదు చేశారు. కర్నూలు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో చార్జిషీట్ ను కొట్టేయాలంటూ దాఖలు చేసిన పిటీషన్‌లో హైకోర్టు తీర్పు వెలువరించింది.

**ప్రభుత్వ ఆస్తులు ఒకరిద్దరు చేతుల్లో ఉండటం సరికాదు: హైకోర్టు**

ప్రభుత్వ వనరులు లేదా ఆస్తులు కేవలం ఒకరిద్దరి చేతుల్లో ఉండటానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఒకే వ్యక్తి పలు ఓపెన్ స్పేస్లు పొంది, వాటిని సబ్ లీజుకి ఇచ్చి వ్యక్తిగత ప్రయోజనం పొందారని తేల్చింది.

టెండర్, లైసెన్స్ నిబంధనలను దుర్వినియోగం చేశారని తప్పు పట్టింది. ఇకపై కొత్తగా ఇచ్చే టెండర్లలో ఒక వ్యక్తి కేవలం ఒకే లైసెన్స్ లేదా ఒకే స్థలం కోసం మాత్రమే బిడ్ వేసేలా నిబంధన రూపొందించాలని ఆర్‌టిసిని ఆదేశించింది. కడప రీజియన్, ఎర్రగుంట్ల బస్టాండ్లో ఓపెన్ స్పేస్ల కేటాయింపు కోసం ఆర్‌టిసి యాజమాన్యం 2024 జనవరి 4న జారీ చేసిన టెండర్ నోటిఫికేషనన్ రద్దు చేసింది. ఆ టెండర్ ప్రక్రియలో పాల్గని డబ్బులు కట్టిన వారందరికీ, పిటిషనర్లకు డిపాజిట్లను 3 వారాల్లోగా తిరిగి చెల్లించాలని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఇటీవల తీర్పు వెలువరించారు.



# తమిళనాడు జల్లికట్టులో హింస

### కట్టుతప్పి జనంలోకి దూసుకెళ్లిన ఎద్దు

### ఒకరి మృతి, పదిమంది పరిస్థితి విషమం

### 50 మందికిపైగా తీవ్రగాయాలు

**అవనీయపురం(తమిళనాడు),జనవరి 16:** సంక్రాంతి పండగ అయినా ఇంకా తమిళనాడు జల్లికట్టు పోటీలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ పోటీల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. వేలూరు జిల్లాల్లో జరుగుతున్న జల్లికట్టు పోటీల్లో యువకులపై ఎద్దులు దూసుకెళ్లాయి. చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్లో ఒకరు మృతి చెందారు. తమిళనాడు లో సంక్రాంతి పండగ సందర్భంగా జరిగే సాంప్రదాయ క్రీడ జల్లికట్టు లో పెను ప్రమాదం జరిగింది. మకర సంక్రాంతి సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జల్లికట్టు క్రీడలను నిర్వహిస్తారు. ఎద్దులను లొంగదీసుకోవడం జల్లికట్టులో ప్రధానాశం. వేలూరు జిలాలోని అవనీయపురంలో జరిగిన ఈ జల్లికట్టు ఎద్దుల పందాలు పోటీలు జరుగుతున్నాయి. ఈ జల్లికట్టు కార్యక్రమంలో ఎద్దు ప్రజలపైకి వచ్చి చాలా మందిని గాయపరిచింది. ఇందులో చాలా ఎద్దులు పాల్గొన్నాయి. జల్లి కట్టు పోటీలను చూడానికి వచ్చిన కొందరు యువకులపై ఎద్దులు దూసుకెళ్లాయి. దీంతో క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. విషమంగా ఉన్న 10 మందికి చికిత్స కొనసాగుతుంది. సుమారు 50 మందికిపైగా తీవ్రగాయాలపాలయినట్లు తెలుస్తోంది. 600 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవెంట్‌లో వెయ్యికిపైగా ఎద్దులు పాల్గొన్నట్లు నిర్వాహకులు చెపుతున్నారు.

## ముంబై కార్పొరేషన్‌లో

>> ఆధిక్యాన్ని సాధించింది. బిజెపి, షిండే శివసేన నేతృత్వంలోని మహాయుతి కూటమి 116 స్థానాలు దక్కించుకుంది. అందులో బీజేపీ 88 సీట్లు సాధించగా షిండే సేన 28 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఠాక్రే కూటమికి 82 సీట్లు రాగా అందులో ఉద్ధవ్ శివసేన 74 స్థానాల్లో, రాజ్ ఠాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన 8 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ పార్టీ 23 సీట్లను సాధించుకుంది. శరద్ పవార్ ఎన్సీపీ, అజిత్ పవార్ ఎన్సీపీ, ఎంఐఎం పార్టీలు కలిసి 6 సీట్లను సాధించుకున్నాయి. ముంబై మాత్రమే కాకుండా మహారాష్ట్రలోని మిగిలిన 28 మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా బిజెపి కూటమి ఘనవిజయం సాధించింది. మొత్తం 29 కార్పొరేషన్లలోని 2,869 సీట్లలో బిజెపి కూటమి సుమారు 1,517పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మరోవైపు పూణే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యంతో (80 సీట్లు) దూసుకుపోతోంది. అజిత్ పవార్, శరద్ పవార్ వర్గాలు కలిసి పోటీ చేసినా ఫలితం లేకపోయింది. నాగపూర్, కొల్హాపూర్, భివాండి ప్రాంతాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని చాటుకుంది. మధ్యలో చిన్న విరామం మినహా 1985 నుంచి బీఎంసీపై ఉమ్మడి శివసేన పార్టీ పట్టును కొనసాగిస్తూ వస్తోంది. తాజా ఓటమితో ఠాక్రే కుటుంబానికి రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది. దాదాపు రూ. 74,400 కోట్ల వార్షిక బడ్జెట్ కలిగిన బీఎంసీ ఇప్పుడుబిజెపిషిండే శివసేన చేతుల్లోకి వెళ్లనుంది. జనవరి 15వ తేదీన జరిగిన పోలింగ్‌లో 52.94 శాతం ఓటింగ్ నమోదైంది.

## వారం - వర్జ్యం

17-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,,ఉత్తరాషాఢ కార్తె
చతుర్దశి రా.12.02
మూల ఉ.8.11
వర్జ్యం : సా.6.36-8.20
దు.ఉ.6.40-8.13
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:**సన్నిహితులతో కలిసి సంతోషంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. సోదరుల కలయిక.

**వృషభం:**మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన అవకాశాలు లభిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:**ఎంతోకాలంగా వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**కర్కాటకం:**ఉద్యోగులలో ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది.శ్రమ అధికం.

**సింహం:**సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**కన్య :**వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రత్యర్థులు మిత్రులుగా మారి చేయూతనందిస్తారు.

**తుల:** పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేసి పురోభివృద్ధి సాధిస్తారు.

**వృశ్చికం:** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**ధనుస్సు:** ఊహించని విధంగా అవకాశాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** స్పెక్యులేషన్ లాభించదు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మీనం:**వివాదాలకు దూరంగా ఉండండి. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-1P□g3FV.qxd:17-1P□g3FV.qxd 1/1/02 6:18 AM Page 1



## మెరుగుపడుతున్న ఆర్థిక పరిస్థితి

### 4 శాతం పెరిగిన ఎపి సొంత రాబడి

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి కూటమి ప్రభుత్వం హయంలో క్రమంగా ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతుంది. ఆదాయ వృద్ధిపరంగా పుంజుకుంటుంది. ఈ నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలలు గడిచిపోయాయి. ఈ సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గతేడాది కన్నా మెరుగ్గా ఉందని అధికార యంత్రాంగం వెల్లడించి. ఏప్రిల్ నుంచి డిసెంబరు నెలాఖరు వరకు మూడు త్రైమాసికాల్లో కలిపి కిందటి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రాష్ట్ర సొంత రాబడి 4శాతం పెరిగింది. రాష్ట్ర సొంత రాబడి డిసెంబరు నెలాఖరు వరకు కిందటి ఏడాది రూ.65,102 కోట్లు వస్తే ఈ సంవత్సరం రూ.67,409 కోట్లకు పెరిగింది. ప్రత్యేక మార్జిన్‌తో కలిపి కిందటి ఏడాది రూ.71,097 కోట్లు వస్తే ఈసారి రూ.74,163 కోట్ల మేర రాష్ట్ర సొంత రాబడిని సాధించారు. రాష్ట్ర సొంత రాబడిలో డిసెంబరులో మంచి ఫలితాలు వచ్చాయి. ఎనిమిది విభాగాల రాబడి కలిపి అక్టోబరులో రూ.8,203 కోట్లు, నవంబరులో రూ.8,334 కోట్లు, డిసెంబరులో రూ.8437 కోట్లు వచ్చింది. అక్టోబరులో దసరా, దీపావళి పండుగల దృష్ట్యా వ్యాపార కార్యకలాపాలు ఎక్కువ ఉంటాయని లక్ష్యం ఎక్కువగా ఉంది. ఆ లక్ష్యంతో పోలిస్తే 20శాతం రాబడి తగ్గింది. నవంబరులో లక్ష్యంతో పోలిస్తే 6శాతం రాబడి పెరిగింది. డిసెంబరులో లక్ష్యం కన్నా 10శాతం అధికంగా రాబడి సాధించారు. కిందటి ఆర్థిక సంవత్సరం కన్నా స్టాంపులు రిజిస్ట్రేషన్లు, గనుల శాఖల రాబడి అధికంగా ఉంది. రిజిస్ట్రేషన్ల విభాగంలో కిందటి ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో రూ.6,389 కోట్లు వస్తే ప్రస్తుతం రూ.8,082 కోట్లకు పెరిగింది. అంటే 26శాతం అధిక రాబడి వచ్చింది. గనుల రంగంలో గతేడాది రూ.1,648 కోట్ల రాబడి రాగా ఈ సంవత్సరం అది రూ.2,152 కోట్లకు అంటే 31 శాతం పెరిగింది. వాణిజ్య పన్నుల విభాగంలో కిందటి ఆర్థిక సంవత్సరం రూ.37,107 కోట్లు సాధిస్తే ఈసారి రూ.38,233 కోట్ల రాబడి వచ్చింది. 3శాతం మేర అదనపు రాబడి సాధ్యమైంది. ఎక్సైజ్ రాబడి తగ్గింది. కిందటి ఆర్థిక సంవత్సరం రూ.20,375 కోట్లు వస్తే ప్రస్తుతం అది రూ.19,868 కోట్లకే పరిమితమైంది. రాబడిలో తగ్గుదల 2శాతం ఉంది. వాహనాల పన్నుల రూపేణా ఆదాయం పెరిగింది. కిందటి ఆర్థిక సంవత్సరంలో రూ.3,361 కోట్లు వస్తే ఈసారి రూ.3,558 కోట్లు వచ్చింది.

## విద్యుత్‌ఛార్జీలపై 20న ప్రజాభిప్రాయసేకరణ

తిరుపతి, జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపిఇఆర్‌సి) ఈనెల 20వతేదీ మంగళవారం నుండి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపిఇఆర్‌సి ఛైర్మన్ పివి రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం తిరుపతి, విజయవాడ, కర్నూలులో నిర్వహిస్తారు. విద్యుత్ సంస్థలు ఏపిఇఆర్‌సికి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై ఈనెల 20న తిరుపతిలోని ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో, 22,23తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో, 27న కర్నూలులోని ఏపిఇఆర్‌సి కార్యాలయంలో ఈ కార్యక్రమంజరుగుతుందన్నారు. ఆయా రోజుల్లో ఆయా ప్రాంతాల ప్రజలు ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు, మళ్ళీ మధ్యాహ్నాం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు జరుగుగుందన్నారు. ఏపిఇఆర్‌సి అధికారులతో బాటు రాష్ట్ర ఇంధనశాఖ, ట్రాన్స్‌కో, ఏపిజెన్కో, ఏపిఎస్పీడిసిఎల్, ఏపిఇపిడిసిఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్‌పై ఫైలింగ్‌కు సంబంధించి ప్రజాభిప్రాయాలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఆయా వేదికల వద్దకు నేరుగా హాజరై తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన ప్రజలు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సిఎండి శివశంకర్ తెలిపారు.

# సకలాభీష్ట సిద్ధిరస్తు!

### రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు టిటిడి వేదాశీర్వచనం



తిరుమల, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: హిందువుల (పెద్దపండుగ)సంక్రాంతి పండుగ పురస్కరించుకుని తిరుపతి జిల్లా నారావారి పల్లెలో టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు, మంత్రి నారా లోకేశ్ దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబుకు సంక్రాంతి పండుగన అంతా శుభాలు కలగాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ టిటిడి వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. గురువారం ఉదయం టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఇఒ వీరబ్రహ్మం కలసి వేదపండితులతో ఆశీర్వచనం చేశారు. స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మూడో అన్నప్రసాద భవనమెప్పుడో?

### ● వెంగమాంబ భవనంలో నిరీక్షణ లేకుండా ప్రత్యామ్నాయం





తిరుమల, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: "అన్నం పరబ్రహ్మస్వరూపం"గా భావిస్తూ ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్నప్రసాదాలు అందిస్తోంది. రోజువారీగా 1.60లక్షల మంది నుండి 2లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం విశేషం. భక్తుల రద్దీ తో ఇప్పుడు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక పిఎసి 4లో అన్నప్రసాదాలు భక్తులకు వడ్డిస్తున్నారు. ఇప్పటికీ వెంగమాంబ భవనంలో మధ్యాహ్నాం వేళ భక్తులు నిరీక్షణ సమయం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మూడో అన్నప్రసాద భవనం కోసం టిటిడి అధికారులు వెదుకులాట ప్రారంభించారు. ఈ భవనాన్ని భక్తులకు సౌకర్యంగా, రద్దీవుండే ప్రాంతంలో ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధికారులతో సమీక్షించారు. అన్నప్రసాదాల విరాళాలు 2వేలకోట్లపైగానే సమకూరాయి. అన్నప్రసాదంలో అదనంగా మసాలవడ అందిస్తుండటం, అన్నప్రసాదాల నాణ్యత వందశాతం మెరుగుపడటంతో ధనవంతులైన భక్తుల నుండి సామాన్యభక్తుల వరకు అన్నప్రసాదాలను దేవుని ప్రసాదంగా భావించి స్వీకరిస్తున్నారు. తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెర పొంగలి, తాళింపు(కర్రీ)ని, మసాలవడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే. రోజువారీగా తిరుమలకు లక్షమందివరకు భక్తులు చేరుకుంటున్నా 80వేలమంది భక్తులు ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. అయితే ఒక లక్ష నుండి 1.40లక్షల మంది వరకు భక్తులు ప్రతిరోజూ అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నట్లు టిటిడి అధికారుల గణాంకాలు. ఈ నేపథ్యంలో దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరివిగా విరాళాలందిస్తున్నారు. ప్రస్తుతం 2వేల కోట్ల రూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. దీనిద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ తిరుమలలో భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తుండటం విదితమే.

ఇప్పటికే వెంగమాంబ అన్న ప్రసాదం భవనంలో కూడా వంటసామాగ్రి, పాత్రలు, యంత్రాలను పాతవాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించారు. ప్రముఖ చెఫ్‌ల సూచనలు తీసుకుని అన్నప్రసాదాలను ఎంతో నాణ్యతగా తయారు చేయించి భక్తులకు అందిస్తు న్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు అన్న ప్రసాదాలను భక్తివిశ్వాసంతో స్వీకరిస్తున్నారు. అన్నప్రసాదం భవనంలో అవసరాలకు అనుగుణంగా రోజువారీగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## తిరుమల సమాచారం



### కనుమ పర్వదినాన వేడుకగా గోపూజ

తిరుమల, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: హిందూ వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవదాస్వరూపాలైన గోవులను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ పిలుపునిచ్చారు. గోవులను రక్షించుకుందాం... సంస్కృతిని కాపాడుకుందాం అంటూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. కనుమ పండుగ సందర్భంగా శుక్రవారం ఎస్వీగోశాలలో ఇఒ దంపతులు వేడుకగా గోపూజలు నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా గోమాతలకు పూజలు చేసి, అలంకరించి, పండ్లు, దాణా తినిపించారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు. అంతకుముందు గోశాలలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇఒ దంపతులు గోవులకు పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి, గోశాల సంచాలకుడు శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.



### శ్రీవారికి చేరిన గోదా మాలలు

తిరుమల, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: ధనుర్మాసం ముగింపు తరువాత తిరుమలలో జరిగిన గోదాదేవి పరిణయోత్సవంకు గోవిందునికి మహాభక్తురాలైన గోదాదేవి ధరించిన మాలలను ఏడుకొండల వేంకటేశ్వర స్వామి మూలవిరాట్టుకు శుక్రవారం అలంకరించారు. తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలోని ఆండాళ్ గోదాదేవి చెంతనుండి దేవునికి ప్రత్యేకంగా మాలలు అందాయి. ఈ గోదాదేవి మాలలు తిరుపతి నుండి తిరుమల పెద్దజీయంగారి మఠంకు తీసుకువచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయంలోనికి చేర్చారు. అక్కడ స్వామివారి మూలవిరాట్టుకు అలంకరింపజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, గోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, తిరుమల ఆలయ పేష్కార్‌రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.



### వేడుకగా పార్వేట ఉత్సవం

తిరుమల, జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: సంక్రాంతి పండుగ మరుసటి రోజు కనుమపండుగనాడు సాంప్రదాయాలను పాటిస్తూ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అడవిలో వేటాడటం ఆనవాయితీ. శుక్రవారం మధ్యాహ్నాం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి వారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆస్థానం చేపట్టారు. పార్వేటమండపం అటవీప్రాంతంలో ప్రత్యే కంగా తీర్చిదిద్దిన అడవి జంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడినట్లు అర్చ కులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేశారు. దీంతో పార్వేట ఉత్సవం ముగిసింది. అక్కడ నుండి సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయంలోనికి చేరుకున్నారు.

## మంగళగిరిలో హాజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను సందర్శించిన మంత్రి లోకేష్



విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: పాత మంగళగిరి 26వ వార్డులో పునర్ నిర్మించిన హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. హజరత్ అలి పీర్ల పంజా, మదర్సా అభివృద్ధికి మంత్రి లోకేష్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముందుగా పీర్ల పంజా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ముస్లిం మతపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హజరత్ అలి కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ రఫి, షేక్ జాని, షేక్ సాదిక్, షేక్ మహ్మద్ అలీ, షేక్ ఆషిక్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

### నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు (నెల్లూరు), జనవరి 16, ప్రభాతవార్త: కనుమ పర్వదినాన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెలుగు సాంప్రదాయల పట్ల మక్కువ కలిగిన వేమిరెడ్డి దంపతులు లేగుంట పాడులోని తమ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించి గోమాతకు పసుపు కుంకుమలు అద్ది పూలమాలలతో అలంకరించి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య క్రతువు నిర్వహించి గోవులకు పండ్లు, గ్రాసం తినిపించి జీవకారుణ్యాన్ని చాటిచెప్పారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పోలీసింగ్ వ్యవస్థలో ఎఐతో సత్ఫలితాలు

### విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు




విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: పోలీసింగ్‌లో వ్యవస్థలో కృత్రిమ మేధ ( ఏఐ) ఆధారిత సాంకేతికతలను వినియోగించుకుంటూ విజయవాడ (ఎన్టీఆర్ జిల్లా) కమిషనరేట్ మంచి ఫలితాలు సాధిస్తోంది. నేర నియంత్రణ, పరిశోధన, ఛేదన, ట్రాఫిక్ నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, క్రౌడ్ మేనేజ్ మెంట్ సహా అనేక అంశాల్లో ఈ సాంకేతికతను పోలీసులు ఏడాదిన్నరగా విస్తృతంగా వినియోగిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు వెల్లడించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, నిర్వహణకు 'అస్త్రం' పేరిట ఏఐ ఆధారిత సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఏ సమయంలో ఏయే ప్రాంతాల్లో ఎంత ట్రాఫిక్ రద్దీ ఉందో, కారణాలేమిటో రియల్‌టైంలో గుర్తిస్తారు. ఆ మేరకు ట్రాఫిక్ సిబ్బందికి అప్రమత్తత సందేశాలు వెళ్తుంటాయి. వాటి ఆధారంగా రద్దీని నియంత్రిస్తున్నారు. అస్త్రం యాప్‌ను 2024 అక్టోబరు నుంచి వాడుతున్నారు. అప్పట్లో నగరంలోని 83 ట్రాఫిక్ కూడళ్ల పరిధిలో సగటు ట్రాఫిక్ కంజెషన్ పొడవు రోజుకు 97 కి.మీ. మేర ఉండేది. గతేడాది నవంబరుకు అది 48 కి.మీ.కి తగ్గింది. హిస్టారికల్ డేటా, ఈవెంట్స్, వీఐపీ పర్యటనలు, వాతావరణ వివరాల ఆధారంగా రాబోయే వారం రోజుల్లో ట్రాఫిక్ ఎలా ఉండబోతోందో అంచనా వేసి అవసరమైన చర్యలు చేపట్టనున్నారు.

#### వై ఐయామ్ స్టక్ పేరిట ప్రజలకు యాప్

వై ఐయామ్ స్టక్ పేరిట ప్రజలకు యాప్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఏ కారణంతో వారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారో, క్లియర్ అవడానికి ఎంత సమయం పడుతుందో యాప్‌లో తెలుసు కోవచ్చు. అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలు రిజిస్టర్ చేసుకుంటే 'ఈపాథ్ ఎమర్జెన్సీ వెహికల్ ప్రయారిటీ' పేరిట అనుమతినిస్తారు. ప్రజా భాగస్వామ్యంతో కమిషనరేట్ పరిధిలో 10 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చోరీలు, దోపిడీలు తదితర నేరాల ఛేదనలో ఇవి కీలకమయ్యాయి. గతేడాది 816 కేసులు నమోదు కాగా, 596 (73 శాతం) ఛేదించారు. ఈ కేసుల్లో బాధితులు రూ.13.89 కోట్లు పోగొట్టుకోగా, రూ.11.21 కోట్లు (80.70 శాతం) రికవరీ చేయగలిగారు. దేశంలో ఏ యూనిట్‌లోనూ ఇంత రికవరీ లేదని, ఇది రికార్డని అధికారులు చెబుతున్నారు. ఎక్కడ నేరం జరిగినా నిందితుల ఉనికి కనీసం నాలుగైదు కెమెరాల్లో చిక్కుతోంది. దీనివల్ల నేరాల ఛేదన, రికవరీ మెరుగు పడింది. ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో తొక్కిసలాటలు చోటుచేసుకోకుండా సమూహ నిర్వహణ (క్రౌడ్ మేనేజ్‌మెంట్) కోసం రియల్‌టైం మోంటింగ్ కెమెరాల్ని వినియోగిస్తున్నారు. పర్వదినాలు, జాతరలు, ఉత్సవాల్లో ఆలయాలు, ప్రార్థన మందిరాలకు వచ్చే వాహనాలు, మనుషుల్ని ఈ కెమెరాలు ఏఐ సాయంతో రియల్‌టైంలో లెక్కిస్తాయి. దాని ఆధారంగా అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపడుతున్నారు. గతేడాది దుర్గగుడి దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ సమయాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేశారు. అవాంఛనీయ ఘటనలు లేకుండా, రద్దీ పెరగకుండా చూశారు. ఆలయం వద్ద ఏ సమయంలో భక్తుల రద్దీ ఎంత ఉంది? అమ్మవారి దర్శనానికి ఎంత సమయం పడుతుంది? క్యూలైన్లలో ఇంకా ఎంతమంది ఉన్నారు? తదితర వివరాల్ని కచ్చితంగా అంచనా వేయగలిగారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగానూ దీన్ని వినియోగించారు. నగరంలోని 200కు పైగా ఆలయాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు.



#### ముఖాధారిత గుర్తింపు విధానం

బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు సహా ఇతర కీలక ప్రాంతాల్లో 126 ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలు(ముఖాలను గుర్తించగలిగే కెమెరాలు) ఏర్పాటు చేశారు. సీసీటీఎన్ఎస్ డేటాబేస్‌లోని 1.30 లక్షల మంది పాత నేరగాళ్ల చిత్రాలు, వారి వివరాలను వాటితో అనుసంధానించారు. నగరంలో పాత నేరగాళ్లు తిరుగుతూ కెమెరాల్లో చిక్కితే ఫేషియల్ రికగ్నిషన్ సెంటర్‌కు అప్రమత్తత సందేశం వస్తోంది. దాని ఆధారంగా వారిపై నిఘా పెడుతున్నారు.

ఫలితం: గతేడాది అక్టోబరు నుంచి దీనిని అమలు చేస్తున్నారు. దసరా ఉత్సవాల సమయంలో పాత నేరగాళ్ల కదలికల్ని గుర్తించి వారిని పట్టుకున్నారు. పలు కీలక కేసుల ఛేదనలో ఈ వ్యవస్థ ఉపయోగపడింది. అదృశ్యమైన '(మిస్సింగ్) వారి ఫొటోలను ఈ డేటాబేస్‌కు అనుసంధానించి, ఆచూకీ కనిపెడుతున్నారు. బందోబస్తు ప్రణాళిక రూపకల్పన, సిబ్బందికి విధుల కేటాయింపు గతంలో మ్యాన్యువల్‌గా చేసేవారు. దీనికి కనీసం 23 రోజుల సమయం పట్టేది. ఈడిప్లాయ్‌మెంట్ వల్ల ఇప్పుడు 6 గంటల్లోపే ప్రక్రియ పూర్తవుతోంది. సిబ్బంది వారికి కేటాయించిన పాయింట్లకు వెళ్లిన వెంటనే క్యూఆర్, జియో ఫెన్స్‌డ్ ఆధారిత హాజరు పడిపోతోంది.

#### డ్రోన్ కమాండ్ కంట్రోల్ సెంటర్

డ్రోన్ పోలీసింగ్‌లో భాగంగా స్టేషన్‌కు ఒకటి చొప్పున 42 డ్రోన్లు ఇచ్చారు. వీటి ద్వారా తీసే దృశ్యాల విశ్లేషణ పర్యవేక్షణకు డ్రోన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పేరిట డ్యాష్‌బోర్డు అభివృద్ధి చేశారు. కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 వేల కెమెరాల్ని డ్యాష్‌బోర్డుకు అనుసంధానించారు. దీనిద్వారా అవి సరిగ్గా పనిచేస్తున్నాయా, లేదా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా కెమెరా పనిచేయకపోతే వెంటనే అప్రమత్తత సందేశం వస్తుంది. అవసరమైన మరమ్మతులు చేపడుతున్నారు. ట్రయల్ రన్ చేసి ప్రాజెక్టును సిద్ధం చేశారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో ప్రారంభించనున్నారు.

## ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ అమలు

### - ఎపిఎస్‌ఆర్‌టిసికి గవర్నెన్స్‌నౌ జాతీయ అవార్డు



సచివాలయం, జనవరి 16 ప్రభాతవార్త: ప్రయాణీకులకు ఉత్తమ సేవలు అందిస్తూ ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు సొంతం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (ఏపిఎస్ఆర్టీసీ) తాజాగా మరో గౌరవప్రదమైన జాతీయ అవార్డును తన ఖాతాలో వేసుకుంది. 2025 సంవత్సరానికి గాను గవర్నెన్స్‌నౌ- 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్స్ అండ్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ అమలుకుగాను ఏపిఎస్ఆర్టీసికి ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. వివిధ ప్రాంతాలు, భాషలకు చెందిన ప్రయాణికులు నిత్యం అనేక అవసరాలు, పనుల నిమిత్తం బస్టేషన్లను ఆశ్రమిస్తుంటారు. అటువంటి ప్రయాణీకులకు బస్సుల రాకపోకల వివరాలు, ప్లాట్‌ఫామ్ నంబర్, రూట్ సమాచారం తదితర కీలక వివరాలను స్పష్టంగా, సమయానుకూలంగా తెలియజేయాలనే లక్ష్యంతో ఏపిఎస్ఆర్టీసీ తన ప్రధాన బస్టేషన్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేస్తుంది. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా ప్రయాణీకులు ఎలాంటి గందరగోళానికి గురికాకుండా అవసరమైన సమాచారాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం కలుగుతోంది. ప్రయాణికుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకొని డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నందుకు గాను ఏపిఎస్ఆర్టీసికి ఈ గౌరవప్రదమైన అవార్డు సాధించింది. ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజనీర్ (ఐటి) వై.శ్రీనివాసరావు, "గవర్నెన్స్ నౌ" మేనేజింగ్ డైరెక్టర్ కైలాష్‌నాథ్ అధికారి చేతుల మీదుగా ఈ అవార్డు స్వీకరించారు. ఈ అవార్డు లభించినందుకు సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు హర్షం వ్యక్తంచేశారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు అందర్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ - 110057 ఫోన్ : 011 49267000, టోల్ ఫ్రీ నం: 1800 212 8800, ఇ-మెయిల్: customer.care@herohfl.com వెబ్‌సైట్ : www.herohousingfinance.com | CIN : U65192DL2016PLC30148 సంప్రదించు చిరునామా : మొదటి అంతస్తు 2-137/2, మెయిన్ రోడ్, వలసపాకల, CSB బ్యాంక్ పైన, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ -533005-HO.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క నిబంధన 8(1)తో చదువబడే అనుబంధం-IV ప్రకారం)

ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ఋణగ్రహీతలను ఋణ బాకీ సొమ్మును సదరు నోటీస్ యొక్క తేదీ నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు జారీ చేసారు. ఋణగ్రహీత ఋణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద అతనికి సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఋణగ్రహీత ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా ఋణ ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా మరియు అపరాధ వడ్డీ, ఛార్జీలు, ధరలు వగైరా హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| ఋణ ఖాతా నం. | ఆబ్లిగార్(లు)/చట్టవారసుడు(లు) చట్టప్రతినిధి(లు) యొక్క పేరు | డిమాండ్ నోటీసు తేదీ/డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం | స్వాధీనం యొక్క తేదీ (నిర్మాణాత్మకం/భౌతికం) |
|---|---|---|---|
| HHFVIJLAP2 4000047999 | వెల్పుల బుజ్జి, వెల్పుల ఏసోబు, వెల్పుల కిషోర్ | 19-సెప్టెంబర్-2025, రూ.925537/- 12-సెప్టెంబర్-2025 తేదీ నాటికి | 13.01.2026 (సింబాలిక్‌గా) |
| సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తుల యొక్క వివరణ :- కంచికచెర్ల SRO యొక్క పరిధిలో మరియు Ntr జిల్లా, వీరులపాడు మండలం, అల్లూరు గ్రామ పంచాయత్ ఏరియా, అల్లూరు గ్రామం యొక్క RS NO: 89/2 లో ఇం.నం. 8-29 కలిగిన RCC పై కప్పు బిల్డింగ్‌తో సహా నివాసిత భూమి యొక్క 242-00చ.గ. లేదా 202-343చ.మీ. యొక్క విస్తీర్ణం యొక్క మొత్తం అదంతా. సరిహద్దులచే ఈ విధంగా: తూర్పు : పల్లె సూరయ్య యొక్క ఆస్తి. దక్షిణం: పల్లె రాజు యొక్క ఆస్తి. పడమర : పంచాయత్ రోడ్. ఉత్తరం : పినపాల దేవస్వామి యొక్క ఆస్తి. | | | |
| HHFKAKLAP 24000047242 | మానం మున్ని మానం శ్రీను | 28-అక్టోబర్-2025, రూ.2319325/- 13-అక్టోబర్-2025 తేదీ నాటికి | 12.01.2026 (సింబాలిక్‌గా) |
| సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తుల యొక్క వివరణ :- స్థలం యొక్క, జిరాయితీ తడి, జగ్గమ్మగారిపేట గ్రామం, సామర్లకోట మునిసిపాలిటీ, SRO-సామర్లకోట, కాకినాడ జిల్లా యొక్క ప్రస్తుత పరిధిలో, తూర్పుగోదావరి జిల్లా యొక్క పరిధిలో RCC ఫ్లాట్ యొక్క అస్సెస్మెంట్ నం.1066012617, ఇం.నం.16-4-48/ఎ, 1012చ.అ. యొక్క ప్లింత్ ఏరియాలో ఫ్లాట్ నం. F-1 కలిగిన, మొదటి అంతస్తులోవున్న అపార్ట్‌మెంట్, "చక్రవర్తి అపార్ట్‌మెంట్స్ ఫేజ్-1, యొక్క 1190.21చ.గ.-995.13చ.మీ. యొక్క విస్తీర్ణం యొక్క దక్షిణం డైరెక్షన్ వున్న ఎక.1.73 సెంట్లు యొక్క విస్తీర్ణంలో, ఎక.5.31 సెంట్లు యొక్క పూర్తి విస్తీర్ణంలో నుండి, S.నం. 102/3 రిసర్వే యొక్క మొత్తం అదంతా. కొలతలు మరియు సరిహద్దులచే ఈ విధంగా: తూర్పు : బహిరంగం, పడమర : కారిడార్, ఉత్తరం : బహిరంగం, దక్షిణం: బహిరంగం. | | | |
| HHFRJMLAP 24000045288 | రవణ దత్త కర్రి, కర్రి కృష్ణవేణి, శివకుమార్ కర్రి, కర్రి దుర్గాదేవి | 28-అక్టోబర్-2025, రూ.1147282/- 14-అక్టోబర్-2025 తేదీ నాటికి | 12.01.2026 (సింబాలిక్‌గా) |
| సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తుల యొక్క వివరణ :- స్థలం యొక్క 110½ చ.గ. యొక్క విస్తీర్ణంలో ఇం.నం.5-102 కలిగిన ఒక RCC పై కప్పు నివాసిత బిల్డింగ్, బ్లాక్ నం.5, సర్వే నం.157/2, రాచపల్లి గ్రామం, రాచపల్లి గ్రామ పంచాయితీ, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్, తూర్పుగోదావరి జిల్లా నివాసిత ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులచే ఈ విధంగా: తూర్పు : 24'-0" "జి" షెడ్యూల్ ఆస్తిలో పేర్కొన్నట్లు కర్రి శివకుమార్, కర్రి రవణ దత్త, కర్రి దుర్గాదేవికు కేటాయించబడిన ఆస్తి. దక్షిణం : 32'-0" మార్గం. పడమర: 38'-0" సిమెంట్ రోడ్. ఉత్తరం : 32'-0" సరిపల్లి అబ్బాయి యొక్క కొంత విస్తీర్ణం ఇల్లు, కొయ్య అబ్బాయి యొక్క కొంత విస్తీర్ణం ఇల్లు. | | | |

తేది: 17.01.2026 సం/- అధీకృత అధికారి, హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.
ప్రదేశం : కాకినాడ, విజయవాడ, తూర్పుగోదావరి జిల్లా.

వార్త

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.

-జాన్ స్టూవర్ట్ మిల్


# పెరుగుతున్న సైబర్ నేరాలు

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి వర్తించే విధంగా మన పెద్దలు రాజ్యాంగాన్ని, శాసనాలను రూపొందిం చారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశిం చారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేక దక్షిణలకు, ప్రలోభాలకు చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ జరుగుతున్న సైబర్ నేరాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ నేరాలను పసిగట్టి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాల్సిన కొందరు అధికారులు కూడా ఈ సైబర్ నేరగాళ్లవలలో చిక్కుకుంటున్నారు. మొన్న సీనియర్ పోలీసు అధికారి సతీమణి ఒకరు ఈ సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి రెండున్నర కోట్ల రూపాయల వరకు పోగొట్టుకున్నది. అంతకుముందు సైబర్ నేరగాళ్ల ఆట కట్టించే నిఘా విభాగంలో పని చేస్తున్న ఓ అధికారిని తిరుపతి దర్శనాల పేరుతో లక్ష రూపాయలకుపైగా దగా చేశారు. ఈ సైబర్ నేరగాళ్ల దాడికి వారూవీరు అనికాదు ఎందరో అమాయకులు కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా వయోవృద్ధులను లక్ష్యంగా చేసుకొని డిజిటల్ అరెస్టులంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ కోట్లాది రూపాయలను కొట్టివేస్తున్నారు. కొన్ని కేసులు మాత్రమే వెలుగుచూస్తున్నాయి. సమాజంలోఅవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. కొందరుబాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మౌనంగానే ఉండిపోతున్నారు. దీంతో అలాంటి కేసులు వెలుగు చూడడం లేదు. ఇక ఆర్థిక నేరాల కేసుల్లో కూడా దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నారేమోననిపిస్తున్నది. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా సకాలంలో నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులు కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతో కాలంగా వినిపిస్తున్నాయి. గతంలో కంటే ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షల శాతం కొంత పెరిగినా లక్ష్యాన్ని చేరుకోవడంలేదు. కొన్ని సందర్భాల్లో సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే ఏకంగా కేసును ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం, లేక ఉపసంహరించుకోవడంతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలకు కాలనుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదనకూడా సమంజసమే. తాజాగా కేంద్రప్రభుత్వం కొన్ని సంస్కరణలుచేసి అమలుకు శ్రీకారంచుట్టింది. ఆ విషయాన్ని అలా ఉంచితే ఉన్న నిబంధనలను చట్టాలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో భోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటుసంపాదించుకున్న డబ్బుపోగొట్టుకొని న్యాయం చేసేవారులేక బాధితులవేదన అరణ్యరోదనగా మారిపోతున్నది. కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఎన్నోఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లలో చిన్నాచితకతోపాటు పెద్దపెద్ద ఫైనాన్స్ కంపెనీలు దాదాపు అరవై,డెబ్బైవేల కోట్ల వరకు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి.ఇందులో కొన్నిమాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి.రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపైకూడా పటిష్టమైన చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షల మొదలు రెండువందలయాభైకోట్ల వరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఇళ్లస్థలాలు,అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో ఘరాన మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు.అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడిప్రజలను దగాచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా కేసునమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా,ఇచ్చేటప్పుడు తెలివిలేదా?లాభంవస్తే మా దగ్గరకు వచ్చేవాడివా అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితులను మళ్లీపోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. పూర్తిగా సివిల్ వివాదమని జోక్యం చేసుకునేందుకు వీల్లేదని కోర్టుకెళ్లివసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సివస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీనమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిననేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు.ముఖ్యంగా విఐపిల బందోబస్తులో ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసాలు చేసే ముఠాలు కూడా ఎక్కువ అవుతున్నాయి.మొత్తం మీద వైట్‌కాలర్ నేరాల నియంత్రణలో పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.



సంబంధం అన్నది వజ్రం లాంటిది. కోసి మెరుగుపెట్టినప్పుడే దాని అందం వైభవం పెరుగుతుంది.

ఠాగూర్



మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## కూరగాయల ధరలను తగ్గించాలి

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ప్రస్తుతం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నాయి. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేర ధరల్లో మార్పులు ఉంటాయి కానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్ వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్లలో కూడా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.25 35 కంటే తక్కువకు దొరకడంలేదు. అంటే కిలోకు రూ.100–120వరకు పలుకుతున్నాయి. ముఖ్యంగాటమాటా, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మిరపకాయ, వంకాయ క్యారట్, ఆకు కూరలు వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందనంత పెరిగాయి.

- కె. సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

## జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

ఎంతోప్రతిష్టాత్మకమైన మేడారంసమ్మక్కసారలమ్మ జాతరను జాతీయపండుగగా గుర్తించాలి. ఇలాచేయడం చేయడం వల్ల కొన్ని కోట్ల మంది వచ్చే జాతరలో తాగు నీటి వసతిని కల్పించడం, సానిటేషన్ మొదలగు సదుపాయాలు కల్పించడం, ఇంకా ఆర్థికంగా సమృద్ధిగా జాతరను నిర్వహించడానికి వీలు అవుతుంది. ఉత్తర భారత దేశంలో గంగానది బెల్టులో జాతీయ పండుగగా గుర్తించారో అలాగే గోదావరి ప్రాణహిత వంశధార నదులు పారే బెల్ట్‌లో కూడా ఆదివాసుల మాత్రం కాదు ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తుంటారు. కాబట్టి దీనిని కూడా దక్షి ణాది కుంభమేళాగా గుర్తించి, నిధులు కేటాయించాలి.

- భారత అవినాష్, జనగామ

## సుమోటోగా స్వీకరించాలి

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలలో వారిసమస్యలు పరిష్కరించాలని ఇచ్చిన దరఖాస్తులను నెలలు సంవత్సరాలుగాపరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయి. వివిధ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ వికలాంగులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం సుమోటో కేసుగా పరిగణించి పరిష్కరించాలి. దరఖాస్తులను ప్రభుత్వం సుమోటో కేసుగా పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలి.

-రాపాక, రవీందర్, జనగాం

## గ్లోబల్ డిజిటల్ విప్లవం

భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా మౌలిక సదుపాయాలరంగంలో పెరుగుతున్నప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. గూగుల్, భర్తీ ఎయిర్‌టెల్, అదానికానెక్స్‌తో సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, కొత్త ఆవిష్కరణలను ప్రేరేపించడం, దేశీయ డిజిటల్ పర్యావరణాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది. ప్రభుత్వం ప్రోయాక్టివ్‌గా ఈ భాగస్వామ్యాన్ని సులభతరం చేయడం, నిరంతరం ఇలాంటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం ద్వారా, భారతదేశం గ్లోబల్ డిజిటల్ విప్లవంలో ముందు నిలిచే అవకాశం పొందుతుంది. ఈ పెట్టుబడి రాష్ట్రంలో కొత్త వ్యాపారాలను ఆకర్షించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి మార్గంలో వేగాన్ని పెంచుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కుక్కలను నియంత్రించాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ వీధిలలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తం రుచి మరిగినట్టుగా మనుషులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వీధి కుక్కలు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. చిన్న పిల్లలపై అవి క్రూరంగా దాడి చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. మొన్న మూడేండ్ల బాలుణ్ణి రాకాసి శునకాలు మూకుమ్మడిగా చుట్టుముట్టి చంపేశాయి. ఒకరోజు పాతికమంది గ్రామసింహాల కుక్కలు భారిన పడ్డారు. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రమన్న తేడాలేదు. దేశమంతా ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం జనసమ్మర్ధ ప్రాంతాల్లో అస్సలు వీధికుక్కలు కనబడకూడదంటూ తీర్పు నిచ్చి సంచలనం సృష్టించింది. జనం తిరిగే ప్రాంతాల్లో వీధికుక్కలు ఉండకూడదు. తక్షణమే వాటిని రక్షణ కేంద్రాలకు తరలించి సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని కీలక ఆదేశాలు జారీచేసింది.

-ఎస్.లక్ష్మీనారాయణ, కరీంనగర్

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్లపై గుంతలు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోయాయి. వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామ కార్యదర్శులు, అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి..

-పి. రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# రైతులకిది క్రాంతి లేని సంక్రాంతి!

**రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతే వారి మనసుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిననాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనందనృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరంలోని క్షేమంలాగానే ఈ శుభాకాంక్షలు కొనసాగుతాయి. చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తించాలి. అన్నదాతల సమస్యలను పరిష్కరించిన నాడే పల్లెసీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి.**

దామెర్ల సాయిబాబ

'మేము క్షేమంగా ఉన్నాం, మీరు క్షేమంగా ఉన్నారని తలుస్తాం. అంటూ ఉత్తరాలు రాయడం ప్రారంభిస్తాం. ఇంటిల్లిపాది రోగాల బారిన పడి, సకల అవస్థలుపడుతున్నా ఉత్తరం మాత్రం క్షేమంగా ఉన్నామని ప్రారంభించడం ఆనవాయితీ. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం విజృంభించడంతో ఉత్తరాలు దాదాపు కనుమరుగై మేసేజ్‌ల శకం ఆరంభమైంది. అందులో కూడా ఫైన్, హౌవ్ ఆర్‌యూ,ఆల్ వెల్,... అంటూ సందేశాలు ఇస్తారు. అందుకు రిప్లై కూడా అలానే బాగున్నామనే వస్తుంది. కానీ ఆ తర్వాత నాన్నకు జ్వరం, నానమ్మ జారిపడి కాలు విరిగింది, అమ్మకు ఆస్తమా ఎక్కువై మంచం మీదనే ఉంది.ఇలా ఒక్కొక్కరు ఎలాంటి వ్యాధులతో, ఇబ్బందులతో బాధపడుతున్నది వివరిస్తారు. మొత్తం మీద ఆ ఇంట్లో ఎవరూ ఆరోగ్యంగా లేరనే అర్థమవుతుంది. అయినా క్షేమం మాటతోనే ప్రారంభిస్తాం. మన పండుగలు, శుభాకాంక్షలన్నీ అలాంటి పరిస్థితికి అద్దం పడుతున్నాయేమో ననిపిస్తున్నది. ముఖ్యంగా రైతుల విషయంలో మాత్రం మరో వాదనకు తావు లేకుండాపోతున్నది. సకల సౌకర్యాల తో అష్టలక్ష్ములతో తులతూగాలని, శుభాకాంక్షలు అంద చేసుకుంటూ పండగలు చేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగు కుంటూ కష్టాల ఊబి నుండి బయట పడలేక సకల అవస్థలు పడుతూ ఆనందంగా గడపడం అందరి వల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కూడా కాదనలేం. అందులో సంక్రాంతి దేశ మంతా వేర్వేరు పేర్లతో చేసుకుంటున్నా తెలుగువారికి పెద్ద పండుగే కాదు పెద్దల పండుగ కూడా. తమ పెద్దలను స్మరించుకొని గతస్మృతులను గుర్తుతెచ్చుకొని బంధుమిత్రుల తో ఆనందంగా గడపాల్సిన పండగిది. అన్నింటి కంటే మించి పల్లెసీమలకు, ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగ ముడిపడి ఉందనేది వాస్తవం. అందుకే పట్టణాల్లో, నగరాల్లో ఉన్న వారు సైతం ఈ పండుగకు మాత్రం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని అయినా గ్రామాలకు చేరుకుం టారు. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలషిస్తారు. ఈ పండుగ ఎంత బాగా జరుపు కుంటున్నారనే దాన్ని బట్టే రైతుల పరిస్థితి, వ్యవసాయరం గాన్ని అంచనా వేసుకోవచ్చు. కొన్నేళ్లుగా సాంకేతికాభివృద్ధి చెందుతున్నా హరిత విప్లవమని పాలకులు ఎంత గొప్పలు చెప్పుకుంటున్నా కోట్లాది రూపాయలు రైతుల సంక్షేమం కోసం కేటాయిస్తున్నా నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు రైతుల పరిస్థితి దిగజారిపోతున్నది. అన్నదాతల దుస్థితి ఆవేదనా భరితంగా ఉన్నది. మానవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బ తినే దేశంలో అన్నంపెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకో లేక తమను ఆదుకునేవారు మరెవరూ లేరని నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక కాదు వందలు, వేలసంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెప్తున్నా సబ్సిడీలు, పెట్టుబడి సహాయాలు లాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. రుణమాఫీలు కానీ, విద్యుత్ సమస్యల పరిష్కారం కానీ ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. గతంలో కూడా ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహార మందులు, వ్యవసాయ పరికరాలు, ముడిపదార్థాలను సబ్సిడీరేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాలకింద

ఒక్క మాట

దేశవ్యాప్తంగా లక్షలాదికోట్లు సబ్సిడీలు గత రెండు, మూడు దశాబ్దాలుగా అందించారు. అయినా రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింతగా దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ప్రభుత్వ విధానాల ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ముఖ్యంగా వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులను కృంగదీస్తున్నది. వాస్తవానికి వారు నిర్ణయిస్తున్న ధరలు ఏకోణంలో చూసినా రైతులకు గిట్టుబాటు కాదనేది జగమెరిగిన సత్యం. వరితోపాటు పప్పుదినుసుల ధరల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దీంతో రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. కనీస మద్దతుధర ఏ ప్రాతిపదికపైనిర్ణయిస్తారో, ఖర్చును ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కానీ నిగూఢ రహస్యంగా మారిపోయింది. ఈ కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణితనమూనా లేదనివ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లోనే భానుప్రతాప్ కమిటీ ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1965లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు 'వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్రం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు, డాక్టర్ సేన్ కమిటీ సూచన మేరకు 'వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. సాగు వ్యయంతోపాటు పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ కమిషన్ ధరను నిర్ణయిస్తున్నది. ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. దీనికితోడు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ఎరువులధరలు, కూలీల రేట్లు, సాగుఖర్చు చుక్కలు అంటుకుంటున్నాయి. ఇటీవల కాలంలో కూలీల కొరత వ్యవసాయరంగాన్ని అత లాకుతలం చేస్తున్నది. ఈ కొరతతో వేలాది మంది రైతులు ఇప్పటికే సాగుకు స్వస్తి చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా లేదా అని అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. పెట్టుబడి ఖర్చుకు రాబడికి పొంతనలేకుండాపోయింది. ఎంత సాగు చేస్తే అంత నష్టం భరించాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క నకిలీ నాసిరకం విత్తనాలు, క్రిమి సంహారక మందులు, ఎరువులు వ్యవసాయరంగాన్నిమరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. సబ్సిడీలు కూడా రైతులకు ఆశించిన మేరకు సకాలంలో అందించలేకపోతున్నారు. పాలకులు చెప్తున్నమాటలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన ఉండడం లేదు. ఉదాహరణకు యూరియాను తీసుకుంటే అవసరం మేరకు స్టాక్‌ఉందని అధికారగణం ప్రకటిస్తుంది. రైతులు యూరియా కొరకు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. వ్యవసాయరం గానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందన్న విషయం అందరికి తెలిసిందే. అమెరికా, జపాన్ వంటిదేశాలు అత్యధిక ప్రోత్సాహకాలు ప్రకటించి రైతులను ఆదుకుంటున్న విషయం తెలియందికాదు. ఇప్పుడు కొత్తగా వ్యవసాయరంగమే కాదు దానికి అనుబంధ పరిశ్రమలుగా వర్ధిల్లుతున్న పాడి, కోళ్ల, చేపల పెంపకం పరిశ్రమల పరిస్థితులు కూడా ఆశాజనకంగా లేవు. ఎన్నో డెయిరీలు మూతపడ్డాయి. రొయ్యల పెంపకంపై అమెరికా వేసిన సుంకాలతో అతలాకుతలం అవుతున్నాయి. ఇటువ్యవసాయ రంగం, అటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇక రుణసహాయం విషయంలో పాలకులు ఎంతచెప్తున్నాముప్పై శాతానికి మించి రైతులకు ఇవి అందడం లేదు. మిగిలిన రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్దనే అధిక వడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అప్పుల వసూళ్లలో కొందరు బ్యాంకు అధికారులు, వడ్డీ వ్యాపారులు అవలంబిస్తున్న వైఖరి తీవ్ర అభ్యంతరకరంగా ఉంది. ఇలాంటి పరి స్థితుల్లో అన్నదాతలు కుదేలవుతుంటే వారి ముఖాల్లో సం క్రాంతి క్రాంతి ఎలా విరుస్తుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆనవాయితీగా జరిగే కోడిపందాలు అన్నదాతలకు దూరమై నేడు కోట్లాది రూపాయలు చేతులమారే జూదంగా మారిపోయాయి. రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతే. వారి మనసుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిననాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరంలోని క్షేమంలాగానే ఈ శుభాకాంక్షలు కొనసాగుతాయి. చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తించాలి. అన్నదాతల సమస్యలను పరిష్కరించిన నాడే పల్లెసీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి. ●

# వెయ్యి కోట్లు దాటనున్న ప్రపంచ జనాభా

డాక్టర్ బి. మధుసూదన రెడ్డి

రెండువేల ఇరవైనాలుగులో ప్రపంచ జనాభా 820కోట్లు లేదా 8.2బిలియన్లు చేరిందని, మరో అర్థశతాబ్దం తర్వాత 2080ల్లో ఈజనాభా 1,030కోట్లు లేదా 10.3 బిలియన్లు చేరవచ్చుని, ఆ తర్వాత ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టవచ్చుని కూడా ఇటీవల విడుదలైన నివేదిక స్పష్టంచేస్తున్నది. ఐరాస జనాభా విభాగం నేతృత్వంలో వరల్డ్ పాప్యులేషన్ ప్రాస్‌పెక్ట్స్ 2024 (ప్రపంచ జనాభా అవకాశాలు 2025) విడుదల చేసిన 28వ జనాభా అంచనాల నివేదిక అధ్యయనానికి సంతానోత్పత్తి రేటు, మరణాలరేటు, వలసల నమూనాలను ఆధారంగా చేసుకొని పలు జనాభా సంబంధిత అవకాశాలను శాస్త్రీయంగా విశ్లేషించింది. ఆర్థిక ప్రగతి, వనరుల నిర్వహణ, వైద్య ఆరోగ్యసంరక్షణ, వాతావరణ మార్పులు, పేదరికం, లింగ అసమానతలు లాంటి ప్రధానఅంశాలు ప్రపంచ జనాభాను ప్రభావితం చేస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 237 దేశాలు, ప్రాంతాల జనాభా వివరాలను 1950 నుంచి నేటివరకు, ఆ తర్వాత 2100 వరకు విశ్లేషిస్తూ పలు ఆసక్తికర ఫలితాలను బయటపెట్టారు. 2024లో 820కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా మరో 50 60 ఏళ్ల తర్వాత అత్యధికంగా 1,030 కోట్లు చేరే అవకాశం ఉందని తేల్చారు. ఆ తర్వాత ఈ శతాబ్దం చివరలో కొంత తగ్గి 1,020 కోట్లకు తగ్గవచ్చని తేల్చారు. నేడు ప్రపంచ సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళ 2.25పిల్లలకు జన్మనిస్తుందని, ఇది 1990లో 3.31 ఉండేదని తెలుస్తున్నది. ప్రపంచంలోని దాదాపు సగం దేశాల్లో సంతానోత్పత్తి రేటు 2.1 వరకు ఉండడం గమనించారు. 2024లో నమోదైన ఆయుర్దాయం 73.3 ఏండ్లు ఉండగా, 1995లో 68.9 మాత్రమే ఉండేదని వివరిస్తున్నారు. 2054 వరకు జనాభా ఆయుర్దాయం 77.4వరకు చేరవచ్చని తేల్చారు. 2024లో 4.7 మిలియన్ల శిశువులు 18ఏండ్ల లోపు మహిళలకు కలిగారని, అందులో 3.4లక్షల శిశువులు 15ఏడ్ల లోపు తల్లులకు జన్మించడంతో మాతాశిశు ఆరోగ్యం సంక్షోభంలో పడుతున్నదని హెచ్చరిస్తున్నారు. 2024లో భారత జనాభా 145 కోట్లు ఉండగా, 2054 నాటికి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశంగా 169 కోట్లకు చేరవచ్చని తెలిపారు. 2100నాటికి 80ఏండ్లు దాటిన ప్రపంచవృద్ధుల జనాభా మూడు రెట్లు పెరగవచ్చని, 15 ఏళ్ల లోపు, 64 ఏళ్లుదాటిన కుటుంబంపై ఆధారపడే పిల్లలు/వృద్ధులజనాభా 77.5శాతం చేరేఅవకాశం ఉండవచ్చని పేర్కొన్నారు. 2060ల్లో భారత దేశజనాభా1.7బిలియన్లకు, 2070 నాటికిజనాభా 2బిలియన్ల మార్కు చేరవచ్చని, 2100వరకు 2.2 బిలియన్లకు చేరవచ్చని ఐరాస నివేదిక స్పష్టంచేస్తున్నది. భారత్‌లో లింగ నిష్పత్తి 2036 నాటికి క్రమంగా పెరుగుతూ 952 మహిళలు :1000 పురుషులకు చేరుతుందని వివరించారు. చైనా, దక్షిణకొరియా, ఇటలీ, స్పెయిన్ లాంటి దేశాల సంతానోత్పత్తి అత్యల్పంగా 1.4వరకు చేరడం గమనార్హం. చైనా, రష్యా, జర్మనీ, జపాన్ లాంటిదేశాల్లో రానున్న 30ఏళ్లలో జనాభా14శాతం తగ్గుతుందని విశ్లేషించారు. ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలవడం మనకు తెలుసు. ఇదే రికార్డును 2100వరకు భారత్ తన తొలిస్థానాన్ని నిలుపుకుంటుందని తెలిపారు. రానున్న ఏళ్లలో ప్రపంచమే వృద్ధ, పిల్లల జనాభాగా మారనుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా గణనీయంగా పెరగవచ్చు. ●

# మనం సాధిస్తున్న ప్రగతి ఇదేనా?

డా.పోలం సైదులు

పరిణామక్రమంలో భాగంగా ప్రకృతితో సహజీవనం నుండి యాంత్రికజీవనం వరకు, మానవత్వం నుండి స్వార్థం వరకు, దావఖానలు లేని కాలంనుండి అవి లేకుంటే మనిషి బ్రతకలేని పరిస్థితివరకు, మానవ జీవితం సగటున వందనుండి అరవై ఏళ్ళవరకు, ఉమ్మడి కుటుంబాల నుండి వ్యష్టి కుటుంబాల వరకు పరిణితి చెందుతూ, నేటి ఈ సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువునున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతూ, శాస్త్ర, సాంకేతికరంగాలలో అభివృద్ధి శరవేగంతో పరుగులుపెడుతునప్పటికీ పేదవాడి కడుపును మాత్రం నింపలేకపోతున్నదన్నది నిజం. ప్రస్తుత సమాజంలో ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడే తప్పా ! పేదవాడు మాత్రం ఆ అదృష్టాన్ని నోచుకోలేక మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నాడన్నది ముమ్మాటికీ వాస్తవం. అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి, ఎలాంటి కృత్రిమ రసాయనిక ఎరువులు వాడకుండా ఆహారపంటలనే పండిస్తూ ఎంతో ఆరోగ్యాంగా ఉండేవారు. కానీ నేడు సాధిస్తున్న ప్రగతిలోభాగంగా వివిధ కార్పొరేటు సంస్థలు వ్యవసాయంపైన వ్యాపారం చేయడం మొదలుపెట్టి అధికలాభాలను పొందడానికి, చల్లని బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి, వివిధ రకాల పద్ధతులతో కూలీల నుపయోగించుకుంటూ అన్నిరకాల ఆహారపదార్థాలను పండిస్తూ, అధికధరలకు అమ్ముతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో గ్రామాలలోనున్న సన్నకారు రైతులుకూడా వారికున్న ఒకటిరెండు ఎకరాలలో ఆహారపంటలను గాకుండా వాణిజ్యపంటలు పండించడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. అయినప్పటికీ వారికి లాభాలురాకపోగా నష్టాలఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలను వివిధ మధ్యమాలలో అప్పుడప్పుడు చూస్తూనే ఉంటాము. దీనికిగల కారణాలెన్నో ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో ఒకరైతు పంట పండించాలంటే ఎంతో ఖర్చుతో కూడుకొని ఉంటుంది. గతంలో వలే పాడిపశువులు కనుమరుగైపోయి, వివిధ యంత్రాల సహాయంతో నేలను చదునుచేసి, రసాయనాలతో కూడిన విత్తనాలను అధికధరతో విక్రయించి, అధిక దిగుబడి నిమిత్తం క్రిమి రసాయనిక ఎరువులు, మందులు వాడి పంటను పండించడం జరుగుతుంది. చివరికి అతివృష్టి, అనావృష్టి జరగకపోతే ఎంతోకొంత పంట దిగుబడి వచ్చినప్పటికీ దానికి సరైన గిట్టుబాటు ధర దొరకకపోవడం, పల్లెలలో సన్నకారు రైతులు మెదటి నుండి ఆర్థిక వెసులుబాటుకై దళారులపై ఆధారపడి, అధిక వడ్డీలకు అప్పులుజేసి చివరికి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి నానవస్థలు పడటం జరుగుతుంది. ఇదిలా ఉంటే మార్కెట్‌లలో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పలురకాల ఆహారపంటలను వివిధ రసాయనిక మందులు వాడి పండించడం మూలంగా అందులోని నాణ్యత, పోషకారం కోల్పోయి, వివిధ అనారోగ్య పరిస్థితులకు ఊతమిస్తుందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. చివరికి పలురకాల పండ్లను సైతం కాయలుగా ఉన్నపుడే కోసి, నిగనిగలాడే తాజారంగు రావడానికి, పండ్లుగా మారడానికి కార్బైడ్ లాంటి పదార్థాలను వాడి మార్కెట్ లోకి తెస్తే, విక్రయదారులు వాటిని తిని వివిధరోగాల బారినపడి ఇబ్బం



దులు ఎదురుకుంటున్నారు. గతంలో ఎలాంటి ఆధునాతనమైన వైద్యసౌకర్యాలు లేనప్పుడు సగటు మానవుడు వంద ఏండ్లకుపైగా జీవించేవారు. కానీ నేటి శాస్త్ర, సాంకేతికాభివృద్ధిలో ఎన్నో వైద్యాలయాలు వెలసిన బీపి, షుగర్, గుండె సంబంధిత రోగాలు, క్యాన్సర్ లాంటి వ్యాధులతో జనాలు కిక్కిరిసిపోయి అర్ధాయుష్షుకే పరిమితమవుతున్నారంటే కారణం అది నేడు మనం సాధిస్తున్న ప్రగతియేనని చెప్పకతప్పని పరిస్థితి. పెద్దపెద్ద నగరాలు, పట్టణాలకు చెందిన పెద్దపెద్ద వ్యాపారస్తులు పల్లెలకు వచ్చి వ్యవసాయ భూములను కొని లేదా కాంట్రాక్టు పద్ధతిలో కూలీల సహాయంతో ఆహారపంటలను పండించి వ్యాపారాలు చేస్తూ లాభాలను గడిస్తుంటే, వాటిని పండించే రైతులు నగరాలకు, పట్టణాలకు వలసలు వెళ్ళి, పొట్టకూటికై వ్యవసాయేతరపనులు చేసుకుంటూ అధిక డబ్బువెచ్చించి పండ్లు, కూరగాయలు, ఆహార ధాన్యాలు కొంటున్నారు. కేవలం ఆహారపదార్థాలే గాకుండా పాలు, నీళ్ళు, నూనెలు అన్ని కల్తీమయమై ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు. పాతికవయస్సు రాగానే విభిన్న వ్యాధులతో బాధపడే పరిస్థితులు దాపురించాయిప్పుడు, దానికితోడు ధ్వని కాలుష్యం, వాయుకాలుష్యం, జల కాలుష్యాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం, పాలిథీన్ కవర్స్ వాడకం ఎక్కువైంది. దేశంలో అభివృద్ధి అనే నెపంతో అటవీ వినాశనానికి దారి తీయడం, తయారీరంగంలో ముందుకుసాగడానికి ఎన్నోకంపెనీలకు అవకాశాలిచ్చి గ్లోబల్ వార్మింగ్‌కు కారకులవుతున్నారన్నది వాస్తవం. వీటన్నింటి దృష్ట్యా రాబోయేతరాల జీవనగమనం ప్రశ్నార్థకమవుతుందేమోనన్న భయం వెంటాడక మానదు. మానవ సంబంధాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. మనుషులు యాంత్రిక జీవనానికి అలవాటుపడి ప్రేమ, వాత్సల్యం, అనురాగం అనే మాటలకు అర్థాలు తెలియకుండా తయారవుతున్నారు. మానవ సంబంధాలకంటే ఆర్థిక పరమైన సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. చివరికి నేరుగా పలుకరింపులే కరువై సామాజిక మాధ్యమాలను వాడటం జరుగుతుంది. పాలక వర్గాని కొస్తే "మసిపూసి మారేడుకాయ చేసేటట్లుగా' గద్దెనెక్కేదాక ఎన్నో కట్టుకథలు చెప్పి, తీరా గద్దెనెక్కాగా కథలుగానే మార్చే తంతు కొనసాగుతుంది. నిమ్న వర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలను కాపాడవలసిన ప్రభుత్వాలు లెక్కలకే పరిమితమై ఆచరణలో అంతగా ప్రాధాన్యతనివ్వకపోగా అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపైమరొకరు భూతులు తిట్టుకుంటూ కక్ష్యసాధింపు చర్యలకు ప్రాధాన్యతనిస్తూ, గోడమీద పిల్లిలా వ్యవరిస్తూ నూతనపోకడకు దారితిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో భారతదేశానికి సంస్కృతీ, సాంప్రదాయాలలో విశిష్ట స్థానం ఉండేది. కట్టు, బొట్టు, అలంకరణ, ఆచారవ్యవహారాలు, సాంప్రదాయాలుండేవి. కానీ కాలక్రమేణా మార్పులొచ్చాయి. ఉదాహరణకు పాశ్చాత్త దేశ స్త్రీలు మనదేశాన్ని సందర్శించి నేతన్న నేచిన చీరలను ధరించి భారతీయ స్త్రీలా తయారై సంబరపడుతుంటే, మనవాళ్ళు ఇచ్చే ప్రాధాన్యత క్రమంగా తగ్గుతు పాశ్చాత్త వస్త్రాలు ధరించడానికి మక్కువ చూపుతున్నారు. అందరు ఆలాగాకపోయిన ఎక్కువశాతంలో అలా ఉన్నారన్నది వాస్తవం. ఏ దేశానికైనా అభివృద్ధి అనేది అవసరమే కానీ అది సామాన్యమానవుని పురోగతికి దోహదపడాలి. మనం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమం వలన ఏవైనా నష్టాలు వాటిల్లుతున్నట్లైతే వాటిని అరికట్టడానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. కానీ దేశంలో ఎన్నో సమస్యలతో ప్రజానీకం అష్టకష్టాలు పడుతున్నారు. వారి గురించి ఆలోచించే నాయకులు కరువవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు, పేద ప్రజానీకం గురించి ఆలోచించి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, పారదర్శకంగా అమలు పరిచి వారి సుస్థిర అభివృద్ధికి పాటుపడాలి. ●

# తన 'శాంతి'ని ట్రంప్‌కు ఇచ్చిన మచాడో

## మదురోను తొలగించడంలో యుఎస్ అధ్యక్షుని చొరవకు 'బహుమతి'గా తన నోబెల్‌ను ఇచ్చేసిన వెనిజులా విపక్ష నేత



**వాషింగ్టన్, జనవరి 16:** వెనిజులా విపక్ష నేత, 2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మారియా కొరీనా మచాడో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తన నోబెల్ బహుమతి పతకాన్ని బహూకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను పదవి నుంచి తొలగించడంలో ట్రంప్ చూపిన చొరవకు కృతజ్ఞతగా ఈ బహుమతిని అందచేసినట్లు ఆమె వెల్లడించారు. వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో మారియా మచాడో సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీ అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. మా స్వేచ్ఛ కోసం ట్రంప్ చూపిన అసమాన నిబద్ధతకు గుర్తింపుగా ఈ నోబెల్ పతకాన్ని ఆయనకు అందించానని ప్రకటించారు. ఈ పతకాన్ని అధ్యక్షుడు తన వద్దే ఉంచుకోవాలని భావిస్తున్నట్లు వైట్ హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామంపై నార్వేజియన్ నోబెల్ ఇనిస్టిట్యూట్ స్పందిస్తూ, నోబెల్ గ్రహీత హోదాను బదిలీ చేయడం కానీ, దానిని ఇతరులతో పంచుకోవడం లేదా రద్దు చేయడం కానీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. మచాడోను కలవడం గొప్ప గౌరవంగా ఆయన భావిస్తున్నానని తెలిపారు. ఆమె చాలా గొప్ప మహిళ అని పొగిడారు. నేను చేస్తున్న పనికి గుర్తింపుగా ఆమె తనకు వచ్చి నోబెల్ శాంతి పురస్కారాన్ని నాకు సమర్పించారు అని వెల్లడించారు. ఇది పరస్పర గౌరవానికి అద్భుత సంకేతమని అభివర్ణించారు. మచాడోకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ట్రంప్‌తో భేటీ అనంతరం మచాడో మీడియాతో మాట్లాడుతూ నోబెల్ శాంతి పురస్కారాన్ని ట్రంప్‌నకు అందజేశానని వెల్లడించారు. ఈ సందర్భంగా చారిత్రక ఘటనను ఉదాహరించారు. అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఫ్రెంచ్ సైనికాధికారి మార్క్విస్ డి లాఫాయెట్ విమోచకుడు సిమోన్ బొలివార్‌కు పతకం అందజేశారని గుర్తుచేశారు. రెండు శతాబ్దాల తర్వాత ఇప్పుడు బొలివార్ ప్రజలు వాషింగ్టన్ వారసుడిగా భావించే వ్యక్తికి ఈ పురస్కారాన్ని తిరిగి అందజేస్తున్నారని వ్యాఖ్యానించారు. నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం.. ఒకరికి వచ్చిన పురస్కారాన్ని మరొకరికి బదిలీ చేయడం, వేరొకరితో పంచుకోవడం కుదరదని నార్వేజియన్ నోబెల్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది.

బహుమతిని వేరొకరికి ఇవ్వచ్చుని కానీ దానిపై విజేతపేరు శాశ్వతంగా చరిత్రలో ఉండిపోతుందని స్పష్టం చేసింది. ఈ పతకాన్ని అధ్యక్షుడు తన వద్దే ఉంచుకోవాలని భావిస్తున్నట్టు వైట్ హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామంపై నార్వేజియన్ నోబెల్ ఇనిస్టిట్యూట్ స్పందిస్తూ, నోబెల్ గ్రహీత హోదాను బదిలీ చేయడం కానీ, దానిని ఇతరులతో పంచుకోవడం లేదా రద్దు చేయడం కానీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. కాగా, ఈ బహుమతి వెనిజులా ప్రజలది. దీనిని ట్రంప్‌తో పంచుకోవాలని మేము కోరుకుంటున్నామని మచాడో గతంలోనే వ్యాఖ్యానించారు.



# ఇరాన్‌పై దాడికి బ్రేక్

## ట్రంప్ వెనకడుగు వేసినట్లేనా?

**టెహ్రాన్, జనవరి 16:** ఆందోళనకారులను అణచివేస్తోన్న ఇరాన్‌పై సైనిక చర్యకు సిద్ధమైన అమెరికా.. ప్రస్తుతం కాస్త వెనక్కి తగ్గినట్లు కన్పిస్తోంది. టెహ్రాన్‌పై దాడుల ప్రణాళికలను అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో రద్దు చేసుకున్నట్లు సమాచారం. ఉద్రిక్తతలు కాస్త సద్దుమణగడంతో ఇరాన్ తమ గగనతలాన్ని తిరిగి తెరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటీవల సైనిక చర్యకు ఉపక్రమించిన అమెరికా.. ఇరాన్‌కు దగ్గరలోని ఖతార్‌లో ఉన్న తమ కీలక అల్-ఉదెయిద్ వైమానిక స్థావరంతోపాటు పశ్చిమాసియా వ్యాప్తంగా పలు సైనిక స్థావరాల నుంచి కొంత మంది సిబ్బందిని ఖాళీ చేయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిబ్బంది తిరిగి తమ స్థావరాలకు వెళ్లేందుకు అమెరికా అనుమతినిచ్చినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అంతేకాదు.. అల్-ఉదెయిద్‌లో భద్రతా హెచ్చరికల స్థాయిని కూడా తగ్గించినట్లు పేర్కొంది.ప్రస్తుతానికి తాము దాడి చేయాలనుకోవట్లేదని ట్రంప్ హామీ ఇచ్చినట్లు పాకిస్థాన్‌లోని ఇరాన్ రాయబారి ఒకరు మీడియాకు చెప్పారు. మరోవైపు అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో తమ గగనతలాన్ని మూసివేసిన ఇరాన్.. గురువారం రాత్రి నుంచి మళ్లీ విమాన రాకపోకలకు అనుమతించింది. ఈ పరిణామాలతో టెహ్రాన్‌పై సైనిక చర్యను అమెరికా తాత్కాలికంగా విరమించుకున్నట్లు కన్పిస్తోంది.ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా ఇరాన్‌లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. వీరిని అడ్డుకునే క్రమంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య చెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. వేలాది మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోగా.. అనేక మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో చాలామందికి మరణశిక్ష విధించారని, వారికి శిక్ష అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ట్రంప్ స్పందిస్తూ.. నిరసకారులను అణచివేస్తే తాము రంగంలోకి దిగాల్సి వస్తుందని పలుమార్లు హెచ్చరించారు. ఈ హెచ్చరికలతో టెహ్రాన్ మరణశిక్షలపై తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు అమెరికా చెప్పింది. అటు ఇరాన్ మంత్రి కూడా ఉరిశిక్ష అమలుచేసే ప్రణాళికేదీ లేదని వెల్లడించారు.

## ట్రంప్ హెచ్చరికలతో 800 మంది ఉరితీత నిలిపివేసిన ఇరాన్

**వాషింగ్టన్, జనవరి 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక పశ్చిమాసియాలో పెను మార్పుకు కారణమైంది. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన 800 మంది నిరసనకారులకు అమలు చేయాల్సిన మరణశిక్షలను ఆ దేశ ప్రభుత్వం చివరి నిమిషంలో నిలిపివేసింది. ట్రంప్ ప్రభుత్వం నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి, సైనిక చర్యకు సైతం వెనకాడబోమన్న సంకేతాలే ఇరాన్ వెనక్కి తగ్గడానికి ప్రధాన కారణమని వైట్‌హౌస్ వర్గాలు స్పష్టం చేశాయి. గతేడాది డిసెంబర్ నుంచి ఇరాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టారు. ఈ ఉద్యమాలను అణచివేయడానికి ఇరాన్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. వేలాది మందిని జైళ్లలో బంధించడమే కాకుండా, విడతల వారీగా వందలాది మందికి ఉరిశిక్షలు అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని గత వారమే హెచ్చరించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ ట్రంప్ హెచ్చరికల వల్లే బుధవారం జరగాల్సిన ఉరిశిక్షలు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కంటే మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా అమెరికా ఈ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇరాన్ ఈ ఉరిశిక్షలపై అధికారికంగా స్పందించనప్పటికీ, అంతర్జాతీయ సమాజం నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కూడా ట్రంప్ హయాంలో ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఆయన అధికారం చేపట్టిన తర్వాత ఇరాన్ పట్ల తన దూకుడు వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ పరిణామం ఇరాన్‌లోని నిరసనకారులకు కొత్త ఆశలు చిగురింపజేయగా, పశ్చిమాసియాలో అమెరికా పట్టు ఎంత బలంగా ఉందో మరోసారి చాటిచెప్పింది.

# ఓటు చోరీ ముమ్మాటికీ దోశద్రోహ చర్యే

## బిఎంఇ ఓట్ల లెక్కింపు వేళ రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 16:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారంనాడు వెలువడుతున్నాయి. దీనిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. మరోసారి ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పౌరులను తప్పదారి పట్టిస్తూ ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు కారణంగానే మన ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లిందని రాహుల్ ఆరోపించారు. ఓటు చోరీ దేశద్రోహ చర్య అని సామాజిక మాధ్యమంలో రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు, మహారాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ ఉత్కంఠంగా సాగుతోంది. ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీశివసేనతో కూడిన మహాయూతి కూటమి అధిక్యాన్ని కొనసాగిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మహాయుతి కూటమి 52 వార్డుల్లో ముందంజలో ఉంది. పోస్టల్ బ్యాలెట్లలో బీజేపీ 35 స్థానాల్లో, శివసేన 17 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ఠాక్రేల సారథ్యంలోని శివసేన (యూబీటీ) 22, రాజ్‌థాకరేకు చెందిన ఎంఎన్‌ఎస్ 8 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కాంగ్రెస్ 4 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. బీఎంసీ ఎన్నికల్లో 52.94 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు వెల్లడించింది. ఎనిమిదేళ్ల తర్వాత బీఎంసీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనికి ముందుకు 2017లో ఎన్నికలు జరగగా, మేయర్‌గా ఎన్నికైన కిషోర్ పెడ్నేకర్ పదవీకాలం 2022లో ముగిసింది. తాజా ఫలితాలతో ముంబై నగరానికి నాలుగేళ్ల తర్వాత కొత్త మేయర్ రానుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ పాత్ర కీలకం

## కామన్‌వెల్త్ స్పీకర్ల సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 16:** పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ పాత్ర ప్రత్యేకమైనది. వారు తక్కువ మాట్లాడినా అందరికీ సమాన అవకాశం కల్పించాలని ప్రధానమంత్రి నరేంద మ్రోడీ సూచించారు. గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ సెంట్రల్ హాల్‌లో 28వ కామన్‌వెల్త్ స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారుల సదస్సు(సిఎస్‌పిఓసి)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సుకు 42 కామన్‌వెల్త్ దేశాల నుంచి 61 మంది స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారులు, పార్లమెంట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ... ప్రజాస్వామిక విధానాల వల్లే భారత్ వికాస పథంలో దూసుకుపోతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రజా కేంద్రక విధానాలతో తమ ప్రభుత్వం పని చేస్తున్నందు వల్లే ఈ సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.

భారత్ స్వతంత్రంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక, కొందరు సందేహాలను వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మండిపడ్డారు. వైవిధ్యం కలిగిన భారత్‌లో ప్రజాస్వామ్యం ఎలా విజయవంతమైందనే డౌట్స్ కొందరికి వస్తున్నాయన్నారు. దేశంలోని వైవిధ్యాన్నే బలంగా మార్చుకొని, ప్రపంచంలో అత్యంత వేగంగా వికసిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ఆయన తెలిపారు. భారతదేశ వైవిధ్యాన్ని.. ప్రజాస్వామ్యం బలంగా మార్చిందని, స్వాతంత్ర్యానంతరం భారత్‌లో డెమోక్రసీ బతకదనే అనుమానాలను తిప్పికొట్టిందని గుర్తుచేశారు.

భారతదేశంలో డెమాక్రసీ అంటే లాస్ట్ మైల్ డెలివరీ అని పేర్కొంటూ ప్రధాని.. ప్రజాస్వామ్య వ్యవస్థలు స్థిరత్వం, వేగం, ఉన్నతస్థాయిని అందిస్తాయని వివరించారు. 2024 భారత ఎన్నికలు మానవ చరిత్రలో అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తుగా ప్రధాని తెలిపారు. 98 కోట్ల ఓటర్లు, 8 వేల మంది అభ్యర్థులు, 700 పార్టీలతో ఈ సార్వత్రిక ఎన్నికలు జరిగాయని చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో గ్రాస్ రూట్ స్థాయిలో మహిళా ప్రతినిధులు అత్యధిక స్థాయిలో పాల్గొన్నారని ప్రధాని వెల్లడించారు. భారతదేశం ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశం కామన్‌వెల్త్ దేశాల మధ్య సహకారాన్ని పెంచి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఈ సదస్సుకు పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు.

# రాఫెల్ యుద్ధ విమానాలకు డస్సాల్ట్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్

**న్యూఢిల్లీ, జనవరి 16:** ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ కంపెనీ నుంచి రఫేల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా ఖరీదు చేయబోయే 114 రఫేల్ యుద్ధ విమానాల విషయంలో భారత ప్రభుత్వం ఆ కంపెనీకి కొన్ని షరతులు పెట్టినట్లు తెలుస్తోంది. కచ్చితంగా ఆ షరతుల్ని అమలు చేయాలని కంపెనీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగాలన్న నియమాన్ని పెట్టినట్లు తెలుస్తోంది. భారతీయ ఆయుధాలు, మిస్సైళ్లు, మందుగుండు సామాగ్రిని 114 యుద్ధ విమానాలకు జోడించాలని భారత ప్రభుత్వం డసాల్ట్ కంపెనీని ఆదేశాలు ఇచ్చింది. దీనిలో భాగంగా సెక్యూర్టీ ఉన్న డేటా లింకులను ఆ కంపెనీ అందివ్వాల్సి ఉంటుంది. భారతీయ రేడార్లు, సెన్సార్లతో డిజిటల్ ఇంటిగ్రేషన్ అయ్యే రీతిలో కొత్త రఫేల్ విమానాలను తయారు చేయాలని ప్రభుత్వం తన షరతుల్లో పేర్కొన్నది. భారత్ విధించిన షరతుల వల్ల డసాల్ట్ కంపెనీ తన యుద్ధ విమానాల ఆన్‌బోర్డు కంప్యూటి సిస్టమ్ కోసం సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు సహకరించాలని కూడా ఆ షరతుల్లో ఉన్నది. ఇంజిన్ తయారీ సంస్థ సఫ్రాన్,యేవిషన్ థేల్స్ దీనిలో భాగం కానున్నాయి. 2015లో 36 రఫేల్ విమానాలను ఐఏఎఫ్ కొనుగోలు చేసింది. ఏవియానిక్స్, వెపన్స్,మిస్సైల్ కోసం రఫేల్‌ను అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం ఎఫ్3ఆర్ వర్షన్‌ను



వాడుతున్నారు. ఫ్రెంచ్ ఎయిర్‌ఫోర్స్ దీన్ని వినియోగిస్తున్నది. తాజాగా ఎఫ్4 వర్షన్‌ను డసాల్ట్ ఏవియేషన్ కంపెనీ రిలీజ్ చేసింది. అయితే ఎఫ్4, ఎఫ్5 వర్షన్‌ను మిక్స్ చేసి కొత్త రఫేల్‌ను తయారు చేయాలని ఇండియా కోరుతున్నది. 114 రఫేల్స్ కోసం రక్షణ శాఖ సుమారు 8 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకోనున్నది. భారతీయ వాయు శక్తిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అడుగు వేస్తున్నారు. మేకిన్ ఇండియా స్కీమ్‌లో కొత్త జెట్లను తయారు చేయనున్నారు. రిలయన్స్‌తో కలిపి డసాల్ట్ కంపెనీ కొత్త వెంచర్ ప్రారంభించింది. ప్రస్తుతం భారత్ వద్ద 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. ఇలాంటి వేరియంట్‌కు చెందిన మరో 26 కొత్త విమానాలకు నేవీ ఆర్డర్ ఇచ్చింది. అంబాలా ఎయిర్ బేస్‌లో రఫేల్ మెయింటేనెన్స్, రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెంచ్ ఇంజిన్ కంపెనీ సఫ్రాన్ ఇంజన్ల తయారీ కోసం ఎంఆర్వో కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు గతేడాది పేర్కొన్నది. భారత్‌లో వైమానిక దళంలో యుద్ధ విమానాల సంఖ్యను పెంచాల్సి అవసరం చాలా ఉన్నది. ప్రస్తుతం స్క్వాడ్రన్ల సంఖ్య 29కు చేరుకున్నది

# జస్టిస్ వర్మకు సుప్రీంలో చుక్కెదురు!

**న్యూఢిల్లీ, జనవరి 16:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటీషన్‌ను ఇవాళ అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.



జడ్జీస్ యాక్ట ప్రకారం జస్టిస్ యశ్వంత్‌పై అభిశంసన చేయాలని ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు కోసం లోక్‌సభ స్పీకర్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే స్పీకర్ నిర్ణయాన్ని కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో జస్టిస్ యశ్వంత్ పిటీషన్ దాఖలు చేశారు. జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై వాదనలు చేపట్టింది. అయితే జనవరి 8వ తేదీన తమ తీర్పును కోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది మార్చి 14వ తేదీన జస్టిస్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరగ్గా ఆ మంటల్ని ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది భారీ మొత్తంలో కాలిన నగదును స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆయన అవినీతికి పాల్పడి అక్రమంగా ఆర్జించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను జస్టిస్ వర్మ ఖండించారు. ఆ ఘటన తర్వాత ఢిల్లీ హైకోర్టు నుంచి ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. తదుపరి చర్యలు తీసుకునేవరకు న్యాయమూర్తి బాధ్యతలు చేపట్టవద్దు అని ఆదేశించారు. మాజీ సీజేఐ సంజీవ్ ఖన్నా ఈ కేసులో ఇన్‌హౌజ్ దర్యాప్తునకు ఆదేశించారు.

# నా కొడుక్కి కారుణ్య మరణం ప్రసాదించండి!

## ఢిల్లీకి చెందిన మాతృమూర్తి సుప్రీంకు విన్నపం



**న్యూఢిల్లీ, జనవరి 16:** పదమూడేళ్లుగా అటు బతకలేక, ఇటు ప్రాణంపోక మంచానికే పరిమితమైన తన కొడుకును కారుణ్య మరణానికి అనుమతించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన హరీశ్ రాణా తల్లిదండ్రులు చేసిన అభ్యర్థనపై నేడు (గురువారం) సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ తీర్పు 2018లో నిష్క్రియ కారుణ్య మరణం జీవనాధార చికిత్సను తొలగించడం చట్టబద్ధమైన తర్వాత దేశంలోనే అత్యంత కీలకమైన మైలురాయి కానుంది. 2013 ఆగస్టు 20న చండీగఢ్ యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న హరీశ్ రాణా తన పీజీ హాస్టల్ నాలుగో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయమై 100 శాతం అశక్తుడిగా మారాడు. అప్పటి నుంచి హరీశ్ కళ్లు తెరవలేదు, అవయవాలు కదపలేదు. కేవలం ట్యూబ్‌ల ద్వారా శ్వాస పీలుస్తూ, ఆహారం తీసుకుంటూ జీవచ్ఛవంలా పడి ఉన్నాడు. కొడుకు చికిత్స కోసం ఆ తల్లిదండ్రులు తమ ఇల్లు అమ్ముకుని ఆర్థికంగా చితికిపోయారు. హరీశ్‌ను ఇలాంటి నరకప్రాయమైన స్థితి నుంచి విముక్తుడిని చేయాలని అతడి తల్లిదండ్రులు 2024లో మొదట ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, హరీశ్ వెంటిలేటర్ మీద లేడనే కారణంతో అప్పట్లో కోర్టు అనుమతి నిరాకరించింది. ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజాగా పరిస్థితిని సమీక్షించిన న్యాయస్థానం ఇద్దరు సభ్యుల మెడికల్ బోర్డును ఏర్పాటు చేసింది. హరీశ్ కోలుకునే అవకాశం లేదని, అతడి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని బోర్డు నివేదిక ఇచ్చింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం హరీశ్ తల్లిదండ్రులతో స్వయంగా మాట్లాడింది. "ఈ బాలుడిని ఇలాంటి స్థితిలో ఉంచలేం" అని కోర్టు వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌ను తొలగించి, హరీష్‌కు గౌరవప్రదంగా కన్నుమూసే హక్కును కల్పిస్తుందా లేదా అన్నది ఇప్పుడు యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అరుణా షాన్‌బాగ్ కేసులో 2011లో సుప్రీంకోర్టు మొదటిసారి కారుణ్య మరణంపై చర్చ ప్రారంభించింది. 2018లో గౌరవప్రదంగా మరణించడం కూడా జీవించే హక్కులో భాగమే అని తీర్పునిస్తూ పాసివ్ యూథనేసియాను చట్టబద్ధం చేసింది.

# సంక్షిప్తంగా..

## ఆ అబద్ధాలు ఆపితేనే పాక్‌కు మంచిది: భారత్




**ఇస్లామాబాద్, జనవరి 16:** అంతర్జాతీయ వేదిక మీద భారత్‌పై నిందలు వేయాలని ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి సమావేశంలో జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన దాయాది దేశానికి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. ఐరాస సమావేశంలో పాకిస్థాన్ శాశ్వత రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ జమ్మూకాశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా.. అతడి ఆరోపణలను భారత శాశ్వత మిషన్ కౌన్సిలర్ ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ ఖండించారు. తన అసత్య వాదనలు, విభజన అజెండాతో పాక్ అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు.

## ఇరాన్ చెరలో భారత్ నావికులు



**టెహ్రాన్, జనవరి 16:** భారత్‌కు చెందిన 16 మంది నావికులు గత నెల ఇరాన్‌లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వీరిని అక్కడి భద్రతా సిబ్బంది అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో బాధిత కుటుంబీకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నావికులను సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈ అంశానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. యుఎఇలోని దిబ్బా పోర్టు సమీపంలో అంతర్జాతీయ జలాల్లో వెళ్తున్న వాలియంట్ రోర్ అనే నౌకను ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ గతేడాది డిసెంబరు 8న వెంబడించారు. ఆ నౌకలో 6 వేల మెట్రిక్ టన్నుల ఇంధనం స్మగ్లింగ్ చేస్తోందని ఆరోపిస్తూ.. అందులో ఉన్న సిబ్బందిని నిర్బంధించారు. ఆ సమయంలో నౌకలో 18 మంది నావికులు ఉండగా వారిలో 16 మంది భారతీయులున్నట్లు సమాచారం.

## యుపి మాజీసిఎం రబ్రీదేవి పిటిషన్‌పై సిబిఐకి హైకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 16:** ఐఆర్సీటీసీ స్కామ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీదేవీ వేసిన పిటీషన్ అంశంలో ఢిల్లీ హైకోర్టు ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో వివరణ ఇవ్వాలని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ సీబీఐకి నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసును మళ్లీ జనవరి 19వ తేదీన విచారించనున్నారు. ఐఆర్సీటీసీ స్కామ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ కూడా ఇదే తరహా పిటీషన్లు దాఖలు చేశారు. 2204 నుంచి 2009 నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్సీటీసీ కుంభకోణం జరిగింది. అక్రమ రీతిలో రాంచీ, పూరి రైల్వే హోటళ్లను కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో 2025 అక్టోబర్ 13వ తేదీన లాలూ, రబ్రీదేవీ, తేజస్వి యాదవ్‌తో పాటు 11 మందిపై అభియోగాలు నమోదు చేశారు.

## భారతీయ ఔషధాలవైపే మొగ్గు చూపుతున్న అఫ్ఘానీయులు

**కాబూల్, జనవరి 16:** ఆఫ్ఘనిస్థాన్ ఔషధ మార్కెట్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాకిస్థాన్ ఆధిపత్యానికి తెరపడుతోంది. గతంలో ఆఫ్ఘన్ మార్కెట్‌లో 70 శాతం వాటా కలిగిన పాక్ మందుల స్థానాన్ని ఇప్పుడు భారతీయ ఔషధాలు వేగంగా భర్తీ చేస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వానికి, పాకిస్థాన్‌కు మధ్య సరిహద్దు వివాదాలు ముదరడం అదే సమయంలో భారత మందులు నాణ్యతతో పాటు చౌకగా లభిస్తుండటంతో ఆఫ్ఘన్ ప్రజలు భారత్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు పాకిస్థాన్ లేదా టర్కీ నుంచి వచ్చే పారాసిటమాల్ వంటి సాధారణ మాత్రల కోసం 40 ఆఫ్ఘనీలు ఖర్చు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు అవే మందులు భారత కంపెనీల నుంచి కేవలం 10 ఆఫ్ఘనీలకే అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. కేవలం ధర మాత్రమే కాకుండా, భారతీయ మందులు త్వరగా పనిచేస్తున్నాయనే నమ్మకం స్థానిక ప్రజల్లో పెరగడం పాకిస్థాన్‌కు పెద్ద దెబ్బగా మారింది.

17Pg6exHMNWJQE.qxd:17Pg6exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1





## అమరావతి రెండో దశ పూలింగ్
# ఒకే చోట లేఅవుట్

● రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయం ● నిపుణులతో సమాలోచనలు

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా రెండోదశలో 20,494 ఎకరాలు తీసుకుంటున్న ప్రభుత్వం అక్కడ భూములిచ్చే రైతులకు ఒకచోట లేఅవుట్ వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే అంచనాకు వచ్చినా ఎలా చేస్తే బావుంటుందనే అంశంపై మరింత సమాలోచనలు చేయాలని అనుకున్నారు. గత పూలింగు సమయంలో చేసిన లేఅవుట్ వల్ల ప్రభుత్వానికి అందాల్సిన ల్యాండ్ పార్సిల్స్ వేర్వేరు ప్రాంతాల్లో రావడంతో వాటిని కేటాయించాలన్నా ఇబ్బందికరంగా ఉందని నిపుణులు తెలిపినట్లు తెలిసింది. వేర్వేరు లేఅవుట్లు ఉండటంతో వాటన్నికి వేర్వేరుగా సదుపాయాల కల్పన చేయాల్సి ఉండటం కూడా పెద్ద ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత భూ సమీకరణ ప్రాంతంలో ఒకచోట లేఅవుట్ వేసి రైతులకు భూములు అప్పగించాలని అనుకున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలకు ఒకచోట, తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామాలకు ఒకచోట ఇవ్వాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. దానిపైనా ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. లేదా ఏడు గ్రామాలకు ఒకచోట ఇవ్వాలా అనేది మరో ప్రతిపాదనా ఉంది. దీనిలోనూ తుళ్లూరు మండల పరిధిలో ఉన్న మూడు గ్రామాలకు కొత్తగా లేఅవుట్ వేయాలా. లేక గతంలో ప్రభుత్వానికి సంక్రమించిన భూముల్లో ప్లాట్లు కేటాయించాలా అనేది కూడా మరొక ప్రతిపాదనగా ఉంది. ఇటీవల రైతులు కూడా ఇదే అంశాన్ని కాంపిటెంట్ అథారిటీల ముందుంచారు. వారు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోని నేపథ్యంలో ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని దిగువస్థాయి అధికారులకు సమాచారం అందించారు. ఒకేచోట ప్లాట్లు వేసి ఇవ్వడం ద్వారా ప్రభుతానికి సంక్రమించే భూములు ఒకేచోట వస్తాయని, ప్రాజెక్టులకు, వేర్వేరు సంస్థలకు కేటాయించేందుకు వీలుగా ఉంటుందని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. రెండోదశ ల్యాండ్ పూలింగు ఏరియాలో అమరావతి గ్రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులు చేపట్టనున్నారు. దీనిలో రైల్వేలైన్లు, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్‌రింగురోడ్డు, స్మార్ట్ ఇండిస్ట్రీస్ వంటివి రెండోదశ పూలింగు ఏరియాలో చేపట్టనున్నారు. మూలపాడు వద్ద కట్టే వంతెన కూడా దాదాపు రెండోదశ పూలింగు ఏరియాలోకే వస్తుంది. దీంతో ఈ ప్రాంతానికి ప్రాధాన్యత ఏర్పడింది. మరో నెలరోజుల్లోపు పూలింగు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈలోపే దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం పూలింగు కింద తీసుకునే భూమిలో 30 శాతం రోడ్లు, సదుపాయాలకు కేటాయిస్తారు. పార్కులు, ఆటస్థలాలు, ఓపెన్ స్పేస్‌కు 10 శాతం, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఐదుశాతం, అఫర్డబుల్ హౌసింగ్‌కు ఐదు శాతం కేటాయిస్తారు. మిగిలిన భూమిలో రైతుల వాటాపోను మిలిగినది ప్రభుత్వపరం అవుతుంది. ఇందులో మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు 26 సెంట్ల భూమి వరకూ వెళుతుంది. జరీబులో రైతులకు 30 సెంట్ల భూమి వస్తుంది. అసైన్డ్ రైతులకు కేటగిరీ వన్ వారికి 26 సెంట్లు వస్తుంది. మిగిలిన వారికి వారి కేటగిరీని బట్టి తగ్గుతూ ఉంటుంది.

# అందరికీ ఆరోగ్యం అదే సంజీవని లక్ష్యం

● ఏడాదిలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ● నీవా నుండి కల్యాణి డ్యామ్ నీటి తరలింపు ● సిఎం చంద్రబాబు

చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: అందరికీ ఆరోగ్యం అదే సంజీవని లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, శేషాపురం పంచాయతీ, నారావారిపల్లెకు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి నాలుగు రోజులు సొంతూరు పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను ముగించుకున్న ముఖ్యమంత్రి గురువారం తమ నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా, ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేయనున్నట్లు తెలిపారు. కుప్పంలో సంజీవని పథకం విజయవంతం అయ్యిందన్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో అమలవుతున్న ఈ పథకాన్ని ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ నిర్మించాలని అన్నారు. ఇందుకు దోహదపడే ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా చెత్తను సేకరించి పోగుచేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన చెత్తలో తడి చెత్త నుండి ఎరువులు, పొడి చెత్త వ్యర్థాలను వనరులుగా మార్చి (సేకరించడం, తయారు చేయడం, పార వేయడం) ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశ పెట్టడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం భూ సమస్యలను సృష్టించడంతో పాటు ఇష్టం లేని వారి భూములను 22ఏలో పెట్టారని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా 2027 నాటికి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఇందు కోసం జాయింట్ కలెక్టర్లు ఏడాది పొడవునా రెవెన్యూ సమస్యలపై పనిచేస్తారని అన్నారు. ఏడాది కాలాన్ని లక్ష్యంగా చేసుకుని పూర్తి స్థాయిలో భూములను సర్వే చేయించి క్యూఆర్ కోడ్‌తో పాస్‌బుక్‌లు ఇస్తామన్నారు. సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు వచ్చినప్పటికీ సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గలేదన్నారు. ఇందుకు పి4 మార్గదర్శి, బంగారు కుటుంబాలు వ్యవస్థ ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగితేనే అభివృద్ధి చెందినట్లు అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించే ప్రక్రియలో చిత్తూరుకు నీటిని తరలిస్తున్న నీవా నుండి రూ.126 కోట్లతో పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు వెళ్ళడించారు.

ముందుగా మూలపల్లి చెరువుతో పాటు మరో నాలుగు చెరువులను నింపుతూ కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించనున్నట్లు తెలిపారు. తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయనీ, రైతులు ఆర్థికంగా బలోపేతం కాగలరన్నారు. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లు చెల్లించి వారిలో సంతోషాలను నింపామని అన్నారు. కేంద్రం ప్రకటించిన 2047 వికసిత్ భారత్ అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించుకుని 2029, 2039కి లక్ష్యాలను నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. గత ఏడాది స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామనీ ఇందులో ఏ.రంగంపేట, కందులవారిపల్లె, చిన్నరామాపురం 3 పంచాయతీలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల తలసరి ఆదాయం 20 శాతం పెరిగినట్లు తెలిపారు. స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని నియమించి మరుగుదొడ్లు, దీపం కనెక్షన్లు, పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని వారిని గుర్తించామని, స్థలం వున్నప్పటికీ ఇల్లువారు వున్నారని అన్నారు.

ఈ ఏడాది అందరికీ సొంతింటి కల సాకారం చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ నీటి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ప్రస్తుతం స్వర్ణ కుప్పం, స్వర్ణ నారావారిపల్లి తరహాలో చంద్రగిరి మండలాన్ని యూనిట్ తీసుకుని స్వర్ణ చంద్రగిరి మండలంగా అభివృద్ధి ప్రణాళికలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఈ ప్రాంత నిరుద్యోగ యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు నారావారిపల్లెలో ఒక సెంటర్‌ను ప్రారంభించామన్నారు. మేనేజ్‌మెంట్ స్కిల్స్ పెంపొందించడానికి ఈ సెంటర్ దోహదపడగలదన్నారు. ఏ.రంగంపేట హైస్కూల్, జూనియర్ కళాశాల కేంద్రంగా విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేర్ అండ్ గ్రో కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏళ్ళ తరబడి ఇబ్బంది పడుతున్న శెట్టిపల్లి ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. పర్యాటకంగా తిరుపతి, తిరుపతి రూరల్ ప్రాంతాలలో హోం స్టేలకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి చెరువులకు, విజయవాడ కెనాల్స్‌కు, విశాఖ బీచ్‌కు ప్రసిద్ధి అన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా అవతరిస్తుందన్నారు. తిరుపతి, విశాఖ, అమరావతిలను మెగా సిటీలు తీర్చిదిద్దుతామన్నారు.

# కనుమ రైతు జీవన విధానంలో ప్రత్యేక స్థానం: సిఎం

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: కనుమ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా వచ్చే కనుమ అనేది రైతు జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగిన పండుగ అని ఆయన పేర్కొన్నారు. తమ వ్యవసాయానికి సహకరిస్తున్న పశువుల పట్ల కృతజ్ఞత వ్యక్తపరచే రోజు కనుమ అని తెలిపారు. రైతు శ్రమ వెనుక పశువుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్న చంద్రబాబు, వాటిని గౌరవించడం మన సంస్కృతిలోని గొప్ప సంప్రదాయమని అన్నారు. ఈ విలువలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదేనని సూచించారు. మూగజీవాలను కంటికి రెప్పలా చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని గుర్తుచేశారు. ప్రకృతిని గౌరవిస్తే ప్రకృతి కూడా మనపై కరుణ చూపుతుందని సిఎం తన సందేశంలో తెలిపారు. పశుపక్ష్యాదుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత నిలుస్తుందని, అప్పుడు వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. పశువులకు సరైన మేత అందేలా చూడటం, వాటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించటం విషయంలో ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కనుమ పండుగ రైతుల ఇళ్లలో సంతోషం, సంపద, పాడిపంటలు నింపాలని ముఖ్యమంత్రి కోరారు.



## రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



విజయవాడ. జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని వారికి స్పష్టం చేశామని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడి.. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని రైతులకు సూచించినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మానిటరింగ్ చేసుకోవాలని వారికి తెలిపానని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలోని మందడం గ్రామంలో ఎమ్మెల్యే సుజనా చౌదరితో రైతులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుజనా చౌదరి దృష్టికి రైతులు.. తమ సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కాకుండా రైతులు తరఫున నలుగురు ప్రతినిధులను ఎంపిక చేసుకోవాలని వారికి వివరించానన్నారు. సమస్యలపై అర్జీల స్టేటస్, ట్రాకింగ్ కోసం అవసరమైతే తన తరఫున సాఫ్ట్‌వేర్ మెకానిజాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చానని పేర్కొన్నారు. ఇక స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అందరూ సమర్థవంతమైన నాయకులేనని గుర్తు చేశారు. వారితో సమన్వయంతో ముందుకు సాగాలంటూ ఈ సందర్భంగా రైతులకు స్పష్టం చేశారు. అమరావతి రాజధాని చట్టం అవుతుందని.. దానికి సంబంధించిన సాంకేతిక అంశాలు ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిని కేంద్రం కచ్చితంగా చట్టం చేస్తుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోతమ సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. కొందరు అధికారుల తీరు వల్ల తమ సమస్యలు జటిలమవుతున్నాయని ఆయన ఎదుట రైతులు తమ ఆవేదన వెళ్లగక్కారు. కొందరు రైతుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే.. అందరికీ సమస్యలు ఉన్నట్లుగా ప్రజల్లోకి వెళ్తుందంటూ సుజనా చౌదరి దృష్టికి రాజధాని ప్రాంతంలోని మహిళలు తీసుకు వెళ్లారు. అధికారుల తీరు వల్ల గతంలో 14 అంశాలకు సంబంధించి సమస్యలుంటే.. అవి నేడు 20 అంశాలను దాటాయని సుజనా చౌదరికి సోదాహరణగా రైతులు వివరించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి రైతులకు కీలక సూచనలు చేశారు.



# కాళ్లు దువ్విన కోళ్లు

## కొందరికి మోదం, కొందరికి ఖేదం
## హుషారుగా సాగిన పొట్టేల పందాలు
## చేతులు మారిన రూ.కోట్లు

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో పలుచోట్ల జోరుగా పందెం కోళ్లు కాళ్లు దువ్వాయి. పెద్ద పెద్ద బరుల్లో నువ్వా? నేనా? అన్నట్టు హోరాహోరీగా తలపడ్డాయి. అర్ధరాత్రి వేళల్లోనూ ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో పందేలు సాగాయి. వీటిని చూసేందుకు జనం ఇతర రాష్ట్రాల నుంచీ భారీగా తరలివచ్చారు. ఎక్కడెక్కడ నుంచో పందెంరాయళ్లు, జూదగాళ్లు విచ్చేశారు. భారీగా నగదు చేతులు మారింది. గోదావరి జిల్లాల్లో కోడిపందేల బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజకవర్గ పరిధిలో కోడి పందాలు, జూదం జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలు వేసేందుకు పందెం రాయుళ్ళు బరులకు క్యూకట్టగా, కోడి పందేలను మించి జూద క్రీడలు జోరుగా సాగాయి. ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలోని మీర్జాపురంలో మినీ స్టేడియంను తలపించేలా బరిని ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారాయి. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. పురుషులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలను కోడిపందేలను చూడటానికి ఆసక్తి కనబరిచారు. సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కోడిపందేలు పలుచోట్ల ఉత్సాహంగా సాగా యి.

సంప్రదాయ కోడిపందేలతో విజయవాడ పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. ఈసారి నగర పరిసర ప్రాంతాల్లోనూ పెద్ద ఎత్తున బరులు ఏర్పాటు చేశారు. వందల ఎకరాల విస్తీర్ణంలో పెద్ద ఎత్తున ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి రాత్రివేళ సైతం పోటాపోటీగా కోళ్ల పందేలు నిర్వహించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, సహా పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షి ంచారు. తెలంగాణ వాసులు కుటుంబాలతో సహా తరలి వచ్చారు. అతిథుల కోసం నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

రావులపాలెంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, జనసేన నేత బండారు శ్రీనివాస్ పందేలను తిలకించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఏలూరు జిల్లా వీరవాసరం మండలం నవుదూరు బరి తిరునాళ్లను తలపించింది. బరి చుట్టూ పెద్ద సంఖ్యలో కార్ల బారులు కనిపించాయి. ఇక్కడ పందేల్లో నగదు పెద్ద సంఖ్యలో చేతులు మారింది.

### కోటికిపైగా పందెం గెలిచిన గోదావరి కోడి

పశ్చిమగోదావరి జిల్లాలో బరిలో నిలిచిన ఓ కోడి తన యజమానిని కోటీశ్వరున్ని చేసింది. ఆరు నెలల పాటు బలవర్ధకమైన ఆహారం పెట్టి పోషించి నమ్మకంలో బరిలో నిలపగా ప్రత్యర్థిపై కత్తులు దూసింది. ఆసక్తికరంగా సాగిన పోరాటంలో విజేతగా నిలిచింది. తాడేపల్లిగూడెంలోని పైబోయిన వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరిలో ఈ ఘటన జరిగింది. గుడివాడకు చెందిన ప్రభాకర్‌కు చెందిన సేతువ రకం కోడి రాజమండ్రికి చెందిన రమేష్ దేగ రకం కోడితో తలపడింది. హోరాహోరీ పోటీలో రమేష్‌కు చెందిన కోడి గెలిచి తన యజమానికి అక్షరాల కోటి 53 లక్షల రూపాయలు తెచ్చి పెట్టింది. కంటికిరెప్పలా కాపాడుకున్న తన కోడి సాధించిన విజయంతో ఆ యజమాని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బరిలో విజేతగా నిలిచిన అతన్ని స్థానికులు స్నేహితులు భుజాన ఎత్తుకుని కేకలు వేస్తూ అభినందించారు.

### జోరుగా సాగిన పొట్టేళ్ళ పందాలు

రాష్ట్రంలో సంక్రాంతి సంబరాల్లో కోడి పందేలు, గుండాటలు, జూదం వీటితో పాటు పొట్టేళ్ల పందాలు వంటి క్రీడలు జోరుగా సాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ. చందర్లపాడు, ఉమ్మడి గుంటూరు జిల్లా కోసూరు ప్రాంత ఏటిపట్టు గ్రామాల్లో బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్ల వారిపాలెంలో పొట్టేళ్ల పందాలు జోరుగా సాగాయి. ప్రేక్షకుల ఈలలు, కేరింతల నడుమ ఈ పందాలు రసవత్తరంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు ఈ పోటీల్లో పాల్గొని ప్రత్యేకమైన బహుమతులను గెలుచుకున్నాయి. ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దయెత్తున రైతులు, క్రీడాభిమానులు గుంపులు గుంపులుగా తరలివచ్చారు. సమీప ప్రాంత ప్రజలు అనేక మంది తరలి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలు అంతరించిపోకుండా వీటిని సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## కన్నుల పండువగా గిరి ప్రదక్షిణం

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ధనుర్మాసం చివరి రోజు స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణం కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే తమ వివాహానికి 'రమ్మని' పిలుపుగా అభివర్ణిస్తారు. ఈ మహోత్సవాన్ని ఆలయం తరఫున కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవం ప్రారంభంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాథ్, ఇఓ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి వెంటరాగా కన్నుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే, చైర్మన్ చెరో వైపు స్వామి అమ్మవార్లను మోసుకుంంటూ అలంకార మండపం వరకు వచ్చారు. అక్కడ నుంచి బోయిలు స్వామి అమ్మవార్లను గిరిప్రదక్షిణకు సాగించారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామానికి చెందిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి కూడా వేరుగా మరో పల్లకిలో నీలకంఠేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే 'పార్వతీ పరమేశ్వరులు కల్యాణానికి' పిలుపుగా అభివర్ణిస్తారు. తరువాత నిర్వహించే గిరిప్రదక్షిణ వచ్చిన అతిథుల్ని మళ్ళీ తమ స్వస్థానాలకు చేర్చేదే అని చెబుతారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ పాలకులు, అధికారుల పర్యవేక్షణలో అంగరంగవైభవంగా సాగింది. మార్గంలో విశేష సంఖ్యలో స్వామి అమ్మవార్లకు పూజలు, హారతులిచ్చారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంతా ఆన్‌లైన్



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇకపై నగదు రాహిత్య పాలనకు శ్రీకారం చుట్టినట్లు శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రూ.1.4కోట్లతో ఏర్పాటు చేసిన 8 కౌంటర్లను ప్రారంభించారు. ఇక మీదట పట్టణం నుంచి వచ్చే భక్తులకు అన్ని రకాల పూజలు, అభిషేకాలు, రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు ఒకే చోట లభించేటట్టు ఇక్కడ భక్తులు కూర్చొటానికి సకల సదుపాయాలు కల్పించారు. ఈ కౌంటర్లలో ఒక దానిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, మరో కౌంటర్‌ను ధర్మకర్తలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో నగదురహిత లావాదేవీలకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఇక మీదట ఎవ్వరూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి నగదు లేకుండా వచ్చి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఏ టిక్కెట్టు ఆయినా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంతేకాక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లును ఒకే చోట జారికి చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం సన్నిధివీధి, సువర్ణముఖి నది, టూరిస్టు బస్టాండు పరిసరాల్లో పార్కింగ్ చేయటం వల్ల కొంత ఇబ్బందిగా మారిందని అయితే రాబోవు రోజుల్లో ఈ సమస్యను అధిగమించుటకు సన్నిధివీధి నుంచి 40అడుగుల రోడ్డును ఏర్పాటు చేయనున్నట్లు ఇందుకు అడ్డంకిగా ఉన్న లాడ్జిని శివరాత్రి లోపల తొలగిస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాద్, వైశాలి, దండి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. ఇఓ డి.బాపిరెడ్డి ఏర్పట్లును పర్యవేక్షించారు.



మోటారు సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న వాహన తనిఖీ అధికారి పూర్ణిమ

## హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలో భారీ మోటారుసైకిల్ ర్యాలీని నిర్వహించారు. శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన, హెల్మెట్ ధరించుదాం - ప్రాణాలు కాపాడుకుందాం అంటూ ర్యాలీలో పాల్గొన్న వాహనదారులు నినాదాలు చేసారు. ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం, నుంచి రైతు పేట , సీఎం రోడ్డు, గాంధీ సెంటర్ మీదుగా హెల్మెట్ ధరించిన బైకర్స్‌తో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఆర్టీవో ఈ సందర్భంగాఁ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్ల ప్రాణ రక్షణ జరుగుతుందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారియం. పూర్ణిమ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు.

ట్రాఫిక్ లైట్లు, సిగ్నల్స్ అనుసరించాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ బుక్ తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , పరిపాలన అధికారి ప్రభాకర లింగం, శ్రీ రామ్ డ్రైవింగ్ స్కూల్ ప్రెసిడెంట్ రామారావు, హోండా, సుజుకి, హీరో, బజాజ్, యమహా మోటార్ వాహన డీలర్లు, బోస్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ పాదయాత్ర

● 2027లో పార్టీ ప్లీనరీ అనంతరం ప్రారంభం ● మాజీ మంత్రి పేర్నినాని వెల్లడి

విజయవాడ. జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సీఎం వైఎస్ జగన్ మళ్ళీ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మీడి యాతో ఈ విషయమై మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ పార్టీ అధినేత జగన్ అనుసరించబోయే వ్యూహాన్ని వెల్లడిం చారు. 2027లో పార్టీ ప్లీనరీ సమావేశం ముగిసిన వెంటనే జగన్ రాష్ట్రవ్యాప్తంగా భారీ పాదయాత్ర చేపడతారని ఆయన స్పష్టం చేశారు. 2029 ఎన్నికలు ఒక ఖిటగ్ ఆఫ్ వార్‌ఖ (బలప్రదర్శన) లాంటివని, దానికి సిద్ధమయ్యేందుకే ఈ పాదయాత్ర అని ఆయన వివరించారు.2019 ఎన్నికలకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర, నవరత్నాలు అనే శక్తివంతమైన మేనిఫెస్టో రూపకల్పనకు ఎలా దోహదపడిందో గుర్తుచేస్తూ, రాబోయే పాదయాత్ర ఉద్దేశాన్ని పేర్ని నాని వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమాజంలో వచ్చిన మార్పులు, ప్రజలు ఎదుర్కొంటున్న కొత్త సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే జగన్ మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారని తెలిపారు. కాలంతో పాటు ప్రజల సమస్యలు మారుతుం టాయని, వాటిని నేరుగా చూసి అర్థం చేసుకు న్నప్పుడే ఒక నాయకుడు సరైన పరిష్కారాలు చూపగలడని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర ద్వారా ప్రజల "హృదయాలను, హృదయ స్పందనను" తాకడమే జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత అధికార కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం కూడా 2029 రోడ్‌మ్యాప్‌లో ఒక ముఖ్యమైన భాగం గా పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంపైనే దృష్టి పెట్టిందని, ఈ సమయంలో వైసీపీ సోషల్ మీడియా విభాగం కొంత నిష్క్రియాత్మకంగా మారిందని నాని తెలిపారు. ఇదే అదునుగా ప్రత్యర్థి మీడియా వర్గాలు తమపై విష ప్రచారం చేశాయని, అది కూడా ఓటమికి ఒక కారణమని విశ్లేషించారు. అందుకే ఇప్పుడు కూలీల నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల వరకు పార్టీ మద్దతుదారు లందరినీ తిరిగి యాక్టివేట్ చేసి, డిజిటల్ వేదికలపై ప్రభుత్వ వాదనలను దూకుడుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూనే, 2024 ఎన్నికల ఓటమికి దారితీసిన పాలనాపరమైన లోపాలను పేర్ని నాని నిక్కచ్చిగా అంగీకరించారు. ముఖ్యంగా, ఎమ్మెల్యేల పనితీరుకు మద్దతు ఇచ్చేలా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని (సీఎంఓ) జగన్ నిర్వహించడంలో పర్యవేక్షణా పరమైన వైఫల్యం ఉందని ఒప్పుకున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 17, జనవరి 2026


# నర్సీపట్నంలో వైభవంగా 'మకరజ్యోతి' వేడుకలు

## ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు -కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో







**నర్సీపట్నం, జనవరి 16, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో మకరజ్యోతి మహోత్సవాలు రెండో రోజు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి రథయాత్ర ఐదు రోడ్ల జంక్షన్, కృష్ణ బజార్ మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కోలాటాల నడుమ కోలాహలంగా సాగింది. వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు దంపతులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో పాల్గొని రథయాత్రలో అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు. స్థానిక స్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో కోటి, మనో తమ పాటలతో అలరించారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే యూపీ అడిషనల్ డిజి సత్యనారాయణ, సత్యసాయి జిల్లా జేసీ భరద్వాజ్, గాయకుడు ధీరజ్‌లను కూడా గౌరవించుకున్నారు. తెలుగు మహాసభల విజయవంతమైన నిర్వహణకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులను గజల్ శ్రీనివాస్ బృందం గజమాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 1983 నుంచి స్వర్గీయ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక వేడుకలు నిరంతరాయంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఏటా సంక్రాంతి వేళ స్థానిక కళాకారులను, ఉన్నత స్థాయి అధికారులను సన్మానించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం (జనవరి 16) రాత్రి 'పండు మాస్టర్ల కొరియోగ్రఫీలో జబర్దస్త్, ఢీ షో కళాకారులతో 'డాన్స్ బేబీ డాన్స' కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ రాజేష్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి బిజెపి జనసేన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకల్లో గిరిజన కుటుంబాల మధ్య హోం మంత్రి అనిత..

## మంత్రికి ఘన స్వాగతం పలికిన గిరిపుత్రులు.. మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం.. పిల్లలు చక్కగా చదువుకుని, మంచి ఉద్యోగాలు సాధించాలి ! అణుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: మంత్రి "అనిత"



8లో

# 'పట్నం'.. 'పల్లె'కు పోయింది..

## పల్లెల్లో పట్నం వాసులు -మూత పడ్డ దుకాణాలు -నిర్మానుష్యంగా రోడ్లు





**విశాఖపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పట్నం వాసులు తమ సొంత గ్రామాలకు వెళ్లి పోవడంతో నగర రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. సాగర్ తీరంలో కూడా పెద్దగా జనం కనిపించలేదు. పట్టణవాసులు పల్లె బాట పట్టారు. సంక్రాంతి సందర్భంగా తమ సొంత ఊర్లు పెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నారు. పండగ వారం రోజులు ముందు నుండే తమ పెద్దలకు, బంధువులకు కొత్త బట్టలు కొనేందుకు బట్టల దుకాణాలు కోలాహాలంగా మారాయి. తమ సొంత ఊరికి వెళ్లి బంధుమిత్రులు ఆనందంగా గడిపేందుకు ప్రయత్నిస్తారు. ఎక్కడ ఏ రాష్ట్రంలో ఉన్న దేశంలో ఉన్న సంక్రాంతి పండగకు తమ సొంత ఊరు చేరుకొని అందర్నీ కలుసుకుని పెద్దలను తలుచుకుంటూ పండగను ఘనంగా చేసుకుంటారు. దీంతో నగరం అంతా ఒక్కసారిగా ఖాళీ అయిపోయింది. దుకాణాల సైతం మూతపడ్డాయి. బస్సులు రైళ్లు కూడా రద్దీగా మారాయి. వీటితోపాటు సొంత వాహనాల్లో కూడా పల్లెకు బయలుదేరారు.

# కన్నుల పండువగా 'గజేంద్ర

## రామావతారంలో భక్తులకు అభయమిచ్చిన సింహాద్రినాథుడు



**గోపాలపట్నం, జనవరి 16 ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం 'గజేంద్ర మోక్షం' ఘట్టం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఉత్సవం కోసం స్వామివారు 'రామావతారం'లో అలంకృతులై భక్తులకు దర్శనమిచ్చారు. కొండపై నుండి మెట్ల మార్గం ద్వారా తొలి పవంచా మీదుగా, మంగళ వాయిద్యాలు, నాదస్వరాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారి ఊరేగింపు అట్టహాసంగా సాగింది. కళాకారుల కోలాటాలు, నృత్య ప్రదర్శనల మధ్య స్వామివారు కొండ దిగువన ఉన్న పూల తోట ఉద్యానవనంకు వేంచేశారు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్ పర్యవేక్షణలో 8వ పేజీలో



# నర్సీపట్నంలో ఘనంగా ముగిసిన సంక్రాంతి కబడ్డీ పోటీలు

## విజేతగా నిలిచిన సిద్ధి హనుమాన్ 'డి' జట్టు -బహుమతులు ప్రదానం చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు - నర్సీపట్నం క్రీడా హబ్‌గా మారుస్తాం: స్పీకర్ అయ్యన్న



**విశాఖపట్నం, జనవరి 16 ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నర్సీపట్నంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. స్థానిక వెలమవీధి కమిటీ ఆధ్వర్యంలో, కీ.శే. రుత్తల లచ్చపాత్రుడు జ్ఞాపకార్థం పోలీస్ బ్యారెక్స్ మైదానంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్‌తో కలిసి ఆసక్తిగా తిలకించారు. తుది పోరులో నర్సీపట్నం సిద్ధి హనుమాన్ 'ఎ', 'డి' జట్లు హోరాహోరీగా తలపడగా, ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో సిద్ధి హనుమాన్ 'డి' జట్టు విజయం సాధించింది. అనంతరం విజేతలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.20,000, ద్వితీయ బహుమతిగా 8వ పేజీలో

# నేత్రపర్వంగా ఉపమాక వెంకన్న గిరిప్రదక్షిణోత్సవం

## కొనసాగిన తీర్థం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు.! -రాజాధిరాజుగా విశిష్ట అలంకరణ

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**

మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణోత్సవం కనుమ పండుగ రోజైన శుక్రవారం సాయంత్రం నేత్రప ర్వంగా సాగింది. పుణ్యకోటి వాహనంపై రాజాధిరాజుగా ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు స్వామి వారిని ఎంతో అద్భుతంగా అలంకరించారు. అనంతరం స్వామివారి కొండ చుట్టూ భక్తుల సమక్షంలో గిరి ప్రదక్షిణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజాధిరాజ అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారిని దర్శిం చుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఉపమాక తరలివచ్చారు. గిరిప్రదక్షిణోత్సవం అనంతరం బంధుర సరస్సు వద్ద వున్న పుష్కరిణి వద్దకు స్వామివారిని తీసుకెళ్లి అక్కడ అర్చకులు ప్రత్యేక పూజలు చే శారు. గజేంద్రమోక్షంలో భాగంగా కరి-మకరి సంవాదం చేశారు. అనంతరం రాత్రి 10 గంటలకు తిరువీధి సేవ జరిగింది. రాజాధిరాజుగా పుణ్యకోటి వాహనంపై మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉపమాక గ్రామంలో భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఉపమాక గ్రామంలో జాతర జరిగింది. భక్తులు వేలాదిగా తరలివచ్చారు. సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో ఎస్సైలు సన్నిబాబు సాహిబ్ అంజుమ లు ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.



## సంక్రాంతి వేడుకల్లో గిరిజన కుటుంబాల మధ్య హెూం మంత్రి అనిత..

నక్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకుకు హెూంమంత్రి అనిత వస్తున్నారని తెలియడంతో గిరిజన మహిళలు పూల పూలమాల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత అణుకులోని పరిదేశమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులతో ఎంతో ఆత్మీయంగా మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు."అనితమ్మ మా గుండె", "అనితమ్మ మా గ్రామానికి రావడం మాకు పెద్ద పండుగ" అంటూ అణుకు వాసులు మంత్రిపై తమ ప్రేమాభిమానాలను చూపించారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ప్రాణాలు కోల్పోయామని పేర్కొంటూ, రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన మంత్రి అనిత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించి, వారికి పుస్తకాలు పంపిణీ చేయగా, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించి, గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు నిఖిల్, కుమార్తె రేష్మిత శ్రీ కూడా పాల్గొన్నారు. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను మంత్రి కుమారుడు నిఖిల్ అందజేశారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి బహూకరించారు. అణుకు చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాన్ని మంత్రి అభినందించగా, యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ మీతో కలిసి ప్రశాంతంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చానని, మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అణుకు గ్రామానికి ఏం కావాలో అన్నీ చేస్తానని చెప్పారు. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతోనే వచ్చానన్నారు. మీ పిల్లలు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. 2014 నుంచి 2019 వరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అణుకు గ్రామంలో రేషన్ డిపో, త్వరలో సెల్ టవర్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న 20 మంది పిల్లలు ఉన్నారని, అందులో ఇద్దరు బాలికలు డిగ్రీ చదవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా అణుకులో ప్రతి ఇంటికి ఒక బాత్రూమ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్ర హెూం మంత్రి అనిత మీ అందరితో కలిసి పండగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని చెబుతూ నేరుగా గిరిజనులందరికీ దగ్గరుండి కుమారుడు నిఖిల్తో కలిసి భోజనం వడ్డిస్తుంటే గిరిజనుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి గ్రామం నెలకొల్పి ఏ నాడు కూడా ఇటువంటి సంతోషాన్ని పొందలేకపోయామని గిరిజనులు కన్నీటితో మాట్లాడారు. ఇది నిజమైన పండుగ అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఆమెతోపాటు కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గెడ్డం బుజ్జి ,అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, గుట్టువాడ బాబ్జి, సుధాకర్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా ముగిసిన..

7వ పేజీ తరువాయి ..

రూ. 15,000లను జట్లకు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేలా వచ్చే మే నెలలో రాష్ట్రస్థాయిలో పురుషుల, మహిళల కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నర్సీపట్నాన్ని క్రీడా ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్ కోర్టులను పలుచోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలను విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.వి. వెంకటరమణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళి, పట్టణ సీఐ గఫూర్, పలువురు కౌన్సిలర్లు, వెలమవీధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా 'గజేంద్ర మోక్షం'

7వ పేజీ తరువాయి ..

ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, సీతారామచార్యులు, వైదిక బృందం పాంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం క్రతువును నిర్వహించారు. ముందుగా, విష్వక్సేనఆరాధన,పుణ్యాహవచనం జరిపారు.?అనంతరం విశేష ఆరాధన, మంగళ నిరంజనం సమర్పించారు. భాగవతంలోని ప్రధాన ఘట్టమైన 'గజేంద్ర మోక్షం' పారాయణాన్ని అర్చకులు భక్తిభావంతో గానం చేశారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ.. "భగవంతుడు కేవలం మనుషులనే కాకుండా, నోరులేని మూగ జీవాలను సైతం రక్షించే కారుణ్య మూర్తి అని చెప్పడానికి గజేంద్ర మోక్షం ఒక గొప్ప నిదర్శనం. ఆపదలో ఉన్న గజేంద్రుడిని కాపాడిన స్వామివారి దయార్ద్ర గుణాన్ని లోకానికి చాటిచెప్పేందుకే ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నాం" అని వివరించారు. డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏ.ఈ.వో, కె.తిరుమలేశ్వర్రావు, వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ తిరువీధిలో స్వామివారు ఊరేగుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. తీర్థ ప్రసాద వినియోగంతో కార్యక్రమం మంగళకరంగా ముగిసింది.

## విశాఖలో 26 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు నమోదు...

### రూ.52,000 అపరాద రుసుము వసూల్

మాధవధార, జనవరి 16 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సులు ప్రయాణికులు నుంచి అధిక ఛార్జీలు వసూల్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప రవాణా కమీషనర్ ఆర్సిహెచ్ శ్రీనివాస్ పేర్కొ న్నారు. గత రెండు రోజులుగా బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమాను లతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టిసి నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24.7 హెల్ప్లైన్ నెంబర్. 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత రెండు రోజులగా జరుగు తున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 5 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.20,000 జరి మానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 22 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.32,000 జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక తనిఖీలు జనవరి 18 వరకు కొనసాగుతాయన్నారు.

## భక్తి శ్రద్ధలతో అనంతపద్మనాభస్వామి గిరి ప్రదక్షిణ

పద్మనాభం, జనవరి 16, ప్రభాతవార్త



పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మ నాభస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్ర మంను శుక్రవారం ఆలయ ఈఓ బి.వి.ఎస్. రాజు ఆధ్వర్యంలో భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. సంక్రాంతి మాదవ రోజున స్వామివారి గిరి ప్రదక్షిణ చేయడం పూర్వం నుండి వస్తున్న ఆచారం. ఈ నేపథ్యంలో ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా అనంతుని గిరి దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయం నుండి పల్లకీలో వేంచేసియుంచి పద్మనాభం, జనుకులపాలెం, అర్వకునిపాలెం, పోలీసుస్టేషను మీదుగా గిరి ప్రదక్షిణ చేసారు. స్వామివారికి భక్తులు అడుగడుగున పూజలు చేసారు. అలాగే జనకులపాలెం వద్ద ఉన్న పూలతోటలో స్వామివారు సేదతీరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం, ఎర్రినాయుడు, పైడిరాజు, నాగు, సన్యాసిరావు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ఆనందపురం, జనవరి 16, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లంకిలో సంక్రాంతి కమిటీ,(వెల్లంకి ఆర్ఎస్ఎస్ శాఖ) గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వెల్లంకిలో కులమతాల కతీతంగా అందరూ కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు, ముగ్గుల పోటీలు, క్రీడలు పోటీలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి పులిపాటి అనిల్ కుమార్, బిగ్ బాస్ 9 విన్నర్ కళ్యాణ్ పడాల, ఏ సి పి ఎస్ బత్తుల అప్పలరాజు, తమ్మిన నర్సింగ్ రావు, టి.ఎ.ఎస్. దొరబాబులు మాట్లాడుతూ గుడిసెలు, ఎద్దుల బండ్లు అవేవి ఒకనాకొ రోజుల్లో మన గ్రామాల్లో ఉండేవి కానీ ఇప్పుడు కనుమరుగైపోయాయి. ఇక్కడ ఉన్న ఎద్దుల బండి, పూరి గుడిసెలు ఆచారాల గురించి రాబోయే తరాలకు కూడా వాటి గురించి తెలియజేసే ఉద్దేశంతో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.

## చిన్నాపురం గ్రామంలో ఘనంగా ఈగల రామదండు తీర్ధము

పద్మనాభం జనవరి 16, ప్రభాతవార్త



మండలంలో చిన్నాపురం గ్రామంలో సర్పంచ్ శ్రీరామమూర్తి అనురాధ ఆధ్వర్యంలో కనుమపండగ సందర్భంగా శుక్రవారం గ్రామ ప్రజలు ఈగల రామదండు తీర్ధమును ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలో చెరువు వద్ద ఉన్న ఇటీవల నూతనంగా లక్షలది రూపాయలవ్యయంతో నిర్మించిన రామదండు గుండం వద్ద ఉన్న రామదండు విగ్రహానికి ప్రజలు పూజలు చేసి నివాళ్లు అర్పించారు.అనంతరం సర్పంచ్ శ్రీరామమూర్తి వందమంది పేదలకు చీరలు పంపిణీచేసారు.సాయంత్రం గ్రామంలో నిర్వహించిన తీర్ధానికి ప్రజలు తరలివచ్చారు. అలాగే గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ప్రజలందరి కుటుంబ బంధాలు మరింత బలపడాలి..

### సంక్రాంతి పండుగలు మరెన్నో జరుపుకోవాలి -మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక,జనవరి 16,ప్రభాతవార్త



పెదగంట్యాడలోని వైసీపీ క్యాంప్--1 కార్యాల యంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి ఆధ్వర్యం వహించగా, గాజువాక నియోజకవర్గ వైసీపీ ముఖ్య నాయకులు, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక ప్రజలందరి కుటుంబ బంధాలు మరింత బలపడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న దుర్మార్గ పాలనను ప్రజలకు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోందేశీ మహేశ్వర రెడ్డి, జి.వి. రమణా రెడ్డి, ధర్మాల శ్రీను, గోందేశీ శ్రీనివాస్ రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, పల్లా పెంటరావు, సంపంగి ఈశ్వర్ రావు, కాకినాడ పెంటరావు, మార్డుపూడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం గ్రామంలో హుషారుగా సాగిన గుర్రం గుర్రం, ఎడ్లబండ్ల పోటీలు

పద్మనాభం, జనవరి 16, ప్రభాతవార్త



మండలంలో అనంతవరం గ్రామ పంట పొలాలలో నాయకులు,యువకులు సహకారంతో పద్మనాభం పోలీసులు పర్యవేక్షణలో గ్రామ చిన్నమ్మపేరంటాలు తీర్థం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన గుర్రం, ఎడ్డబండ్ల పోటీలు ఉషారుగా సాగాయి. నియోజకవర్గంలో ఇటువంటి పోటీలు జరగడం ఇదే మొదటిసారి కావడంతో మూడు మండలాల నుండి ప్రజలు బారీగా తరలివచ్చారు.అయితే రెండు జిల్లాల నుండి వచ్చిన 12 గుర్రాలకు ముందుగా పందెలు నిర్వహించారు. అయితే ఆరువగుర్రం అదుపుతప్పి జనాలపైకి దూసుకుపోవడంతో ఎర్నిబాబుకి, అలాగే ఎడ్లబండు పోటీలు జరిగినపుడు ఎద్దులు అదుపుతప్పి జనాలపైకి వెళ్లడంతో ఇద్దరుకి స్వల్ప గాయాలు తగిలాయి.అక్కడే సిద్దం చేసిన 108 అంబులెన్స్ ప్రతినిధులు తిరుపతి గాయాలు తగిలిన వారికి చికిత్స చేసారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎర్రిబాబు, గోవింద, రామకృష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెదగంట్యాడ తొలిసర్పంచ్ స్వర్గీయ తిప్పల దయాల్ రెడ్డి 20వ వర్ధంతి వేడుకలు

గాజువాక,జనవరి 16,ప్రభాతవార్త



పెదగంట్యాడ తొలి సర్పంచ్ దివంగత తిప్పల దయాల్ రెడ్డి 20వ వర్ధంతి వేడుకలు పెదగంట్యాడ జంక్షన్లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి వ్యవహరించగా, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిస్వార్థంగా, ఏ పదవిని ఆశించకుండా ప్రజాసేవ చేసిన వ్యక్తిగా దయాల్ రెడ్డిని కొనియాడారు. ప్రజల ప్రేమతో ఆయనను "దయాల్ రెడ్డి"గా పిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ నాయకులు మర్డపూడి పరదేశి, కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పురాతన బౌద్ధ క్షేత్రం..బొజ్జన్న తీర్థం..కొణతాలప్రత్యక్ష పర్యవేక్షణ

అనకాపల్లి,జనవరి16,ప్రభాతవార్త



అనకాపల్లికి సమీపంలో, శంకరం గ్రామంలో బౌద్ధ సంస్కృతి, కళలను తెలిపే ఒక అద్భుతమైన ప్రదేశం, పురాతన బౌద్ధ క్షేత్రం, చారిత్రికంగా ప్రసిద్ధి గాంచిన క్షేత్రానికి ప్రతి ఏటా కనుమ రోజు శుక్రవారం జరిగివ బొజ్జన్న తీర్థం నిర్వాహణను ప్రభుత్వ అధికారులతో హంపి ప్రత్యక్ష పర్యవేక్షణ చేసిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. బొజ్జన్నతీర్థం ఏర్పాట్లు ను, మంచినీరు, ఆరోగ్యం, రక్షణ, ట్రాఫిక్ ఏర్పాట్లు విషయంలో తీసుకున్న జాగ్రత్తలు గురించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య, అంబేద్కర్ బుద్ధ విహార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బౌద్ధమేళాలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇది కేవలం కనుమ రోజు ఒక పండగ కాకుండా నిత్యం ఈ ఆరామాన్ని దర్శించుకునే విధంగా కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉందని, ఇది పురాతన ప్రసిద్ధమైనటువంటి ప్రాంతం కాబట్టి ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ద్వారా ఈ కొండను బౌద్ధారామంగా గుర్తించి ఈ ప్రాంతానికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయమని కేంద్రానికి ఒక లేక పంపామని అమ, ఇక్కడ పిల్లలు ఆడుకునే విధంగా అతి త్వరలోనే పార్కు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ, మెడికల్ అండ్ హెల్త్, ఆర్కియాలజీ, ఫైర్ డిపార్ట్మెంట్ల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన ధూళి రంగనాయకులు

ఎలమంచిలి జనవరి 16, ప్రభాతవార్త



నియోజకవర్గ రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ సీతారాముల తీర్థ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో దేవర శ్రీను, వాన అప్పలనాయుడు సహకారంతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొని గెలుపొందిన విజేతులకు బహుమతులు ప్రధానం చేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు అప్పలనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ అప్పారావు, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన "మారుతి"

కసింకోట, జనవరి 16, ప్రభాతవార్త;



మారుతి ఉపవాసకులు రేజేటి మారుతి తన సొంత నిధులతో 350 మంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. మారుతి తన సేవా కార్యక్రమాల లో భాగంగా పేదలకు సంక్రాంతికి పండుగకు ప్రతి పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధిని ఆశయాలతో మానవజీవనం సాగాలి

### బుద్ధిని చరిత్ర భావితరాలకు అందించాలి -ఘనంగా బొజ్జన్న కొండపై బౌద్ధ మేళ

అనకాపల్లి జనవరి 16, (ప్రభాతవార్త)



బుద్ధిని ఆశయాలతో మానవజీవనం సాగాలని అప్పుడే మానవుడు శాంతి మార్గంలో నడుచుకోగలరని నాగపూర్ కు చెందిన ప్రముఖ బౌద్ధ భిక్షువులు వెనరల్ జ్ఞానదీప్ మహాతేరో పేర్కొన్నారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామ సమీపంలో ఉన్న బొజ్జన్న కొండ వద్ద సంక్రాంతి వెల్లిన మరసటి రోజైన కనుమ పండుగ రోజున విశాఖ బౌద్ధ సంఘాల సమైక్య అంబేద్కర్ బుద్ధ విహార్ ఆధ్వర్యంలో ,బౌద్ధ మేళ జరిగింది. ఈ మేళాలో నాగపూర్, కబోడియా తదితర దేశాల నుండి బౌద్ధ బిక్షులు హాజరయ్యారు. ముందుగా కొండ ప్రవేశం ద్వారం నుండి బౌద్ధ పతాకావిష్కరణ చేశారు అక్కడ నుండి కొండపై గల ప్రధాన స్థూపం వద్దకు పంచశీల శాంతియాత్ర నిర్వహించి బౌద్ధ స్థూపాలు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విశాఖ బౌద్ధ సంఘాల సమైక్య అధ్యక్షులు గొంది నవీన్ అధ్యక్షతన దమ్మ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షువులు జ్ఞానదీప్ మహాతేరో, వెనరబుల్ రజ దమ్మాజీ, వెన్నరబుల్ కంటి భారమోజీ, వెన్నరబుల్ వన్నెత్ సజ్జి తదితరులు ప్రసంగిస్తూ బుద్ధిని యొక్క ఆశయాలు వివరించారు. ప్రపంచ దేశాలన్నీ బౌద్ధం ఆశయాలను అనుసరిస్తున్నాయని వివరించారు. బుద్ధుని యొక్క విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని సూచించారు. బౌద్ధం మూఢనమ్మకాలపై ఆధారపడదని మానవుల మేధస్సు పై విశ్లేషణ చేస్తుందన్నారు. బౌద్ధం నీతి నియమాల మీద నిలబడి శాంతికి ప్రేరేపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ బౌద్ధ సంఘాల ప్రధాన్ కార్యదర్శి సిద్ధార్థ, విశాఖ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్ రావు, రాష్ట్ర అధ్యక్షులు నేషనల్ ట్రస్ట్ వై హరిబాబు, విశాఖ బౌద్ధ సంఘాల సమైక్య అనరబుల్ అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్, విశాఖ బర్మా ఆంధ్ర బౌద్ధ సంగం అధ్యక్షులు బోరా వేణుగోపాల్ గౌతమ్, అనకాపల్లి సిద్ధార్థ సోషల్ సర్వీస్ అధ్యక్షులు బల్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రేవు పోలవరం బీచ్లో పర్యాటకుల సందడి

ఎస్.రాయవరం జనవరి 16 ప్రభాతవార్త



శుక్రవారం సంక్రాంతి పురస్కరించుకొని పట్టణాల నుండి పల్లెల్లోకి వచ్చినటువంటి వారి వారి కుటుంబ సభ్యులు తో రేవు పోలవరం బీచ్ లో సందడి చేశారు. సముద్రంలో ఆనందంతో స్నానాని ఆచరించి దగ్గర్లో ఉన్న ఆలయాలు స్వామివారిని దర్శించుకున్నారు.

## కోడిపందాలపై పోలీసుల దాడి




కసింకోట, జనవరి 16, ప్రభాతవార్త;

కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో అడ్డాం గ్రామం సోమవారం గ్రామం అవుట్స్కర్ట్స్లో కోడి పందేలపై ప్రత్యేక దాడులు నిర్వహించబడినవనీ అల్లు స్వామి నాయుడు తెలిపారు. అల్లు స్వామి నాయుడు పర్యవేక్షణలో ఎస్సై మనోజ్ కుమార్, లక్ష్మణరావు సిబ్బంది కోడి పందాల శిబిరాలపై దాడులు జరపాలని పుడతారు. అడ్డాం గ్రామం అవుట్స్కర్ట్స్లో నిర్వహించిన దాడిలో ముగ్గురు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ. 1120/- నగదు స్వాధీనం చేసుకున్నామనీ చెప్పారు. అలాగే, సోమవారం గ్రామం అవుట్స్కర్ట్స్లో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు మరియు రూ. 630/- నగదు స్వాధీనం చేసుకున్నాము. ఈ విధంగా మొత్తం గా ఐదుగురు నిందితులు, నాలుగు కోళు రూ. 1750/- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## జనసంద్రంగా మారిన బొజ్జన్న కొండ.. బౌద్ధ క్షేత్రాలను దర్శించుకున్న సందర్శకులు

అనకాపల్లి జనవరి 16, (ప్రభాతవార్త)



సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల లో తీర్థ మహెూత్సవాల సందడి భోగి రోజు నుండి ప్రారంభమవుతుంది. ఈ తీర్థ మహెూత్సవంలో భాగంగా సంక్రాంతి పండగ మరుసటి రోజు కనుమ పండుగ సందర్భంగా ప్రతి ఏడాది అనకాపల్లి మండలం శంకరం గ్రామ సమీపంలో ఉన్న బొజ్జన్న కొండ తీర్థ మహెూత్సవం విశాఖ ఉమ్మడి జిల్లాల ప్రజలకు ఇట్టే గుర్తుకు వస్తుంది. ఈ తీర్థ మహెూత్సవం విశాఖ ఉమ్మడి జిల్లాల్లో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఈ మహెూత్సవం లో ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకపోయినా లక్షలాదిమంది సందర్శకులు సుధూర ప్రాంతాల నుండి సైతం కుటుంబ సమేతంగా తరలి రావడం విశేషం. శుక్రవారం జరిగిన ఈ తీర్థ మహెూత్సవంలో లక్షలాదిమంది సందర్శకులు ఉదయం నుండే తరలివచ్చి కొండపై ఉన్న బౌద్ధ స్తూపాలను సందర్శించి సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. కొండపై ఉన్న శిల్ప సంపదను తిలకిస్తూ కేరింతలతో సందడి చేశారు. కొండ పరిసర ప్రాంతాల్లో ఉన్న పచ్చని పంట పొలాలను కొండపై నుండి తిలకిస్తూ ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ సందర్శికులు కేరింతల కొడుతూ సందడి చేశారు. పంట పొలాల మధ్య చిన్న పిల్లలు గాలిపటాలు ఎగరవేయడానికి పోటీపడ్డారు. దీంతో కొండ పరిసర ప్రాంతాలన్నీ సందర్శకులతో జనసంద్రంగా మారింది. తీర్థ మహెూత్సవంలో చిన్నపిల్లలు పెద్దవారు సైతం రంగుల రాట్నాలు, జంపింగ్ టాయ్స్ తిరుగుతూ ఆనందం పొందారు. నోరూరించే పంచదార చిలకలు, ఖర్జూరం, నేచక్కీలు తదితర తిను బండారాలు కొనుగోలు చేసేందుకు పోటీ పడ్డారు. ఈ మహెూత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఉదయం నుండే భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేసి ఎక్కడికి అక్కడ పర్యవేక్షించారు. సందర్శికులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్య తప్పలేదు.

## బైక్ రేసింగ్ పోటీలను ప్రారంభించిన కొటారు సాంబశివరావు..



### స్లో బైక్ రేసింగ్ పోటీల్లో విజేత వాసు

ఎలమంచిలి జనవరి 16 ప్రభాతవార్త

పట్టణంలోని ధర్మవరంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలో స్లో బైక్ రేసింగ్ పోటీలను ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టారు సాంబ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్లో బైక్ రేసింగ్ పోటీల్లో మొదటి స్థానాన్ని వాసు గెలుపొందగా రెండవ స్థానాన్ని వివేక్ మూడో స్థానాన్ని రాజేష్ గెలుపొందారు. ముగ్గుల పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటారు నరేష్, కొటారు ప్రకాష్, సత్యనారాయణ, నాగు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో సంక్రాంతి పండుగను జరుపుకున్న హెూంమంత్రి "అనిత"

నక్కపల్లి ,ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద హెూం మంత్రి అనిత కుటుంబ సభ్యులు, నియోజకవర్గ నాయకులతో కలిసి మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పొంగళ్లు పెట్టి పండుగ శోభను మరింత పెంచారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి అనిత మాట్లాడుతూఈ ఏడాది పాడిపంటలతో పల్లెసీమలు కళకళలాడాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని హెూం మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రోపటి నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, అమలకంటి అబద్ధం, గోశల శ్రీకాంత్ ,స్థానిక నాయకులు తోలేటి శ్రీను, కార్యకర్తలు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శించుకున్న రాష్ట్ర హెూం మంత్రి 'అనిత"

నక్కపల్లి, ప్రభాతవార్త



అన్నవరం సత్యనారాయణ స్వామిని హెూం మంత్రి వంగలపూడి అనిత గురువారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన మంత్రికి ఈవో వి.త్రినాథరావు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం హెూంమంత్రి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఆశీర్వదించారు. ఈవో ఆమెకు స్వామి చిత్ర పటం, ప్రసాదం అందించారు. కొప్పిశెట్టి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,గోసల శ్రీకాంత్ తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## చిన్నారులను చూసి మురిసిపోయిన హెూం మంత్రి "అనిత"

నక్కపల్లి ,ప్రభాతవార్త



కోటవురట్ల మండలం అణుకు గ్రామంలో సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా గిరిజనుల మధ్య పండగ జరుపుకునేందుకు ఆ గ్రామానికి వెళ్లిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అక్కడున్న గిరిజన చిన్నారులను ఎత్తుకొని మురిసిపోయారు. ఒడిలోకి తీసుకొని కొంత సమయం ఆ చిన్నారులతో గడిపారు. ఈ సన్నివేశాన్ని చూసిన గిరిజనలు ఆనందానికి హద్దులు లేవు మా దేవత మా గ్రామానికి వచ్చిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఆమెతో పాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు(ప్రదీప్), పాయకరావుపేట నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు రమాకుమారి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు.. విజేతలకు బహుమతులు పంపిణీ!



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సంక్రాంతి, కనుమ పండగ సందర్భంగా సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన మహిళకు సర్పంచ్ సురేష్ వర్మ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచి ఇందుకూరి నాగమణి రాజు తో పాటు గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా రాజరాజేశ్వరి సోమేశ్వర స్వామి ఆలయ తీర్థ మహెూత్సవం

### జిల్లాస్థాయి గుర్రపు పోటీలు... విజేత సోమలింగపాలెం..

ఎలమంచిలి జనవరి 16 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగ పాలెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి సోమేశ్వర స్వామి ఆలయ తీర్థ మహెూ త్సవమును శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి గుర్రపు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకి పాటల పోటీలు డాన్స్ కాంపిటేషన్ నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా గౌరీ యూత్ ఆధ్వర్యంలో సాంస్కృతిని ప్రతిబింబించే విధంగా రూపొందించిన సంక్రాంతి ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ఐ లవ్ సోమలింగపాలెం సెల్ఫీ పొజిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం నుండి జిల్లాస్థాయి గుర్రపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన సోమలింగపాలెం గ్రామానికి చెందిన ఎల్లపు జగదీష్ మొదటి స్థానంలో నిలిచారు. వీరికి నైస్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ అధినేత పిల్లా రమేష్ బాబు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ కూటమి నాయకులు ఎల్లపు గోపి, ఎల్లపు జగదీష్, కర్రి స్వామి పాల్గొన్నారు.




## పిల్లలకు గాలిపటాలు పంపిణీ

చోడవరం, జనవరి 16, ప్రభాతవార్త:

సంక్రాంతి సందర్భంగా చోడవరంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గాలిపటాలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ పూసర్ల వెంకట రమణ మూర్తి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ కలగర్ల శేషగిరిరావు ఆర్ పేన్నం రాజు , జెడ్ సి చిన్న రాజలింగం గుప్తా, జిల్లా ఇంచార్జ్ కొల్లూరు మణికుమార్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పల కిరణ్ రీజన్ 1 జెడ్ సి పూసర్ల కిరణ్, పి ఎస్ టి లు కేతవరపు రామకృష్ణ పచ్చిగోళ్ళ నాగేశ్వరరావు మెల్లూరి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

చోడవరం,జనవరి16, ప్రభాతవార్త



గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించాలని, చెరుకు రైతులకు,కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, అఖిలపక్ష పార్టీలు చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పండుగ నాడు రైతులను, కార్మికులను పస్తులుంచిన ప్రభుత్వానికి నిరసన తెలుపుతూ, సూర్య నమస్కారాలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘము జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు శరగడం రాము నాయుడు, రైతు సంఘం సీనియర్ నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ లు మాట్లాడుతూ,"సంక్రాంతి పండుగనాడు రైతులు తాము పండించిన పాడిపంటల ఆదాయంతో,కార్మికులకు తమ చేసిన పనికి ఫ్యాక్టరీ నుండి జీతాలు,బోనస్ లు పొంది ఇంట్లో, భార్యా,పిల్లలతో సంతోషంగా గడపాల్సిన సమయంలో నిరసన తెలపడం విచారకరమన్నారు. రైతులకు 30 కోట్ల రూపాయలు గత సీజన్ బకాయిలను, కార్మికులకు ఎనిమిది నెలల జీతాలు 8 కోట్ల రూపాయలు బకాయిలు, ఫ్యాక్టరీకి జీవితకాలం తమ శ్రమను ధారపోసి, రిటైర్ అయి వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు 2023 నుండి ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా బాధ పెట్టడం,రోడ్డున పడేయడం విచారకరమన్నారు. ప్రభుత్వానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సిగ్గుచేటైన విషయమన్నారు. ఈ ఫ్యాక్టరీ సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించాల్సిన రెండు నియోజకవర్గాల శాసనసభ్యులు చేతకాని తనానికి నిదర్శనం అన్నారు.

సూర్య నమస్కారాలు ప్రారంభమైన రోజు నిరసన దీక్ష సూర్యుడిలాగా భగభగ మండే కార్యక్రమాలు చేపడతామని రెండు నియోజకవర్గాల శాసనసభ్యులకు చోడవరం షుగర్ ఫ్యాక్టరీని చెరుకు క్రషింగ్ చేయడం లేకపోతే రాజీనామా చేసి ప్రజా ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తనకెల జగన్ దండుపాటి తాతారావు,పెంట్ రెడ్డి నాయుడు చిన్నప్పనపాలం, అంబేరిపురం, దామనపల్లి రైతులు ఆళ్ల రామకృష్ణ, పుట్నూరు అప్పలరాజు, నూకరాజు కార్మికులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణుల జోలికి వస్తే ఖబడ్దార్

### ఆందోళనలో బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాలు

చోడవరం, జనవరి 16, ప్రభాతవార్త

బ్రాహ్మణ కుటుంబాలు వారి ఆస్తులు, జీవనోపాధి పైన దాడులు నానాటికి పెరిగిపోతు న్నాయని, వాటిని ఎంత మాత్రము సహించేది లేదని, బ్రాహ్మణుల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాలు, చోడవరం గాయత్రి బ్రాహ్మణ ఐక్యవేదిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జి పేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పనిచేస్తున్న అర్చక స్వాములు సుందర సీతారామయ్య (50)పై హత్యాయత్నానికి పూనుకున్న ఘటనపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. విశాఖ 30వ వార్డు శాలిపేటలో సుమారు 120 సంవత్సరాలకు పైగా అపర కర్మలు నిర్వహిస్తున్నటువంటి దాతలు ఇచ్చినటువంటి బోడి బంగ్లాను మూయించారని తెలియజేశారు. దాతలు ఇచ్చిన ప్రైవేటు స్థలంలో బ్రాహ్మణులు, హిందువులు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలకు అడ్డు తగిలి, నాలుగు గోడల మధ్య జరిగే దశదిన విధులకు ఆటంకం కల్పించడం హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీయడం అనేది చాలా దుశ్చర్యగా భావిస్తున్నామని తెలిపారు. గౌరవ ఉన్నత న్యాయస్థానం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ పితృదేవతల, నిత్య విధులకు అడ్డు తగలడం అనేది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కింద వస్తుందని, దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు. తక్షణమే అధికార ప్రభుత్వం ఉన్నతాధికారులు బంగ్లాను తెరిపించి నిత్య కర్మ విధులు యధావిధిగా కొనసాగేటట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణులు, వారికి చెందిన ఆస్తులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్ట లేకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. న్యాయస్థానాల ఆదేశాలు ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దిద్దు బాటు చర్యలు తీసుకోవాలని, బ్రాహ్మణ కుటుంబాలను, వారి ఆస్తులను, జీవనోపాధిని రక్షించాల్సిందిగా కోరారు.

## చోద్యం పిఏసిఏస్ మాజీ అధ్యక్షులు నారాయణమూర్తి మృతి

గొలుగొండ జనవరి 16, ప్రభాతవార్త



మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోద్యం పిఏసిఏస్ మాజీ అధ్యక్షులు పెట్ల నారాయణమూర్తి గురువారం అర్ధరాత్రి మృతి చెందారు.. సొంత గ్రామమైన ఏ ఎల్ పురం లో ఇంటివద్ద అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ పిఏసిఏస్ అధ్యక్షులుగా ఒక పర్యాయం పనిచేశారు. మండలంలో ప్రతి ఒక్కరికి చూపరిచితుడుగా సౌమ్యుడుగా అందరితో కలిసి మెలిసి ఉండే పార్టీ సీనియర్ నాయకులు అకాల మరణం పై పార్టీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, చోద్యం సర్పంచ్ ఆడపురెడ్డి గోపాలకృష్ణ, పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఏ ఎల్ పురం గ్రామ ప్రజలు నివాళులర్పించారు పాల్గొని అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఘనంగా బాల సన్యాసమ్మ మరియు పరశురామన్న తీర్థ మహోత్సవములు

(రాంబిల్లి జనవరి 16 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం కట్టు బోటు గ్రామం లో బాల సన్యాసమ్మ పేరంటాలమ్మ తీర్థం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు, ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులలో భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు, అలాగే లోవపాలెం గ్రామంలో పరశురామన్న తీర్థం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి అన్న సమారాధన ఏర్పాటు చేశారు, భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనుబాబు, జెడ్పీటీసీ దూళి, నాగరాజు, ఎక్స్ ఎంపీపీ కన్నం, తిరుపతి రావు, సర్పంచులు బాబురావు, ఎరిపల్లి చిట్టిబాబు, చెల్లూరి నూకరాజు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో ముగ్గుల పోటీలు


గొలుగొండ జనవరి 16, ప్రభాతవార్త



ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో సంక్రాంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ అనకాపల్లి జిల్లా వైయస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలకు మహిళలు సాంప్రదాయ దుస్తులలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. తెలుగు సాంప్రదాయాలకు సంక్రాంతి సంబరాలు నిదర్శనమని భోగి పాటలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే సంక్రాంతి పండగ తెలుగువారికి ఎంతో సంతోషాలను నింపుతున్నాయని, ఈ ముగ్గుల పోటీలకు జడ్జీలుగా ఎక్కల కమలాంబిక, ఉప్పు.సత్యవతి, గ్రామ సర్పంచ్ సహకారంతో విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. సర్పంచ్ సుజాత మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్నంటే, శ్రేయోభిలాషులు సొంత గ్రామాలకు వచ్చి కుటుంబ కులతో సంతోషంగా జరుపుకునే పండగని అలాగే రైతులకు పంట ఇళ్లకు చేరి సంతోషంగా ఉండే సమయం మని ఇలాంటి వినోద కార్యక్రమాలు ద్వారా అందరూ సంతోషంగా జరుపుకునే ఈ పండగ గుర్తింపు ఉందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు చిటికెల వివేకానంద నాయుడు, వైయస్సార్సీపీ వివిధ అనుబంధ విభాగాల సభ్యులు కర్రి ప్రకాష్ రావు,కాళ్ల సత్తిబాబు,కర్రి రాజేష్ మరియు వార్డు మెంబర్లు కాళ్ల శ్రీదేవి మారేడుపూడి సంజీవిని, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

యస్ రాయవరం జనవరి 16 ప్రభాతవార్త



వెంకటాపురం గ్రామంలో సంక్రాంతి పురస్కరించుకొని కనుమ రోజు శుక్రవారం సర్పంచ్ కొప్పిశెట్టి సత్యం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు లెమన్ స్పూన్, కుర్చీ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వైస్ సర్పంచ్ సిదిరెడ్డి మునిలి. కొప్పిశెట్టి రాను ముప్పిన శ్రీను, సిదిరెడ్డి జోగిరాజు. అయినాల చంటి. కొప్పిశెట్టి రమణ, కోల రమణ కామేష్ , గార గాంధీ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ మాజీ ఎమ్మెల్యే...

(రాంబిల్లి జనవరి 16 ప్రభాతవార్త)



మండలంలో సంక్రాంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణమూర్తి రాజు (కన్నబాబు) పేద ప్రజలకు సుమారు 1000 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించే సంపాదనలో కొంత పేద ప్రజలకు సహాయం చేయాలని అన్నారు, మన నియోజకవర్గంలో ప్రజలందరూ పండుగను కుటుంబ సమేతంగా జరుపుకొని ఆయురారోగ్యంతో పాడిపంటలతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే (కన్నబాబు) కుటుంబ సభ్యులు మరియు ఎంపీపీ శ్రీనుబాబు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సరదా సందడిగా సంక్రాంతి సంబరాలు

గొలుగొండ జనవరి 16, ప్రభాతవార్త



తెలుగు సాంప్రదాయంలో సంక్రాంతి పండగకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. తెలుగు ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండగ ఏడాదిలో మూడు రోజులపాటు సరదా సందడిగా కుటుంబాలన్నీ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటారు. సంక్రాంతి అంటేనే సంబరాలకు ప్రతీకగా నిలిచిన సంక్రాంతి సంబరాలు లో భాగంగా గ్రామాల్లో ప్రతి పల్లెలో సాంప్రదాయపరంగా పలు పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో మహిళలను ఉత్తేజపరిచారు. అలాగే కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలతో గ్రామాల్లో సందడి చేస్తూ పక్క ఊర్లకు భజనలు చేస్తూ తాడిపెద్దులతో తరలివెల్లి పలకరింపులు చేసుకుంటూ భజన్ల నిర్వహించారు. సాంప్రదాయాలు కట్టుబాటులకు క్రమం ప్రాముఖ్యత కలిగిన సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో ఒక సరదా నింపి గత జ్ఞాపకాలను స్మరించేలా సంక్రాంతి పండుగ సందడి చేస్తుంది. భోగి, మకర సంక్రాంతి, కనుమ మూడు రోజులు రోజుకొక సాంప్రదాయ విధానంలో పండుగను ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న తమ బంధువులు, ఆడపిల్లలు పుట్టింటికి చేరుకొని పిల్లలు పెద్దలతో సరదాగా గడిపారు. యువత వివిధ ఆటల పోటీల్లో పాల్గొని గ్రామాల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు. ఒక ఏడాది పాటు గుర్తుండిపోయేలా ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు ఘనంగా ఎంతో వైభవంగా ప్రతి ఇంటిలో సంతోషాలను నింపాయి. సాంప్రదాయ దుస్తులతో పెద్దలు పిల్లలు మహిళలు రంగురంగుల ప్రపం అధికార యంత్రాంగం కూడా ప్రజల సంతోషాలే ముఖ్యం అన్న విధంగా ఈ మూడు రోజులు పోలీస్ శాఖ అత్యంత అప్రమత్తంగా గ్రామాల్లో సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచడం జరిగిందన్నారు.

## గ్రామాలలో కోడిపందాలతో పాటు జోరుగా పేకాట శిబిరాలు

ఎలమంచిలి ,జనవరి 16, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోను మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా కోడిపందాలు గుళ్ల ఆటతో పాటు జోరుగా పేకాట శిబిరాలు కూడా నిర్వహించారు. ఈ పేకాట శిబిరాల లో నిర్వహించడంతో భారీ ఎత్తున నగదు బదిలీ అయిందని సమాచారం. పోలీసు శాఖ చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ శిబిరాలు నిర్వహించేవారు మరింతగా రెచ్చిపోయి శిబిరాలను ఏర్పాటు చేశారు.

## కోడిపందాల శిబిరాలపై దాడులు 22 మందిపై కేసు నమోదు :సిఐ "మురళి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా నిబంధనలను అతిక్రమించి గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించిన కోడిపందాలు శిబిరాలపై దాడులు నిర్వహించి 22 మీద కేసులు నమోదు చేశామని సీఐ జూరెడ్డి మురళి శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు, పేకాట ఆడుతున్న మండలంలోని వేంపాడు, ఉప్మాక, డియల్ పురం, ముకుందరాజుపేట గ్రామాల్లో దాడులు నిర్వహించి మూడు రోజుల్లో 9 కేసులు నమోదు చేసి, 14 కోడిపుంజులను పట్టుకొని, 22 మంది వ్యక్తులు పైన కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 13,500 రూపాయలు నగదు ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముద్దాయిలను, కోళ్లను కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు . ఈ దాడుల్లో సహకరించిన ఎస్సైలు సన్నిబాబు ,సాహిబా అంజుమా, సిబ్బందిలను అభినందించారు.

## పి వి రమణ మార్గంగా అచ్యుతాపురం -అనకాపల్లి రోడ్డు నామకరణం

అనకాపల్లి,జనవరి 16 ; ( ప్రభాత వార్త)



పారిశ్రామిక ప్రాముఖ్యత సంత రించుకున్న అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డుకు పి వి రమణ మార్గంగా నామకరణ చేయనున్నట్లు యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రకటించారు. మునగపాకలో శుక్రవారం జరిగిన గోమాతకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ప్రసంగిస్తూ మునగపాక నివాసి దివంగత పి వి రమణ నీతి నిజాయితీలతో ప్రజలకు అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు చేయనున్నట్లు ప్రకటించారు. తన ఆస్తులను మునగపాకలో జిల్లాపరిషత్ నిర్మాణానికి త్యాగం చేశారని అందుకు గుర్తింపుగా పి వి రమణ హైస్కూల్‌గా నామకరణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనకాపల్లి బైపాస్ జంక్షన్‌లో రమణ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. రమణ జన్మించిన మునగపాక ఐక్యతకు మారుపేరుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా గోమాతకు వందనం కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే సుందరపు కృషిని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద కుమార్ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా బోనాలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని డొంకాడలో గంగాలమ్మ తల్లి జాతర శుక్రవారం వందలాదిమంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. భక్తులు తరలివచ్చారు. సాయంత్రం గ్రామంలో మహిళలు బోనాలతో ఊరేగింపు చేపట్టారు.

## ప్రారంభమైన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

(ఎస్ రాయవరం జనవరి 16 ప్రభాతవార్త)




మండల కేంద్రమైనయస్ రాయవరం గ్రామంలో శుక్రవారం గౌరవ పరమేశ్వర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన కోడలిలో గురజాడ ఆడిటోరియం వద్ద చిన్నారులతో భారత నాట్య నృత్యాలు కడు రమ్యంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామల ప్రజలు చూసి అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శనివారం గౌరీ పరమేశ్వరులకు జరిగే సారీ ఊరేగింపులో గ్రామస్తులు అందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

(రాంబిల్లి జనవరి 16 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామములో సుందరపు బ్రదర్స్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిసాయి, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిసాయి, ఆఖరి రోజు శుక్రవారం నాడు ముగింపు వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తొలిసారి ఎలమంచిలి నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ఎన్నికై మన నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇంత భారీగా సంక్రాంతి సంబరాలు జరిపించడం ఇదే తొలిసారి అని అన్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రజలకు మరింత ఆనందాన్ని అందించిన జబర్దస్త్ కళాకారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, అలాగే ఈ మూడు రోజులు పాటు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, మూడు రోజులపాటు ఈ వేడుకలను తిలకించేందుకు వచ్చిన ప్రజలందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా దగ్గరుండి చూసుకున్న పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘ జిల్లా అధ్యక్షులుగా గోవిందు

రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘ పోలవరం జిల్లా అధ్యక్షులుగా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామానికి చెందిన పసగడుగుల గోవిందును నియమిస్తూ జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప నియామక పత్రాలను జారీచేశారు. చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా, పట్టణ, మండల, గ్రామకమిటీలను కూడా వేస్తున్నారని గోవిందు అన్నారు. చేనేత కార్మికులకు అమలు అయ్యే ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వ పథక లబ్దిని ప్రతీ చేనేత కుటుంబం పొందేందుకు కృషి చేస్తానని గోవిందు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి ..ఇరువురికి తీవ్ర గాయాలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా ఇరువురి యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ .రాయవరం మండలం గెడ్డ పాలెం గ్రామానికి చెందిన దాడిశెట్టి పవన్( 19 ),తన స్నేహితుడు మండలంలోని కాగిత గ్రామానికి చెందిన వంగలపూడి అభిలాష్ ,రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన మడుగుల సతీష్ లతో కలిసి ద్విచక్ర వాహనంతో ఎలమంచిలి వైపు ప్రయాణం చేస్తుండగా తుని నుంచి వస్తున్న లారీ అదుపుతప్పి వెనుక నుంచి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాడిశెట్టి పవన్ తోపాటు అభిలాష్, సతీష్ లు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమించడంతో ముగ్గురిని సమీపంలో ఆసుపత్రికి తరలిస్తుండగా పవన్ మార్గమధ్యలో మృతి చెందాడు. మెరుగైన వైద్యం కోసం తీవ్రంగా గాయపడిన ఇరువురిని విశాఖపట్నం పంపించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు తయారు చేస్తున్నారు.

## సంక్రాంతి శోభతో కలకలలాడుతున్న మన్యం

డుంబ్రిగూడ: జనవరి: 16:( ప్రభాతవార్త)

గిరిజన మన్య ప్రాంతంలో ధర్మ సంక్రాంతి శోభతో మన్య ప్రాంతమంతా కరకరలాడుతోంది. వ్యవసాయ పంటలకోత ముగింపు సమయంలో గిరిజన వ్యవసాయ రైతులు పెద్దగా సంక్రాంతి పండుగను జరుపుకుంటారు.

## రహదారి సమస్య కోసం....

### 22 నుంచి నిరవధిక నిరసనకు పిలుపు

రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాత వార్త



పోలవరం జిల్లా ప్రజలకు అత్యవసరమైన రమణయ్యపేట జె.అన్నవరం రహదారి సమస్య పరిష్కారానికి ఈ నెల 22 తేదీ నుండి నిరసన కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ప్రజా ఉద్యమ నాయకుడు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు తెలిపారు. రాజవొమ్మంగి, వై. రామవరం, అడ్డతీగల, ఏలేశ్వరం మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని సంఘాలు వారు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏమైనా సందేశాలు ఉంటే ఈ నెంబరుకి 94938 38160 కి సంప్రదించవచ్చని లోతా రామారావు కోరుతున్నారు.

## సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాసటగా గిరిజనం

రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 46 గృహాలు సర్వం కాలిపోయి కట్టుబట్టలతో గిరిజన కుటుంబాలు మిగిలాయి. ఈ కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని గురువారం అందించి బాసటగా నిలిచాయి. రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయితీ బట్టావారివీధి గ్రామస్తులు, బియ్యం, నిత్యావసర వస్తువులు, వాతంగి గ్రామానికి చెందిన మఠం ప్రేమ్ గవాస్కర్, జ్యోతి, మఠం శేఖర్, శిరోమణి దంపతులు రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇదే విధంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ లోదొడ్డి గ్రామానికి చెందిన డా. కోదండ. వాసవి వారి బృందం తో కలసి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా బాధితులకు చేకూరాల్సిన సహాయ సహకారాలు పూర్తి గా అందించే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నా రు. బాధిత కుటుంబాలకు తన వంతు సహాయం గా నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందించారు. హ్యూమన్ రైట్స్ మండలఅధ్యక్షులు గోపి, రాముడు, గొర్ల. లోవ మాణిక్యం, విశ్వనాధ రెడ్డి, పొన్నగంటి సూరిబాబు, కోదండ. నాగేశ్వరరావు టీచర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కింద్ర.. కాకరపాడు బస్సు సర్వీసు ప్రారంభం

రాజవొమ్మంగి, జ33నవరి 16, ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ. కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి చొరవతో మకర సంక్రాంతి రోజున రాజవొమ్మంగి మండలం కింద్ర.. కాకరపాడు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంబించారు. గురువారం రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మీ బస్సు సర్వీసును స్థానికులుతో కలిసి ప్రారంభించి ప్రయానించారు. లబ్బర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు, గడుఓకుర్తి పంచాయితీలకు చెందిన 30 గ్రామాలకు చెందినవారికి ఈ బస్సు సర్వీసు చాలా ఉపయోగకరమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు సర్వీసు రాజవొమ్మంగి మండల కేంద్రం, నర్సీపట్నం వెళ్ళడానికి ఉపయోగ మంటున్నారు.

### ఒకే ఇంటిపేరుతో నాలుగు తరాల గిరిజన కుటుంబాలు వారు ఒక చోట కలిస్తే

## పండగపూట సందడే సందడి

రాజవొమ్మంగి,జనవరి 16, ప్రభాతవార్త.



సాంకేతికంగా సెల్ ఫోన్‌కి అంకితమై ఉమ్మడి కుటుంబాలన్నీ ఒకే చోట కలుసుకుని భోజనాలు చేసి ఆనందంగా గడిపే రోజులు దూరమవుతున్న ఈ రోజుల్లో పండగ పూట ఒకే ఇంటిపేరుకు చెందిన నాలుగు తరాల గిరిజనులు సుమారు వంద మంది ఒకే చోట కూర్చుని భోజనాలు చేసి ఆనందంగా రోజంతా గడిపారు. వివరాలలోకి వెళితే పోలవరం జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగి పంచాయతీ, చిన్నయపాలెం గ్రామానికి చెందిన " కోపూరి" ఇంటి పేరు గల వారిని అదే కుటుంబానికి చెందిన కోపూరి శ్రీను వారి ఇంట్లో అందరికీ కలిపి విందును ఏర్పాటు చేశాడు. ఆ విందులో నానమ్మ,అమ్మమ్మ, బాబాయ్ లు, పిన్నిలు, అన్న దమ్ములు,మనుమలు,సుమారు 100 మంది ఒకే చోట కలుసుకున్నారు. కనుమ రోజు వీరందరి కలయికతో పండగ పూట ఒక కొత్త వాతావరణం ఏర్పడింది. కుటుంబాల ఐక్యతను ఇలా ఏడాదికి ఒకసారైనా కలుసుకోవడం కుటుంబం అంతా ఆనందంగా గడపాలని,ప్రతి కుటుంబం ఇలా కలుసుకోవాలని ప్రజలంతా కోరుకుంటున్నారు.

## ఘనంగా గోపూజోత్సవం


పాడేరు,జనవరి16,ప్రభాతవార్త:



పాడేరు గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో గోపూజోత్సవం గోవు సర్వదేవత మూర్తి స్వరూపమని, గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన సమాజం పై ఉందని, ప్రతి ఏడాది మకర సంక్రాంతి కనుమ రోజు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి క్షేత్రంలో గోపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం ఘనంగా ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొని సకల దేవత ఆశీర్వచనం గోమాత ఆరాధన ద్వారా లభిస్తుందని ఈ పూజ ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొని, గో సేవ చేశారు. గో ప్రదక్షణ విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామన్ పంతులు, ఆలయ ధర్మకర్తలు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, వైదేహి, కిముడు ప్రభాకర్ రావు, కాత్సాయని, కొమ్మోజి, వెంకటరమణ, ఇస్కాన్ ఆధ్యాత్మిక సేవకులు లకే రాజగోపాల్ పాత్రుడు, పోతురాజు, చంటి, లక్ష్మీ నాయుడు, కృష్ణారావు, భీమారావు, కొండమ్మ, గొల్లూరి అప్పన్న పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన 46 గిరిజన కుటుంబాలకు జనసేన సహాయం


రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాత వార్త



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతుల పూడి మండలంలోని సార్లంక గిరిజన గ్రామంలో 46 ఇల్లు ఆకస్మికంగా కాలిపోయి, 52 గిరిజన కుటుంబాలు నిలువ నీడ కూడా లేకుండా నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, చేనేత సంఘం పోలవరం జిల్లా అధ్యక్షులు పసగడుగుల గోపికృష్ణ స్పందించారు. బాధితులకు బియ్యం, కూరగాయలు,దుప్పట్లు, పళ్ళు, నిత్యావసర సరుకులు గోపికృష్ణ ఆధ్వర్యంలో అందించారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు వారికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. జనసేన నాయకులు రామిరెడ్డి, కోదండవాసవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగవల్లులతో తమ హస్తకళ ప్రతిభ చాటిన గిరిజన బాలికలు

వి.ఆర్.పురం,జనవరి 16,ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోగల చొక్కనపల్లి గ్రామంలో, సిపిఎం నాయకులు నిర్వహించిన రంగవల్లులు (ముగ్గుల) పోటీల్లో గిరిజన బాలికలు తమ హస్తకళ ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో తుర్రం.నాగదేవి మొదటి బహుమతి, తొడం.వైష్ణవి రెండవ బహుమతి, తొడం.శిరి మూడవ బహుమతి గెలుచుకున్నారు. శుక్రవారం స్థానిక సర్పంచ్, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ చేతుల మీదుగా, విజేతలకు చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి చీరలను బహుకరించిన నిర్వాహకులు, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి వివిధ బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పులి.అశోక్, పులి.ప్రశాంత్, సిపిఎం నాయకులు తోడం.రాజు, గుండుపూడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు. సత్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు సున్నం.సీతమ్మ, తోడం.బూబమ్మ, మాజీ సర్పంచ్ పులి.ధర్మరాజు, శాఖ కార్యదర్శులు గొంది.దారయ్య, ఆత్మకూరి.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

17-1P□g7exHMNWJQE.qxd:17-1P□g7exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# ఇసుకపల్లి బీచ్‌లో విషాదం

## ఇద్దరు మృతి... ఇద్దరు గల్లంతు

అల్లూరు (నెల్లూరు), జనవరి 16 ప్రభాతవార్త: అల్లూరు మండలం ఇసుకపల్లి తీర ప్రాంతమైన సముద్రంలో కనుమ పండగరోజు సరదాగా బీచ్‌కు వెళ్లిన స్నేహితులలో నలుగురు స్నేహితులు సముద్రంలో గల్లంతు అయినారు. వారిలో ఇద్దరు మృతదేహాలు లభ్యం కాగా మర ఇద్దరి కోసం మృత్యుకారులు, పోలీసులు గాలిస్తున్నారు. మృతి చెందిన వారు ఎర్రపుగుంట ప్రాంతానికి చెందిన 9వ తరగతి చదువుతున్న ఈగ అమ్ములు(14), ఈగ బాలక్రిష్ణ(15)ఇంటర్‌మీడియట్, గల్లంతైన వారు కె.అబిషేక్(16), చేజర్లకు చెందిన గంధర్ల సుదీర్(15), ఇంటర్ చదువుతున్నారు. వీరిలో మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు రోధనలతో సముద్రతీరం ప్రాంతమంతా విషాధచాయలు అలుముకొన్నాయి. చేతికి అంది వచ్చిన పిల్లలు దూరం అవడంతో కన్నతల్లిదండ్రులు కుప్ప కూలిపోయారు. పండగ పూట మెరైన్ పోలీసులు నిర్లక్ష్యంగా వెళ్ళడంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. సంఘటనా స్థలంలో కావలి ఆర్డీఓ వంశీక్రిష్ణ, సిఐ పాపారావు, అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, మెరైన్ పోలీసు సిబ్బంది, మృత్యకారుల గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. మృతి చెందిన ఇద్దరిని పోలీసులు పోస్టుమార్గం నిమిత్తం మృతదేహాలను అల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సముద్ర స్నానానికి వెళ్లి మరొకరు...

బిట్రగుంట (నెల్లూరు), జనవరి 16 ప్రభాతవార్త: బోగోలు మండలం చెంచులక్షి ్మ పురం గ్రామానికి చెందిన అరుణ(36)గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తాటిచెట్లపాలెం సముద్రతీరాన స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందింది. మృతురాలి సోదరుడు రాజా ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని శుక్రవారం శవ పరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసును బిట్రగుంట ఎస్ఐ ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లీ, కొడుకు మృతి

కొరిసపాడు, జనవరి 16 ప్రభాతవార్త: టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న తల్లి కొడుకులను బొలెరో వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఇరువురు మృతిచెందారు. ఈ సంఘటన శుక్రవారం జాతీయ రహదారిపై మేదరమెట్ల, వెంకటాపురం గ్రామాల మధ్య జరిగింది. వివరాలలోకి వెళ్తే మండలంలోని పిచ్చికల గుడిపాడు కు చెందిన తాడి మహాలక్ష్మి, తన కుమారుడు వెంకయ్యతో కలిసి టీవీఎస్ వాహనంపై అద్దంకి వెళ్తున్నారు. జాతీయ రహదారిపై వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన బొలెరో వాహనం వీరు ప్రయాణిస్తున్న మోపెడ్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తల్లి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలిస్తుండగా మహాలక్ష్మి (73), వెంకయ్య (55) మరణించారు. ఈసంఘటనపై మేదరమెట్ల ఎస్ఐ మొహమ్మద్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అద్దంకి బస్టాండ్‌లో ఆర్‌టిసి ఉద్యోగి మృతి

అద్దంకి, జనవరి 16 ప్రభాతవార్త: బస్సు ఢీకొడంతో విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగి మృతి చెందారు. శుక్రవారం అద్దంకి బస్టాండ్‌లో ఆర్‌టిసి బస్సు వెనుకకు వస్తూ విశ్రాంత ఆర్టిసి ఉద్యోగిని ప్రమాదవశాత్తు ఢీకొన్న ఘటనలో పట్టణానికి చెందిన వి చెన్నకేశవులు (68) అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన స్థానిక బస్టాండ్‌లో నరసరావుపేట పాయింటు వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే ఒంగోలు వినుకొండ సర్వీస్ ముగించుకొని డిపో పాయింట్‌లోకి బస్సు వెళుతున్న సమయంలో వెనుక వైపు బస్సు చెన్నకేశవులని ఢీకొనడంతో చక్రాలు క్రిందపడి నుజు నుజ్జయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ప్రమాద వివరాలను సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం చెన్నకేశవులు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### తిమ్మనపాలెం వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన కారు

# నెల్లూరు జిల్లా టిడిపి నేత మృతి

కొరిసపాడు, జనవరి 16 ప్రభాతవార్త: అతి వేగంగా వెళుతున్న కారు డివైడర్ను ఢీకొనగా ఒకరు మృతి చెందగా, ఇరువురు గాయాలయ్యాయి. ఈ సంఘటన మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగింది. వివరాలలోకి వెళితే నెల్లూరుకు చెందిన మైనార్టీ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ జాఫర్ షరీఫ్ ఇరువురు వ్యక్తులతో కలసి నెల్లూరు వెళుతుండగా మార్గ మధ్యంలో తిమ్మనపాలెం గ్రామం వద్ద డివైడర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్‌కి తరలించగా చికిత్స పొందుతూ జాఫర్ షరీఫ్ మరణించారు. ఘటనపై మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీలో ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం

- ప్రతి రోజు 25 మంది మృతి
- ప్రభుత్వ గణాంకాల్లో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకుంది. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే, ప్రతి రోజు 25 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2024లో శ్వాసకోశ వ్యాధులతో 9,211 మరణాలు సంభవించాయి. ఇది 2023లో 8,801 నమోదు కాగా, ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అధికారుల అంచనా. ఉబ్బసం, న్యుమోనియా, ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ వంటి వ్యాధులే ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు గుర్తించారు. కాలుష్య భరితమైన గాలి, దుమ్ము, పొగ, వాహనాల ఉద్గారాలు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. ఈ వ్యాధులు వృద్ధులకే పరిమితం కాకుండా పిల్లలు, యువతను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఇది ఆందోళనకర విషయంగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే 2023లో గుండెపోటు, స్ట్రోక్, గుండె ఆగిపోవడం వంటి కారణాలతో 15,714 మంది ప్రాణాలు కోల్పోగా, 2024లో 21,262 మంది మృతి చెందారు. ఒత్తిడితో కూడిన జీవనశైలి, వ్యాయామం లేకపోవడం, అసమతుల ఆహారం, కాలుష్యం వంటి అంశాలతో గుండెపోటు మరణాలు కూడా పెరిగాయి. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అణుకులో హోంమంత్రి అనిత

## సంక్రాంతి వేడుకల్లో గిరిజనులతో కుటుంబ సమేతంగా పాల్గొన్న మంత్రి



కోటవురట్ల(అనకాపల్లి), జనవరి 16 ప్రభాతవార్త: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకులో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అణుకులోని పరిదేశమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అనిత, అనంతరం సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులతో ఎంతో ఆత్మీయంగా మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ప్రాణాలు కోల్పోయామని పేర్కొంటూ, రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన మంత్రి అనిత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించి, వారికి పుస్తకాలు పంపిణీ చేయగా, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించి, గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు నిఖిల్, కుమార్తె రేష్మిత శ్రీ కూడా పాల్గొన్నారు. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీ షర్ట్స్‌ను మంత్రి కుమారుడు నిఖిల్ అందజేశారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి బహుకరించారు. అణుకు చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాన్ని మంత్రి అభినందించగా, యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ మీతో కలిసి ప్రశాంతంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చానని, మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అణుకు గ్రామానికి ఏం కావాలో అన్నీ చేస్తానని చెప్పారు. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతోనే వచ్చానన్నారు. మీ పిల్లలు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. 2014 నుంచి 2019 వరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అణుకు గ్రామంలో రేషన్ డిపో, త్వరలో సెల్ టవర్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న 20 మంది పిల్లలు ఉన్నారని, అందులో ఇద్దరు బాలికలు డిగ్రీ చదవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అణుకులో ప్రతి ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.

# సంక్రాంతికి రెస్ట్ తీసుకుని సిఎం చంద్రబాబు రీఛార్జ్ అయ్యారు

## జగ్గయ్యపేట గ్రామోత్సవ సభలో ఎంపి కేశినేని శివనాథ్



జగ్గయ్యపేట, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్రాంతి తీసుకుని రీఛార్జ్ అయ్యారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కనుమ గ్రామోత్సవ వేడుకకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపి చిన్ని మాట్లాడుతూ రాష్ట్రం అంతటా పండుగ వాతావరణం నెలకుందన్నారు. చంద్రబాబు రెస్ట్ తీసుకుని తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు రెడీ అయ్యారన్నారు. అలాగే పండుగ సందర్భంగా ప్రజలంతా ఎంజాయ్ చేసి రీఛార్జి అయ్యారంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గం వారు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని, ఎక్కడ దేవాలయం ఉన్నా అక్కడ ఆర్యవైశ్యుల సత్రాలు కన్పిస్తాయన్నారు. ఉపాధులు కల్పించటం, ఆర్థికపరంగా ప్రధాన భూమికకు ప్రాతినిధ్యం వహించటం ఆర్యవైశ్యులు నిర్వర్తించే కర్తవ్యాల్లో అభినంద నీయమైనదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆర్యవైశ్య సామాజికవర్గం వారు కూటమికే ఓట్లువేసి మంచి ప్రభుత్వం రావాలని కోరుకున్నారన్నారు. జగ్గయ్యపేటలో భారీ ఎత్తున కనుమ సంబరాలు కులమతాలకు అతీతంగా తలబెట్టటం అందుకు తనను ఆహ్వానించటం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. సభలో కర్రసాము ప్రదర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ రాబోవు విజయవాడ ఉత్సవ్‌లో కూడా కర్రసాము చేయాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ-హైదరాబాద్ రహదారిలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కనుమ వేడుకలను జరుపుకోవటం, పశువులను ఆరాధించటం వంటి సంప్రదాయాలను పాటించటం హర్షనీయమని, ఎమ్మెల్యే రాజగోపాల్ ఇంకా యువకుడిగా మారుతున్నారని, ఆయన చేసిన కర్రసాము అద్భుతమని అన్నారు. ఏపి ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఈవేడుకలు చూస్తుంటే తన మనసు పులకరించిందన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ చేసిన కర్రసాము తనను ఎంతగానో ఆకట్టుకుందని సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ప్రముఖులు శ్రీరాం ధనుంజయ, ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నూకల బాలకృష్ణ (బాల), మున్సిపల్ మాజీవైస్‌చైర్మన్ నూకల కుమారరాజ తదితరులు పాల్గొన్నారు.

# జెసి ప్రభాకర్ రెడ్డి సవాల్ స్వీకరిస్తున్నా!

## తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో: రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైనా చర్చకు సిద్ధం.. మీరు అనుమతులు ఇప్పించండి... నా కుటుంబం మాత్రమే వచ్చి నిజాలు చెబుతాం. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు సమాచారము ఇచ్చి ఇద్దరి మధ్య చర్చకు డేట్లు ఫిక్స్ చేయాలని వైసిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేకంగా జెసి ప్రభాకర్ రెడ్డికి సవాల్ విసిరారు. చర్చ కొస్తే రాయలసీమ పౌరుషం ఏంటో చూపిస్తానంటూ టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఇటీవల తీవ్రస్థాయిలో ఆరోపణ చేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డి పై సవాల్ విసిరారు. ఆ సవాల్ పై కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలపై జెసి విమర్శలు చేయడం హాస్యాస్పదం అని కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. జెసి ప్రభాకర్ రెడ్డికి ఇదే నా సవాల్. కర్నూలు కొండారెడ్డి బురుజు అయినా.. అనంతపురం సప్తగిరి సర్కిల్ అయినా.. క్లాకటవర్ అయినా.. కడప కోటిరెడ్డి సర్కిల్ అయినా తాడిపత్రి అభివృద్ధిపై చర్చకు సిద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. తాడిపత్రి నియోజకవర్గంలో జెసి ప్రభాకర్ రెడ్డి 30 ఏళ్ల పాలనకు, తన ఐదేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని పెద్దారెడ్డి స్పష్టం చేశారు. ఈ చర్చకు డేట్ ఫిక్స్ చేయాలని, కలెక్టర్, ఎస్పీలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాయలసీమ పౌరుషం ఏంటో చూపించాలంటే.. అటు జెసి కుటుంబ సభ్యులు రావాలని, ఇటు తమ కుటుంబ సభ్యులు మాత్రమే వస్తారని అప్పుడు తేల్చుకుందామని సవాల్ చేశారు. ఇదిలా ఉండగా సవాళ్ల ప్రతి సవాళ్లతో తాళపతి రాజకీయం రసవతంగా మారుతోంది.

# ఎమ్మెల్యే దగ్గుపాటి అరాచకాలను కట్టడి చేయండి

## వైపిసి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దండు పాళ్యం బ్యాచ్ తరహాలో గ్యాంగులను ఏర్పాటు చేసి వాటికి దళనాయకుడిగా ఉంటూ విచ్చలవిడిగా బూ కబ్జాలు, దౌర్జన్యాలు, దందాలకు పాల్పడుతున్నారని ఇవన్నీ సీఎం చంద్రబాబుకి కనిపించవా అని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామి రెడ్డి మండిపడ్డారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నగరంలో 19 నెలలుగా దాడులు, దౌర్జన్యాలు, కబ్జాలు అధికమయ్యాయని, ఆయన మండిపడ్డారు. అనంతపురంలో ప్రశాంతత ఉంటుందని భూ కబ్జాలకు ఆస్కారం ఉండదన్న భావనతో ఎన్నో ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటున్నారన్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పనిచేశారని, ఎన్నో ప్రభుత్వాలు మారాయని, గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అలీబాబా అరడజన్ దొంగల మాదిరి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజల ఆస్తులతోపాటు టిడిపి నేతల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోతోందని ఆయన విమర్శించారు. ఇటీవల టిడిపికి చెందిన ఒక రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ తన ఆస్తిని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, మరో టిడిపి నేత మామూళ్లు ఇవ్వలేదని తన మద్యం షాపును కాల్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న టిడిపికి చెందిన వ్యక్తి మామూళ్లు ఇవ్వలేదని తమపై దాడి చేశారని, నేరుగా ఎమ్మెల్యేపైనే ఫిర్యాదు చేస్తున్నారంటే ఏ స్థాయిలో పేట్రేగి పోతున్నారో గమనించాలన్నారు. ఎమ్మెల్యే పాలేగాళ్ల తరహా రాజ్యం నడుపుతున్నారని, పాలేగాళ్ల పాలనకు ప్రజలు ఎవరూ భయపడవద్దని వైసిపి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి నిజాలు వెలికి తీయాలని ఆయన సూచించారు.




# ఆర్ఎస్‌సిఏ క్రికెట్ కప్ విజేత చెన్నై

- క్రీడలలో గెలుపు ఓటములు సహజం
- ఎపి టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ

కొరిసపాడు, జనవరి 16 ప్రభాతవార్త: క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని గెలిచిన వారికి సంతోషం, ఓడినవారు మాత్రం ఓటమిని స్పోర్టివ్‌గా తీసుకొని ఆఓటమిని విజయానికి తొలిమెట్టుగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ నూకసాని బాలాజీ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. రావినూతల గ్రామంలో రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్రీయ క్రికెట్ పోటీలు గత శుక్రవారం నుండి ప్రారంభమై 16వ తేది శుక్రవారం ముగిసాయి. కనుమ పండుగ రోజు శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌ని తిలకించడానికి నూకసాని బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. మ్యాచ్ ఫలితం అనంతరం బహుమతుల పంపిణీ సందర్భంగా జరిగిన సభలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ... ఇప్పటి బిజీ లైఫ్ లో మన సంస్కృతి మరుగున పడుతుందని ఇలాంటి కార్యక్రమాల కొరకు గ్రామాలకు వస్తే గ్రామాలలోని సమస్యలను ప్రత్యక్షంగా చూసి వాటి పరిష్కారానికి చొరవ చూపవచ్చన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఆర్ఎస్‌సిఏ చైర్మన్ కారుసాల బాబు, కార్యవర్గ సభ్యులు సింథైట్‌ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ అమరనేని ఆంజనేయులు, ధృతి డెవలపర్స్ ప్రతినిధి సింగమనేని శ్రీనివాసరావు, భ్రమరా వెంచర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్టప్ ఇండియాకు పదేళ్లు

- 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు
- 125కు పైగా యూనికార్న్‌లు
- ఆపై మహిళ భాగస్వామ్యం
- యువతకు ప్రధాని ప్రశంసలు



**న్యూఢిల్లీ, జనవరి 16:** భారత్ యువత ఆవిష్కరణలు, నూతన ఆలోచనలతో నిజమైన సమస్యలను పరిష్కరించే మార్గంలో పయనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రధాని ప్రారంభించిన 'స్టార్టప్ ఇండియా' మిషన్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్ల ప్రయాణం కేవలం ప్రభుత్వ కార్యక్రమ విజయం మాత్రమే కాదని, లక్షలాది యువత కలలు సాకారమైన ప్రయాణమని ప్రధాని మోడీ అభివర్ణించారు. పదేళ్ల క్రితం దేశంలో 500 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 2 లక్షలకు పైగా చేరిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పట్లో కేవలం నాలుగు యూనికార్న్‌లు (ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన స్టార్టప్) ఉంటే, ఇప్పుడు 125కు పైగా క్రియాశీల యూనికార్న్‌లు ఉన్నాయని, ఈ అద్భుతమైన వృద్ధి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని వివరించారు. ఈ ప్రగతితో భారత్, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఈ స్టార్టప్‌లు డీప్ టెక్, స్పేస్ టెక్, డ్రోన్ టెక్, క్వాంటం టెక్, అగ్రిటెక్, ఏఐ/ఎంఎల్ వంటి 50కి పైగా రంగాల్లో పనిచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తున్నాయని ప్రధాని అన్నారు. స్టార్టప్ ఇండియా మిషన్‌లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మోడీ అన్నారు. గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో దాదాపు 45శాతం వాటిలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా, సుమారు సగం స్టార్టప్‌లు నాన్‌మెట్రో నగరాల్లోనే ఉండటం, ఆవిష్కరణల కేంద్రాలుగా టైర్2, 3 నగరాలు ఎదుగుతున్నాయనడానికి నిదర్శనమన్నారు. ఒకప్పుడు స్టార్టప్‌లను వైఫల్యానికి దారితీసే మార్గంగా, కేవలం సంపన్నుల పిల్లలకే పరిమితమైనవిగా చూసేవారని, కానీ స్టార్టప్ ఇండియా కార్యక్రమం ఈ దృక్పథాన్ని పూర్తిగా మార్చేసిందని తెలిపారు. "నా ముందు కొత్తగా ఆవిర్భవిస్తున్న భారత్ భవిష్యత్తు కనిపిస్తోంది" అని స్టార్టప్ వ్యవస్థాపకులను ఉద్దేశించి మోడీ అన్నారు. "మీ కలలే ఈ దేశ ప్రగతికి చోదక శక్తి" అని కొనియాడారు. డిజిటల్ స్టార్టప్‌లు, సేవా రంగంలో మనం అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు తయారీ రంగంపై కూడా మన స్టార్టప్‌లు మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని పిలుపునిచ్చారు.



గోశాల నుండి సేకరించిన పాలతో శ్రీచక్ర నవణార్చన నిర్వహిస్తున్న దృశ్యం

# గోశాల పాలతో పూజాదికాలు

## ఇఓ, చైర్మన్ల నిర్ణయం... భక్తుల హర్షం

ఇంద్రకీలాద్రి, జనవరి 16, ప్రభాతవార్త: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన శ్రీ చక్ర నవారాణార్చన పూజలో పోరంకిలోని దేవస్థానం గోశాల నుండి నేరుగా సేకరించిన తాజా గోక్షీరాన్ని (ఆవు పాలను) వినియోగిస్తున్నారు. తాజా గోవు పాలు వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను గౌరవించినట్లవుతుందని, పూజా కార్యక్రమాల పవిత్రత మరింత పెరుగుతుందని ఆలయ ఈవో పేర్కొన్నారు. ఈ చర్యపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోనూ పూజాదికాలకు ఇదేరీతిలో స్వచ్ఛమైన గోక్షీరం వినియోగించాలని కోరుతున్నారు. కనుమ పండుగను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రి దుర్గా దేవస్థానంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. దేవ స్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వి.కె. శీనా నాయక్ పాల్గొన్నారు. శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నినాలా జయసూర్య దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వారికి వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం మరియు శేష వస్త్రాన్ని అందచేశారు. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. గో సంరక్షణ ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన కూర్మాల పాండురంగారావు కుటుంబ సభ్యులు కూర్మాల భవ్యశ్రీ వారి పేరిట రూ.1లక్షను ఆలయ అధికారులకు అందజేశారు. శ్రీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు హైదరాబాద్‌కు చెందిన గద్దం వెంకటశివాజీ దంపతులు రూ.1,00,116/-లు ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు.



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం



# వైభవంగా మల్లికార్జునస్వామి తెప్పోత్సవం

నెల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త-వైద్యం: నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇక్కడ వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి తెప్పోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి తెప్పోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సర్వాలంకార భూషితులైన స్వామి, అమ్మవార్లు రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై కొలువుదీరారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారు కాలువలో జలవిహారం చేస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మనోహర దృశ్యాన్ని తిలకించడానికి సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలిరావడంతో మైపాడు గేట్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లో తాను మంత్రిగా, అబ్దుల్ అజీజ్ మేయర్‌గా ఉన్న సమయంలోనే స్థానికుల కోరిక మేరకు ఈ ఘాట్‌ను అభివృద్ధి చేసినట్లు గుర్తుచేశారు. భక్తుల సౌకర్యార్థం కాలువకు ఇరువైపులా అత్యాధునిక సౌకర్యాలతో పార్కును అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నుడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# హోటల్‌లో విగతజీవిగా రాజకుమారి పెహ్లావి



**లండన్, జనవరి 16:** రాజభవనాల్లో పుట్టి, కనీవినీ ఎరుగని వైభవంతో గడిపిన ఆమె జీవితం అర్ధాంతరంగా ముగిసింది. ఇరాన్ చివరి చక్రవర్తి మహమ్మద్ రెజా పహ్లావీ, మహారాణి ఫరా పహ్లావీల చిన్న కుమార్తె, ప్రిన్సెస్ లైలా పహ్లావీ తన 31 ఏళ్ల వయసులోనే లండన్‌లోని ఓ హోటల్ గదిలో విగత జీవిగా కనిపించారు. రాజకీయ సంక్షోభం కారణంగా చిన్నతనంలోనే దేశాన్ని విడిచి వెళ్లాల్సి రావడం, తండ్రి మరణం ఆమెను జీవితాంతం వెంటాడాయి. తీవ్రమైన మానసిక సంఘర్షణకు లోనై చివరికి ఆత్మహత్య చేసుకున్నారు.

1970లో టెహ్రాన్‌లో జన్మించిన లైలా పహ్లావీ బాల్యం రాజ వైభోగాల మధ్య గడిచింది. 1979లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. షా పాలన కూలిపోవడంతో, అప్పుడు 9 ఏళ్ల వయసున్న లైలా తన కుటుంబంతో సహా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. వివిధ దేశాల్లో తలదాచుకున్నాక, 1980లో ఆమె తండ్రి మరణించారు. ఈ ఘటన 10 ఏళ్ల లైలా మనసుపై చెరగని గాయాన్ని మిగిల్చింది. అమెరికాలో స్థిరపడిన లైలా, ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మోడల్‌గా కూడా పనిచేశారు. అయితే, బాహ్యప్రపంచానికి కనిపించినంత అందంగా ఆమె జీవితం లేదు. తీవ్రమైన డిప్రెషన్, అనోరెక్సియా (ఆహారం తినకపోవడం), నిద్రలేమి వంటి సమస్యలతో ఆమె పోరాడారు. దేశం విడిచి వెళ్లాల్సి రావడం, తన గుర్తింపుపై ఏర్పడిన సంక్షోభం ఆమెను మానసికంగా కుంగదీశాయి. చివరికి 2001, జూన్ 10న లండన్‌లోని లియోనార్డ్ హోటల్‌లో ఆమె మరణించి కనిపించారు. నిద్రమాత్రలు మోతాదుకు మించి తీసుకోవడంతో పాటు, రక్తంలో కొకైన్ ఆనవాళ్లు కూడా ఉన్నాయని పోస్టుమార్టంలో తేలింది.

17-1 pg 9.qxdo/p:17-1 pg 9.qxd 1/1/02 6:26 AM Page 1



ఫ్యాషన్ ఫ్యాషన్

# దుస్తులపై మెలికల ముగ్గులు







చుక్కలు పెట్టి, గీతలు మెలికలు తిప్పుతూ అందమైన చిత్రంగా తీర్చిదిద్దారు ముగ్గంటే ప్రతి మహిళకే అభిమానమే! అసలే సంక్రాంతి రోజులు, నెలపట్టి మరీ వాకిళ్లని పెద్ద పెద్ద రంగవల్లికలతో ఈ తీర్చిదిద్దుతుంటారు. ఆనాదిగా వస్తున్నదైనా ఒప్పందం మనక ి ప్రత్యేక అభిమానమంటే కాదనడం కష్టమే. నేటి తరం అమ్మాయిలూ అందుకు మినహాయింపు కాదు. పైగా వాళ్ళు దీన్ని ఆర్ట్ నే కాదు, ఒత్తిడిని తగ్గించే మందుగానూ చూస్తున్నారు. కాబట్టే, పుస్తకాల మీద, వాకిళ్ల ముందు చుక్కలతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇంత ప్రాముఖ్యం ఇస్తున్నాం కదా! దుస్తుల్లో తెద్దామను కున్నారో తెలియదు కానీ... ఇలా

# సముద్రంలో సాహస వనితలు



నీలి సముద్రం.. కను చూపు మేరంతా నీళ్లు... ఊహించుకోవ డానికి ఆ చిత్రం ఎంత బాగుంటుందో! దాన్నే మరో కోణంలోచూద్దాం. భీకరంగా వీచే గాలులు... ఎగసిపడే రాకాసి అలలు, జోరున పడేవాన... తుపానులు ఇప్పుడేమనిపిస్తోంది? భయం ఆవరిస్తుంది కదూ! అలాంటి వాతావరణంలో సత్తా చాటుతున్నారు భారత సైనికురాళ్లు! పాయింట్ నీమో... పసిఫిక్ సముద్రంలో ఒక నిర్జన ప్రదేశం. ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకల్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇక్కడ కూల్చేస్తుంటారు. దీనికి అంతరిక్ష నౌకల మరుభూమిగానూ పేరు. ఈ ప్రమాదకరమైన చోటు నుంచి నీళ్లను సేకరించారు మన లెఫ్టినెంట్ కమాండర్లు **దిల్నా, రూప** ఆ ఘనత సాదించిన తొలి భారత మహిళలుగా చరిత్ర సృష్టించారు. అత్యంత శీతల ప్రదేశంగా కేప్ హార్న్‌కు పేరు. ఇది అంటార్కిటికాకు 800కి.మీ. ఉంటుంది. అత్యంత వేగంతో వీచే గాలులు, 5మీ. మేర ఎగసిపడే అలలు. అత్యంత ప్రమాదకరమైన ప్రదేశమని చెప్పే దాన్ని దాటారు ఈ ఇద్దరు నేవీ ఆఫీసర్లు, 'కేప్ హార్నర్స్'గా పేరు సంపాదించుకున్నారు. ఎనిమిది సముద్రయానంలో తుపానులు, భీకర గాలులు వంటి ఎన్నో వాతావరణ పరీక్షలు దాటి 25,400 నాటికల్ల లక్ష్యం పూర్తయింది. స్త్రీశక్తికి ప్రతీకగా నిలిచారు. వీళ్లిద్దరి సముద్ర ప్రయాణం గత అక్టోబరులో 'ఐఎన్ఎస్వీ తరిణి' మొదలైంది. గోవాలో శ్రీకారం. చుట్టిన ఈ సాహసయాత్ర దక్షిణాఫ్రికాలోని కేపెన్కు చేరుకుని... 8నెలల తరవాత ఈ ఏడాది ఆగస్టులో తిరిగి గోవాలో ముగిసింది. మధ్యలో సరకులు, మెయింటనెన్స్ కోసమే వీళ్లు కొన్ని. పోర్టో ఆగారు మిగతా అంతా ప్రయాణమే. దేశం నుంచి ఇద్దరు మాత్రమే నిర్వహించిన పైనే యాత్రగానూ వీరిద్దరూ చరిత్ర సృష్టించారు. సముద్రంలో ఆపదలో చిక్కుకున్న వారికి సాయం చేయడం, అక్రమ రవాణా, చొరబాట్లను అడ్డుకోవడం వంటివెన్నో వీరి బాధ్యతలు. అలాంటప్పుడు హార్స్ నెవిగేషన్, సమాచారం ఇవ్వడం, టెక్నికల్ అంశాలు, ప్లానింగ్‌లపై అవగాహనతోపాటు నిర్భయంగా అత్యా రిస్క్ తీసుకోవడానికి ఉండేవారి అవసరమే ఎక్కువ వాటిని బిజాత చేయడానికి మన నేవీ 'ఓషన్ సెయిలింగ్ ఎక్స్ పెడిషన్స్' ని ఉంచుతుంది. సముద్ర నౌకాయాన నేవీ సాహసాల్లో భారత ఉనికి ముఖ్యంగా మహిళా శక్తిని తెలియజేయాలన్న ఉద్దేశ్యమూ ఇప్పుడు ఎనిమి భాగమే. ఫలితంగానే లెఫ్టినెంట్ కమాండర్లు దిల్నా, రూపాలతో నావికాసాగర్ పరిక్రమ2. ప్రారంభమైంది. దీనికోసం వీళ్లు మూడేళ్ల కఠినమైన శిక్షణనీ తీసుకున్నారు.



**ఈసారి బృందంగా...** 'సాగర ప్రదక్షిణ' ఇదీ మన సైన్యంలో నారీశక్తిని నిరూపించడానికి ప్రారంభించిన సాహసయాత్రే! అయితే ఈసారి బృందంగా ప్రయాణమయ్యారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన పదిమంది మహిళా అధికారులు భాగమయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరులో వీరి యాత్ర ముంబయిలో జరగనుంది. దేశీయంగా నిర్మించిన 50 అడుగుల 'ఐఏఎస్వి త్రివేణి' నౌకలో 9 నెలలపాటు వీరి ప్రయాణం సాగనుంది. సుమారు 26వేల నాటికల్ మైళ్ల చరిత్ర సృష్టించనుండి బృందం. ఇందులో భాగంగా అత్యంత ప్రమాదకరమైనవిగా పేరున్న మూడు గేట్‌కేప్లు... కేప్ లీవిన్, కేప్ హార్న్, కేప్ ఆఫ్ గుడ్ హోప్లు, దక్షిణ మహాసముద్రం, డ్రెక్ పాసేజ్‌లో వీరి ప్రయాణం సాగనుంది ▫

# విశ్వమంతా వ్యాపించి..

**వామనస్వామి, బలి** చక్రవర్తిల కలయిక మహత్తరమైంది. ఆ దేవ దేవుడు అప్పుడు నరసింహుడి రూపం దాలిస్తే.. ఇప్పుడు వామనుడిలా అవతరించాడు. మహాదాత, గొప్ప బలశాలి అయిన బలి.. తన వద్దకు వచ్చిన వామనుడిని సగౌరవంగా స్వాగతించి, సత్కరించాడు. 'బ్రాహ్మణోత్తమా! ఏం కావాలో కోరుకో' అన్నాడు. వామనమూర్తి మూడడుగుల నేల ఇస్తే చాలంటే. అంగీకరించాడు బలి. 'నీ వినాశనం కోసమే విష్ణు మూర్తి మారువేషంలో వచ్చాడు. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకో!' అని గురువు శుక్రాచార్యుడు హెచ్చరించినా మాట తప్పలేదు బలి. అప్పుడు స్వామి ఒక అడుగుతో భూమండలాన్ని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించాడు. మూడో అడుగును ఆ దానశీలి. శిరసు పైనే మోపి, అధఃపాతాళానికి తొక్క టానికి సిద్ధమయ్యాడు. 'వామన జయంతి'ని కేరళవాసులు 'ఓనమ్'గా వేడుక చేసుకుంటారు. వామనమూర్తి బలిని శిక్షించే ప్రదేశానికి చక్రవర్తి ధర్మపత్ని వింధ్యావలి, ప్రహ్లాదుడు, బ్రహ్మ దేవుడు, విచ్చేశారు. బలి తన మనవడే అయినా.. అతడి అహంకారాన్ని అణచివేసిన విష్ణులీలకు ప్రహ్లాదుడు ఆనందించాడు. బలి అర్ధాంగి వింధ్యావలి మాత్రం 'స్వామీ! తాను మాట ఇవ్వకుండా కట్టుబడి, ఎలాంటి సందేహం మూడు లోకాల్నీ ధారదత్తం చేశాడు కదా! మరి అలాంటి నా భర్తను ఎలా శిక్షించావు? ఇది ధర్మమా? అని ప్రశ్నించింది. బ్రహ్మదేవుడు కూడా స్వామీ! బలిచక్రవర్తి సంపదల తృణప్రాయంగా సమర్పించే గొప్పదాత. అటువంటి బలిని శిక్షించటం న్యాయమా? అని సందేహాన్ని వ్యక్తం చేశాడు. అప్పుడా పరంధాముడు ప్రసన్నవదనంతో ఎవరిపై నేను కరుణ చూపా లని అనుకుంటానో.. ముందుగా వారి సకల సంపదలను హరించే స్తాను. సంసార సంబంధమైన మైకంలో పడి ఎవరు లోకాన్నీ, నన్ను దిక్కిస్తారో అతడు అనేక జన్మలెత్తి అవస్థలు పడతాడు. ధనం, వయసు, రూపం, విద్య, బలం, ఐశ్వర్యం, కర్మల వల్ల వచ్చే గర్వాన్ని చుడండి, ఎలాంటి మాలిన్యం లేనివారిని రక్షిస్తాను. నన్ను నమ్ముకున్న ఎన్నడూ లోభం, అభిమానం, సంసారం, వైభవం అనే వాటి వలన చెడిపోరు అని స్పష్టం చేశారు. తాను బంధించినా బలిచక్రవర్తి కోపోద్వేగా లకు లోను కాకుండా నిశ్చలంగా నిలబడటాన్ని చూసి విష్ణుమూర్తి హర్షించాడు. ఆ దానవాగ్రజుని భవిష్యత్తు లో దేవ లోకానికి అధిపతి అయిన దేవేంద్రుణ్ణి చేస్తానన్నాడు. బలిచక్రవర్తి దానవుడైన దేవదేవుడిపై అపార భక్తిని చూపినందుకు స్వామి కృపకు పాత్రుడయ్యాడు. ▫

# పంచరతన్ లడ్డు



**కావలసిన పదార్థాలు:** తెల్ల నువ్వులు: అర కప్పు, అవిసెలు: అర కప్పు, గుమ్మడి గింజలు: అర కప్పు, పొద్దు తిరుగుడు గింజలు: అర కప్పు, సబ్జా: అర కప్పు, ఎండు ద్రాక్ష : ఒక కప్పు, యాలకులు: రెండు లేదా మూడు.

**తయారీ విధానం:** ముందుగా అన్ని రకాల గింజల్నీ విడివిడిగా నూనె లేకుండా దోరగా వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి మెత్తగా పొడి చేసుకుని చివరగా ఎండుద్రాక్ష, యాలకులు వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. మెత్తగా అయిన మిశ్రమాన్ని గిన్నెలోకి తీసుకుని చిన్నచిన్న లడ్డూలు చుట్టుకుంటే సరి. ▫

ఆరోగ్య భాగ్యం

# తీపి రుచి

నాలుకన కొన భాగంలో తీపి రుచిని తెలిపే రుచి మొగ్గలుంటాయి. తీపి తిన్నప్పుడు నోరు తియ్యగా అవుతుంది. స్వీట్‌నెస్ అనేది కాంప్లెక్స్ ఫిజియోలాజికల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. వి రెండు రకాలు అని చెప్పవచ్చు.

**నేచురల్ షుగర్స్ :** గ్లూకోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, మాల్టోజ్, లాక్టోజ్ అనే 5 ఎనర్జీని, విటమిన్స్‌ని కల్గి ఉంటాయి. **ఉదా:** ఆపిల్ అరటి, చెర్రీస్, కివి. మాంగో, తేనె, మెలన్స్, బొప్పాయి, పియర్, పీచెస్, ఆప్రికాట్ వంటి పండ్లు. చిలగడ దుంపలు, బీట్‌రూట్, క్యారట్, దొస, ఆలివ్, పొటాటో వంటి కూరగాయలు. జీడి కోకోనట్స్ పిస్తావంటి నట్స్ మొదలైనవి నేచురల్ షుగర్స్. 2. అన్‌నేచురల్ షుగర్స్: వీటిలో కెమికల్ కాంపౌడ్స్ అయిన ఆల్డిహైడ్ కీటోన్స్, షుగర్ ఆల్కహాల్ ముఖ్యమైనవి. ఆమినో ఆసిడ్స్‌గల పదార్థాలు అలనైన్, గ్లైసిన్, సెరీన్. ఉదా: కాండ, ఫ్రూట్ జ్యూస్, కేక్, కుకీస్. ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్ : దీన్నే షుగర్ సబ్‌స్టిట్యూట్స్ లేదా ఫుడ్ అడిటివ్స్ అంటారు. వీటినే కృత్రిమ చక్కెర పదార్థాలు అంటారు. ఉదా: ఆస్పార్టైమ్, ఎసిసల్ఫేమ్ శాక్రిన్, సూక్రలోస్, మిరాక్యులిన్, స్టీవియా.

దీనిలో ఎటువంటి కేలరీలుండవు. నెగటివ్ ఎఫెక్ట్స్ కల్గి ఉంటాయి. ఇది మాములు షుగర్ కన్నా 600 రెట్లు ఎక్కువ తీపిగా ఉండడం వల్ల ఆరోగ్యంపై విపరీత మైన ప్రభావాన్ని చూపుతుంది. దీనివల్ల కేన్సర్స్ ఎక్కువగా వచ్చే అవకాశముంది. రెండు మొక్కల ప్రోటీన్స్ మిరకులిన్, కురుక్కులిన్ పుల్లని ఆహారమైన తీపి రుచిని కల్గిస్తాయి.

**కారణాలు :** చక్కెర శరీరానికి శీఘ్రశక్తిని అందించే ఒక సాధారణ కార్బోహైడ్రేట్. ఇది వాత పిత్తాన్ని తగ్గించి, కఫాన్ని ఎక్కువ చేస్తుంది. కీటోజెనిక్ డైట్‌ని తీసుకున్న, శ్వాసనాళాల్ని ప్రభావితం చేసే అంటు వ్యాధులు వచ్చిన తక్కువ కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ, సైనస్ ఇన్ఫెక్షన్స్, డయాబెటిస్, థైరాయిడిజమ్, వచ్చినపుడు లాలాజలంలో అధిక గ్లూకోజ్ ఉంటుంది. న్యూరాలాజికల్ కండీషన్స్, నర్వ్‌డామేజ్, మూర్ఛలు, స్ట్రోకో ఆసిడ్ రిఫ్లెక్స్ ఉన్న గర్భధారణలో హార్మోనల్ ఇంబాలెన్స్, విటమిన్ల లోపం కల్గి కీమో థిరపీ వల్ల మందుల వాడకం, వల్ల లంగ్, కోలన్ కేన్సర్, చెవి ఇన్ఫెక్షన్, బి12, జింక్ లోపాలు, చిగుళ్ళ వాపు ఉన్న కొన్ని మందుల సైడ్‌ఎఫెక్ట్స్ వల్ల, పెగార్స్, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలున్న, రసాయనాల వాడకం వల్ల సుడోమొనాస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల నోటిలో తీపి రుచి వస్తుంది. స్ట్రెస్‌లో గ్లూకో కార్టికాయిడ్స్ వల్ల డైరక్ట్‌గా టెస్ట్ రిసెప్టర్స్‌పై పని చేయడం వల్ల. కిడ్నీ, లివర్ డిస్‌ఫంక్షన్స్ వల్ల, అసిడోసిస్ వల్ల రుచిలో తేడా వస్తుంది. కొన్ని రకాల పురుగుల మందులు, స్మోకింగ్ చేయడంవల్ల 30% జెనిటిక్‌గా టిఎఎస్1 ఆర్, టిఎఎస్1 ఆర్2, టిఎఎస్1 ఆర్3 జీన్స్‌వల్ల, ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల తీపి రుచిలో తేడాలుంటాయి.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి


# 'మన శంకర వర ప్రసాద్ గారు' సక్సెస్ పార్టీ




మెగాస్టార్ చిరంజీవి మెగా ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం కేవలం రెండు రోజుల్లోనే రికార్డులను బద్దలు కొట్టి, సంచలనాత్మకంగా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 120 కోట్లు వసూలు చేసింది. ఇండియాలో దృఢమైన జోరును కొనసాగిస్తూ, ఉత్తర అమెరికాలో 2 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువవుతున్న తరుణంలో మెగాస్టార్ ఇంట్లో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని, చిరంజీవి తన హైదరాబాద్ నివాసంలో ఒక గ్రాండ్ పార్టీని ఇచ్చి, ఆ సాయంత్రాన్ని సంక్రాంతి వేడుకల కొనసాగింపుగా మార్చారు. తారల సందడితో కూడిన వేడుకక ు రామ్ చరణ్, వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ వేడుకను విజయోత్సవంగా మాత్రమే కాకుండా ముందస్తు భోగి, సంక్రాంతి సంబరాలుగా ఆనందంగా జరుపుకున్నారు. టీంలో కనిపించిన ఐక్యత, సినిమాకు లభిస్తున్న డ్రీమ్ రన్ కలిసి ఈ వేడుక మెగా మెమరబుల్ మూమెంట్‌గా నిలిచింది.

తెర


# 'ఎల్లమ్మ' తో దేవి శ్రీ హీరోగా అరంగేట్రం



అద్భుతమైన కథలని ఎన్నుకునే విజనరీ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, బలగం ఫేమ్ డైరెక్టర్ వేణు యెల్దండి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'ఎల్లమ్మ'ను రూపొందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి చిత్రంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన వేణు పవర్ ఫుల్, ఆధ్యాత్మికతతో నిండిన కథని సిద్ధం చేశారు. ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లతో దశాబ్దాలుగా సంగీత ప్రపంచాన్ని ఏలిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కెమెరా ముందు అడుగుపెడుతున్నాడు. ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేయడం ఎక్స్‌యిట్మెంట్ ని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ అరంగేట్రానికి ఆయన ఎంచుకున్న సబ్జెక్ట్ ఆయన ఎనర్జీ, క్రియేటివ్ పర్సనాలిటీకి పర్ఫెక్ట్ యాప్ట్. ఇందులో హీరోగా నటించడమే కాకుండా చిత్రానికి సంగీతాన్ని కూడా డిఎస్‌పినే అందిస్తున్నారు. ఎల్లమ్మ సినిమా దైవిక శక్తి నేపథ్యంగా, స్థానిక సంప్రదాయాలు, జానపద విశ్వాసాలు, ఆధ్యాత్మిక భావాన్ని బలంగా ప్రతిబింబించేలా రూపొందుతోంది. మకర సంక్రాంతి శుభ సందర్భంగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా మిస్టికల్ వరల్డ్‌కు అద్భుతంగా పరిచయం చేసింది. తుఫాను నడుమ, చెట్టుకు ఆనించి ఉన్న కొడవలి పక్కన, ఒంటి మీద చొక్కా లేకుండా ఒక వ్యక్తి నడుముకు డోలు కట్టుకొని రాయిపై కూర్చుంటాడు. వెనుక నుంచి తేలుతూ వచ్చిన వేపాకు అతని వెనుక నెమ్మదిగా వాలుతుంది. అతను తిరిగే క్షణంలో.. పర్షిగా దేవి శ్రీ ప్రసాద్ కనిపించడం అదిరిపోయింది.

అద్భుతంగా ఆవిష్కరిస్తున్నాయి. ఐశ్వర్య మీనన్ మరో కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, జయప్రకాష్, మురళి శర్మ, బి.ఎస్. అవినాష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాగబంధం భారతదేశంలోని పురాతన విష్ణు దేవాలయాల నేపథ్యంలో సాగుతుంది. ఈ కథాంశం నాగబంధం సంప్రదాయంలోని పవిత్ర రహస్యాలను అన్వేషిస్తుంది,

# 'కటాలన్' సెకండ్ షాకింగ్ లుక్ రిలీజ్



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మించిన గ్రాండ్ యాక్షన్ థ్రిల్లర్ 'కట్టాలన్' సెకండ్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఫస్ట్ లుక్ తర్వాత, రెండవ లుక్ మరింతగా ఆశ్చర్యపరిచేలా రూపొందించారు. ఏనుగుల వేట నుండి ప్రేరణ పొందిన ఉత్కంఠభరితమైన మాస్ యాక్షన్‌ను సూచిస్తూ, ఈ పోస్టర్ మలయాళ సినిమా చరిత్ర లో మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో ఆంటోనీ వర్గీస్‌ను పరిచయం చేస్తుంది. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే, ఆంటోనీ వర్గీస్‌ను ఫస్ట్ లుక్ లోనూ, తాజాగా విడుదలైన సెకండ్ లుక్‌లోనూ పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు. మలయాళ సినిమా చరిత్రలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా నిలవనున్న 'కటాలన్', మే 14, 2026న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. షరీఫ్ మహమ్మద్ నిర్మించిన పాన్‌ఇండియన్ బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' తర్వాత క్యూబ్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ నుండి వస్తున్న మూవీ. మాస్ అప్పీల్ , యాక్షన్ పరంగా ఈ సినిమా 'మార్కో'ను అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకుందని పోస్టర్లు సూచిస్తున్నాయి.

ఈ చిత్రం మొదటి టీజర్ జనవరి 16న విడుదల కానుంది.

# 'నాగబంధం' ఫస్ట్ లుక్ విడుదల




ఈ సమ్మర్ లో పాన్‌ఇండియా థియేటర్లలో రిలీజ్ అభిషేక్ నామా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'నాగబంధం', విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం, ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. ఈ చిత్రం ఇప్పటికే తన గ్రాండ్ స్కేల్, ఆధ్యాత్మిక కథాంశంతో సంచలనం సృష్టిస్తుండగా, ఇప్పుడు చిత్ర బృందం హీరోయిన్ నభా నటేష్ ను పార్వతి పాత్రలో పరిచయం చేస్తూ ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా విడుదల చేసిన ఈ పోస్టర్‌లో, నభా నటేష్ అద్భుతమైన, సాంప్రదాయ లుక్ లో కనిపిస్తుంది. హుందాతనం, పవిత్రత, ఆధ్యాత్మికత వెదజల్లుతోంది. ఆమె ముఖంలో కనిపించే ఆత్మీయమైన భావం, భక్తి, పురాణాల మూలాల నుంచి పుట్టిన పాత్రను సూచిస్తుంది. పోస్టర్‌కు మరింత వైభవాన్ని జోడిస్తూ ఆమె చేయి సమీపంలో నీలి రంగు పక్షి దర్శనమిస్తుంది. పక్కనే రాజసంగా నిలిచిన నెమలి, వెనుక కనిపించే ఆలయ నేపథ్యం ఈ అన్నీ పాత్రను

# 'పల్నాడు' టైటిల్ పోస్టర్ రిలీజ్



రోహిత్ వర్మ వర్మ హీరోగా గోవింద రెడ్డి చందా దర్శకత్వంలో క్రేజీ కింగ్స్ స్టూడియోస్ లిలిశి బ్యానర్ పై ఓ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు అందించిన మేకర్స్ ఈ సినిమా టైటిల్ ని రివిల్ చేశారు. ఈ చిత్రానికి ఖిపల్నాడుఖి అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఎగిరే నిప్పురవ్వల బ్యాక్ డ్రాప్ లో హీరో మండుతున్న కర్రని పట్టుకొని, పవర్‌ఫుల్ ఇంటెన్స్ గా కనిపించిన టైటిల్ లుక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో హరీష్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్ అందిస్తున్నారు. రవికుమార్.వి డీవోపీ, ఎడిటర్ చోటా కె ప్రసాద్. నటీనటులు: రోహిత్ వర్మ, రియా సుమన్, హరీష్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్, నిఖిల్ దేవదూల, అక్షర నల్లా, బలగం సంజయ్, టెంపర్ వంశీ, శ్రవణ్, శుభోదయం సుబ్బారావు, నాగ మహేష్, శంకర్ మహంతి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్

# సాయి దుర్గతేజ్ స్పెషల్ పోస్టర్



మెగా సుప్రీం హీరో సాయి దుర్గతేజ్ ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా ఎస్‌వైజి (సంబరాల యేటిగట్టు) నుంచి సంక్రాంతి సందర్భంగా అద్భుతమైన కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్ అందించిన బ్యానర్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్ పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా రివీల్ చేసిన పోస్టర్ లో సాయి దుర్గతేజ్ రస్టిక్ అవాతర్ అదరగొట్టారు. పోస్టర్ సాయి తేజ్‌ను విలేజ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తోంది. బూడిద రంగు చొక్కా, సాంప్రదాయ పంచె కట్టు ధరించి, గ్రామీణ నేపథ్యంలో చెప్పులు లేకుండా నడుస్తూ, తెల్లటి ఎద్దును సున్నితంగా నడిపిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. గుబురు గడ్డం, తీక్షణమైన చూపు, చిరునవ్వు ఈ మూడు కలిసి ఆయన లుక్ అదిరిపోయిందిబీ ఈ పాత్ర కోసం సాయి దుర్గ తేజ్ కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. చిత్రంలో ఇప్పటివరకూ ఎన్నడూ చూడని అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు చేయను న్నారు. ఇప్పటికే విడుదలైన అసుర ఆగమన గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

17-01pg10fV.qxd:17-01pg10fV.qxd 1/1/02 6:21 AM Page 1

सत्यमेव जयते



## పశ్చిమ బెంగాల్ మరియు అస్సాంల వేగవంతమైన వృద్ధి

# రూ.3,250 కోట్లకు పైగా విలువైన రైలు మరియు రోడ్డు ప్రాజెక్టులు










### ఆవిష్కరణ

**వందే భారత్ స్లీపర్ రైలు**

హౌరా - గౌహతి (కామాఖ్య)
మాల్దా టౌన్ రైల్వే స్టేషన్ నుండి

గౌహతి (కామాఖ్య) - హౌరా
కామాఖ్య రైల్వే స్టేషన్ నుండి

**అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్**

న్యూ జల్పైగురి - నాగర్‌కోయిల్

కొత్త జల్పైగురి - తిరుచ్చిరాపల్లి

అలీపుర్‌ద్వార్- SMVT బెంగళూరు

అలీపుర్‌ద్వార్ -ı ముంబై (పన్వేల్)

**మెయిల్ ఎక్స్‌ప్రెస్**

బాలూర్ఘాట్ - SMVT బెంగళూరు

రాధికాపూర్ - SMVT బెంగళూరు

### శిలాఫలకం శంకుస్థాపన

**4 లేనింగ్**

ధుప్గురి - NH-27 యొక్క ఫలకాటా సెక్షన్

**కొత్త రైలు మార్గం**

బాలూర్ఘాట్ & హిలి మధ్య

**లోకో షెడ్ ఆధునీకరణ**

సిలిగురి వద్ద

**తదుపరి తరం సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాలు**

న్యూ జల్పైగురి వద్ద

**ఆధునీకరణ**

జల్పైగురిలో వందే భారత్ రైళ్ల నిర్వహణ సౌకర్యాలు

### జాతికి అంకితం

**రైలు మార్గం విద్యుదీకరణ**

న్యూ కూచ్‌బెహార్ - బమన్‌హాట్ మధ్య

న్యూ కూచ్‌బెహార్ - బోక్సిర్‌హాట్ మధ్య

### ప్రాజెక్టుల ప్రయోజనాలు

**వందే భారత్ స్లీపర్ రైలు**
- సరసమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణం
- ప్రయాణ సమయం సుమారుగా తగ్గింపు 2.5 నుండి 3 గంటలు
- గంటకు 180 కి.మీ వేగం
- క్రిమిసంహారక సాంకేతికతతో కూడిన టాయిలెట్లు

**అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు**
- ప్రయాణ సమయంలో గణనీయమైన తగ్గింపు
- సురక్షితమైన సౌకర్యవంతమైన మరియు నమ్మదగిన ప్రయాణాలు

**మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు**
- ఆధునిక సౌకర్యాలతో అమర్చారు
- పర్యాటకం మరియు స్థానికతకు ఆర్థిక వ్యవస్థ పెంపుదల

**రైలు మార్గాల విద్యుదీకరణ**
- వేగవంతమైన మరియు మరింత నమ్మకమైన రైలు సేవలు
- మెరుగైన సమయపాలన మరియు తగ్గిన ప్రయాణ సమయం
- పరిశుభ్రమైన మరియు పర్యావరణ అనుకూలమైన రైలు ప్రయాణం

**NH-27 రోడ్ ప్రాజెక్ట్**
- కీలకమైన వాటితో సహా ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది చికెన్ నెక్ కారిడార్
- సిల్లిగురి మరియు గౌహతి మధ్య ప్రయాణానికి దాదాపు 1 గంట ఆదా

## గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి చే

17వ జనవరి 2026 | మాల్దా టౌన్ స్టేషన్ | ఉ.11.00గం.

**వీరి ఘనమైన సమక్షంలో**

**డా॥ సి.వి.ఆనంద బోస్**
గవర్నర్, పశ్చిమ బెంగాల్

**లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య**
గవర్నర్, అస్సాం

**మమతా బెనర్జీ**
ముఖ్యమంత్రి, పశ్చిమ బెంగాల్

**డా॥ హిమంత బిస్వా శర్మ**
ముఖ్యమంత్రి, అస్సాం

**నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణ మరియు హైవేల శాఖ మంత్రివర్యులు

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, సమాచార & ప్రసారాలు & ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతిక శాఖ మంత్రి

**శంతను ఠాకూర్**
కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల సహాయ మంత్రి

**డా॥ సుకాంత మజుందార్**
కేంద్ర విద్య మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహాయ మంత్రి

**INDIAN RAILWAYS**

DD NEWS డిడి న్యూలో ప్రత్యేక్ష ప్రసారాన్ని వీక్షించండి

www.indianrailways.gov.in

మమ్మల్ని అనుసరించండి /RailMinIndia

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522, RNI 64864/96, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.